

ఉద్యోగ అవకాశాలు కల్పించేలా పాఠ్యాంశాల రూపకల్పన

- పరిశ్రమలు, విద్యా సంస్థల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గిస్తాం
- విద్యా వ్యవస్థ సమూల ప్రక్షాళనకు కట్టుబడి ఉన్నాం
- రాష్ట్ర ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రి నారా లోకేష్



- వివరాలు మెయిన్‌లో

సందడిగా స్కూళ్లు

తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాలతో ఉత్సాహపూరిత వాతావరణం

పీటీఎం విజయవంతం

- జిల్లాలో 70 శాతం మంది విద్యార్థుల తల్లిదండ్రులు హాజరు
- ముగ్గులు, టగ్ ఆఫ్ వార్ పోటీలు నిర్వహణ
- పాఠశాలల అభివృద్ధి, విద్యా బోధనలో ప్రమాణాల మెరుగుకు సూచనలు
- ప్రజా ప్రతినిధులు, అధికారులు హాజరు
- విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్థులకు భోజనం
- బడుల అభివృద్ధి దిశగా మంచి ప్రయత్నమంటున్న ఉపాధ్యాయులు



అక్కయ్యపాలెంలో గల జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల పేరెంట్స్‌కు టగ్ ఆఫ్ వార్ నిర్వహిస్తున్న దృశ్యం

విశాఖపట్నం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): పాఠశాల విద్యా శాఖ తొలిసారిగా విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో నిర్వహించిన మెగా కార్యక్రమం (పేరెంట్, టీచర్ మీటింగ్) జిల్లాలో విజయవంతమైంది. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో ప్రజలు ముఖ్యంగా తల్లిదండ్రుల భాగస్వామ్యంతో మంచి ఫలితాలు సాధించవచ్చునన్న మానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రి నారా లోకేశ్ ఆలోచనకు మంచి స్పందన లభించిందని ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు.

జిల్లాలో 595 పాఠశాలలు ఉండగా.. 594 పాఠశాలల్లో (కేంద్ర కారాగారంలోని బాలుర పాఠశాలలో సమావేశం నిర్వహించలేదు) మెగా పేరెంట్, టీచర్ సమావేశాలు జరిగాయి. అన్ని పాఠశాలల్లో ఈ మీటింగ్స్ జరగాలని ఆదేశించిన ప్రభుత్వం అందుకు తగినట్టు ప్రణాళిక రూపొందించి అమలుచేసింది. కేవలం విద్యాబోధన, మౌలిక వసతుల కల్పన తప్ప రాజకీయ ప్రసంగాలు ఉండకూడదని హెచ్‌ఎంలకు ముందుగానే ఆదేశాలు అందాయి. ప్రతి పాఠశాలలో సమావేశానికి రావాలని తల్లిదండ్రులకు విద్యార్థులే స్వయంగా ఆహ్వానపత్రాలను అందజేశారు. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం పది గంటలకు తల్లిదండ్రులు పాఠశాలలకు హాజరయ్యారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో 78,166 మంది విద్యార్థులు ఉండగా 54,737 మంది విద్యార్థుల తల్లిదండ్రులు (70.02 శాతం) ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. తొలుత వారికి రాగి జావ పంపిణీ చేశారు. అనంతరం మహిళలకు ముగ్గులు, పురుషులకు టగ్ ఆఫ్ వార్ పోటీలు నిర్వహించడంతో ప్రతిచోట పండుగ ... మిగతా 6వ పేజీలో



చంద్రంపాలెం పాఠశాలలో విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు అందజేస్తున్న ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



నరవ పాఠశాలలో పాల్గొన్న కలెక్టర్ హరేంధిరప్రసాద్

టెక్నాలజీతో విప్లవాత్మక మార్పులు

నైపుణ్యం గల యువతకు అపార అవకాశాలు

- హ్యూమన్ బ్రెయిన్ డెవలప్ చేస్తున్న ఎలాన్ మస్క్
- అటువంటి ఆవిష్కరణలతో భవిష్యత్తులో ఊహించని మార్పులు
- ఆంధ్ర విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ఎల్ అండ్ టీ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్
- అంతర్జాతీయ ఎకానమీలో కీలకంగా మారిన భారత్
- పూర్వ విద్యార్థుల సంఘ వ్యవస్థాపక చైర్మన్ గ్రంథి మల్లికార్జునరావు



ఎల్ అండ్ టీ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్‌కు జ్ఞాపిక అందజేస్తున్న మంత్రి నారా లోకేశ్, జీఎంఆర్ అధినేత గ్రంథి మల్లికార్జునరావు. చిత్రంలో ఎంపీ శ్రీభరత్, ఏయూ వీసీ శశిభూషణరావు ఉన్నారు.

విశాఖపట్నం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ఆధునిక టెక్నాలజీతో ప్రపంచవ్యాప్తంగా అనేక రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు చోటుచేసు కుంటున్నాయని, ఆ మార్పుల కారణంగా వస్తున్న అవకాశాలను యువత అందిపుచ్చుకోవాలని ఎల్ అండ్ టీ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ పిలుపునిచ్చారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని శనివారం సాయంత్రం ఆర్కే బీచ్ రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ హాలులో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ నైపుణ్యం కలిగిన యువతకు మంచి అవకాశాలు లభిస్తున్నాయన్నారు. ప్రపంచ వ్యాప్తంగా నిర్మాణ రంగంలో కార్మికులు దొరకడం సమస్యగా మారిందన్నారు. ఏసీ రూముల్లో కంప్యూటర్ ముందు కూర్చుని పనిచేసేందుకే యువత ఆసక్తి చూపిస్తుండడంతో ఈ సమస్య ఉత్పన్నమవుతోందన్నారు. ఎలాన్ మస్క్ ... మిగతా 6వ పేజీలో

ఘనంగా సమ్మేళనం

- ఏయూకు సంబంధించి కొద్దిరోజుల్లో కీలక ప్రకటన: మంత్రి నారా లోకేశ్
- ఐదేళ్లలో 100 బిలియన్ ఎకానమీ నగరంగా విశాఖ అభివృద్ధి: జీఎంఆర్
- వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచి శతాబ్ది ఉత్సవాలు: ఏయూ వీసీ
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

విశాఖపట్నం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ఆంధ్ర విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థుల సమ్మేళనం బీచ్‌రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ హాలులో శనివారం సాయంత్రం అట్టహాసంగా జరిగింది. దేశ, విదేశాల నుంచి వందలాది మంది పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులు హాజరయ్యారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎల్ అండ్ టీ సంస్థ చైర్మన్ ... మిగతా 6వ పేజీలో

దేవదాయ భూమికే ఎసరు!

ఇదీ 'రాయల్ లైన్ ఐస్‌క్రీమ్ కంపెనీ' దందా



లంకెలపాలెంలో రాయల్‌లైన్ ఐస్‌క్రీమ్ కంపెనీ

- లంకెలపాలెంలో పరదేశమ్మ ఆలయానికి 10.13 ఎకరాల భూమి
- అందులో కొంతకాలం కిందట ఐస్ క్రీమ్ కంపెనీ ఏర్పాటు
- 2021లో దేవదాయ శాఖ నోటీసు
- లీజుకు కావాలని స్వయంగా లేఖ రాసిన యాజమాన్యం
- ఇప్పుడు ఆ భూమి తమదేనంటూ న్యాయస్థానంలో కేసు
- నిర్వాహకులు విశాఖ డెయిరీ యాజమాన్యానికి దగ్గర వ్యక్తులుగా ప్రచారం

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

'ఆవు చేలో మేస్తే...దూడ గట్టున మేస్తుందా?' అన్నట్టుగా ఉంది విశాఖ డెయిరీ వ్యవహారం. విశాఖ డెయిరీ సహకార సంస్థగా ప్రారంభించి కంపెనీగా మార్చుకొని సొంత సంస్థగా నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సంస్థపై స్పీకర్ ఇటీవలె సభా సంఘాన్ని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. కమిటీ విశాఖపట్నం వచ్చి విచారణ ప్రారంభించనుంది. ఈ నేపథ్యంలో డెయిరీ నిర్వాహకులు చేసిన ఘనకార్యం ఒకటి 'ఆంధ్రజ్యోతి' దృష్టికి వచ్చింది. ఆ కుటుంబానికి చెందిన ఓ వ్యక్తి లంకెలపాలెంలో దేవదాయ శాఖ భూమిని ఐస్‌క్రీమ్ పార్లర్ నిర్వహణకు లీజుకు తీసుకొని, మూడేళ్ల కాగానే ఆ భూమి తనదేనంటూ హైకోర్టుకు వెళ్లారు. దీంతో దేవదాయ శాఖ షాక్‌గా గురైంది.

పరవాడ మండలం లంకెలపాలెం గ్రామంలో పరదేశమ్మ ఆలయానికి సర్వే నంబర్ 189లో 10.13 ఎకరాల భూమి ఉంది. ఖాళీగా ఉండడంతో కొందరు ఆక్రమించారు. ఆ విధంగానే విశాఖ డెయిరీ యాజమాన్యానికి చెందిన బంధువులు కూడా అందులో ఎకరా భూమి ఆక్రమించారు. మూడేళ్ల క్రితం దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్‌గా పనిచేసిన కాళింగిరి శాంతి నాటి వైసీపీ నాయకుల సూచనతో ఆ శాఖకు చెందిన భూములపై ప్రత్యేకంగా దృష్టిపెట్టారు. ఈ క్రమంలో లంకెలపాలెంలో భూమి, అందులో ఆక్రమణలు బయటపడ్డాయి. అక్కడ ఎకరా భూమిలో 'రాయల్ లైన్ ఐస్‌క్రీమ్ ఎల్ఎల్‌పీ' పేరుతో విశాఖ డెయిరీ ఐస్‌క్రీమ్ కంపెనీ నడుపుతున్నారు. దానికి ఆర్‌వీవీ సతీశ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. అది తమ భూమి అని, వెంటనే ఖాళీ చేయాలని 2021 అక్టోబరులో దేవదాయ శాఖ నోటీసు జారీ చేసింది. అయితే అది తమ వ్యాపారానికి ... మిగతా 6వ పేజీలో

30 దాటాకే... మూడు ముళ్లు

ఆర్థికంగా స్థిరపడకుండా పెళ్లి చేసుకోబోమంటున్న నేటి తరం



- ఉద్యోగంలో కుదురుకున్నాకే వివాహం
- అబ్బాయిలతో పాటు అమ్మాయిలదీ అదే దారి
- గ్రామీణ ప్రాంతాల్లో మరో రకమైన సమస్య
- యువకులకు ఆస్తిపాస్తులున్నా ఉద్యోగం లేనిదే సంబంధాలు రాని పరిస్థితి
- ప్రతి వంద మందిలో 26 మంది 30 ఏళ్లు తరువాత వివాహం చేసుకుంటున్నట్టు కేంద్ర గణాంక మంత్రిత్వ శాఖ

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

'ఏ వయసులో జరగాల్సిన ముచ్చట ఆ వయసులో జరగాలి'...ఇదీ పెళ్లీడు వచ్చిన పిల్లలు గల ఇంట్లో పెద్దలు చెప్పేమాట. గతంలో అమ్మాయికి 20, అబ్బాయికి 25 ఏళ్లు రాగానే పెళ్లి ప్రయత్నాలు మొదలుపెట్టేవాళ్లు. కానీ, ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. పెళ్లి చేసుకోవాలంటే కనీసం 30 ఏళ్లు దాటాలన్న మాట వినిపిస్తోంది. ఎంత ఒత్తిడి చేసినా ఇప్పట్లో పెళ్లి గురించి మాట్లాడొద్దంటూ పిల్లలు కుండబద్దలు కొట్టినట్టు చెప్పేస్తుండడంతో తల్లిదండ్రులు ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉంటున్నారు. దేశవ్యాప్తంగా...ఆ మాటకొస్తే ప్రపంచవ్యాప్తంగా కూడా ఇదే పరిస్థితి నెలకొనడం గమనార్హం.

ఆదివారం ప్రత్యేకం
SUNDAY SPECIAL

మన దేశంలో ప్రతి వంద మంది యువతలో 26 మంది ప్రస్తుతం 30 ఏళ్లు దాటిన తరువాత పెళ్లి చేసుకుంటున్నట్టు కేంద్ర గణాంక మంత్రిత్వ శాఖ విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. రానున్న రోజుల్లో ఈ సంఖ్య మరింత పెరిగే ఉందని పేర్కొంది.

స్థిరపడాలన్న ఆకాంక్షతోనే...

ప్రస్తుతం ఆర్థికంగా స్థిరత్వాన్ని సాధించిన వారికే సమాజంలో గౌరవం లభిస్తుంది. కనీసం రూ.40 వేలు జీతం ఉంటేనే గానీ బతకలేమన్న భావనను యువతీ యువకులు వ్యక్తం చేస్తున్నారు. స్నేహితుల ద్వారా పెళ్లి తరువాత పెరిగే ఖర్చులు గురించి తెలుసుకుంటున్న పలువురు... సరైన సంపాదన రాకుండా పెళ్లి చేసుకుంటే ఇబ్బందులు తప్పవని భయపడుతున్నారు. అందుకే కెరియర్‌లో స్థిరపడి ఆర్థికంగా నిలదొక్కుకున్న తరువాతనే పెళ్లి చేసుకోవాలని భావిస్తున్నారు. ఇందుకు వయసు 30 దాటినా ఇబ్బంది లేదన్న భావనలో ఉంటున్నారు.

కుటుంబానికి భారం కాకూడదని..

ఇంట్లో ఖాళీగా కూర్చునో, చిన్నపాటి ఉద్యోగంతోనో పెళ్లి చేసుకుంటే మరిన్ని ఇబ్బందులు కొన్ని తెచ్చుకున్నట్టేనని యువకులు భావిస్తున్నారు. ఏదో చిన్నపాటి ఉద్యోగం చేస్తూ పెళ్లి చేసుకోవడం వల్ల కుటుంబానికి అదనపు భారం అవుతామే తప్ప ప్రయోజనం ఉండదనే ఉద్దేశంతో ఉన్నారు. అందుకే 30 ఏళ్లలోపు పెళ్లి ఆలోచన చేయడం లేదు. అమ్మాయిలు కూడా ఇదే ఆలోచనను వ్యక్తంచేస్తున్నారు. భర్త సంపాదనతో సంబంధం లేకుండా కనీసం రూ.30 వేల నుంచి రూ.40 వేలు సంపాదిస్తేనే ... మిగతా 6వ పేజీలో

టెన్త్ విద్యార్థులకు 100 రోజుల ప్రణాళిక

- ప్రతి విద్యార్థి పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశాలు
- అదనపు తరగతులు నిర్వహణ
- ఎస్‌సీఈఆర్‌టీ రూపొందించిన స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాఖపట్నం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): వచ్చే ఏడాది మార్చిలో జరగనున్న పదో తరగతి పరీక్షలకు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను సిద్ధం చేయడానికి విద్యా శాఖ వంద రోజుల ప్రణాళిక రూపొందించింది. డిసెంబరు ఒకటో తేదీ నుంచి వచ్చే ఏడాది మార్చి 10 వరకూ ఏ రోజు ఏం బోధించాలో, విద్యార్థులను ఎలా సన్నద్ధం చేయాలో...సూచించడంతో పాటు చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి సందేహాలు నివృత్తి చేయాలని ఆదేశించింది. ఈ మేరకు స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎస్‌సీఈఆర్‌టీ) రూపొందించిన 100 రోజుల ప్రణాళికను జిల్లా విద్యా శాఖలకు పంపింది. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఈ ప్రణాళికను అధికారులు అమలు చేస్తున్నారు. విద్యార్థి సబ్జెక్టును ఆకళింపు చేసుకున్నాడా?, లేదా?...అన్నది ఉపాధ్యాయులు స్వయంగా అంచనా వేయాలని, చదువులో వెనుకబడిన ... మిగతా 6వ పేజీలో



మంత్రి నారా లోకేశ్‌కు స్వాగతం పలుకుతున్న పార్టీ నాయకులు

మంత్రి లోకేశ్‌కు ఘన స్వాగతం

గోపాలపట్నం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): నగర పర్యటనకు వచ్చిన రాష్ట్ర ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రి నారా లోకేశ్‌కు విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. శనివారం సాయంత్రం ప్రత్యేక విమానంలో విశాఖ చేరుకున్న ఆయనకు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, పి.గణబాబు, వెలగపూడి రామకృష్ణబాబు, గంటా శ్రీనివాసరావు, కోండ్రు మురళి, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, వీఎంఆర్‌డీఏ చైర్మన్ ఎం.వి.ప్రణవ్‌గోపాల్, కార్పొరేషన్ల చైర్మన్లు గండి బాబ్జీ, ప్రగడ నాగేశ్వరరావు, పీవీజీ కుమార్, బత్తుల తాతయ్యబాబు, పార్టీ నేతలు బుద్దా నాగజగదీశ్వరరావు, తదితరులు స్వాగతం పలికారు. అనంతరం ఆయన బీచ్‌రోడ్డులో జరుగుతున్న ఆంధ్ర విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొనేందుకు వెళ్లారు.

హెచ్‌ఎస్‌ఎల్ డైరెక్టర్‌గా కమోడోర్ రాకేష్ ప్రసాద్



కమోడోర్ ప్రసాద్

మల్కాపురం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): హిందుస్థాన్ షిప్‌యార్డు లిమిటెడ్ (హెచ్‌ఎస్‌ఎల్) కార్పొరేట్ అండ్ ప్లానింగ్ పర్సనల్ డైరెక్టర్‌గా కమోడోర్ రాకేష్ ప్రసాద్ (ఇండియన్‌నేవీ రిటైర్డ్)శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన 32 సంవత్సరాల పాటు నేవీలో సేవలు అందించారు. నేవల్ ఇంజనీరింగ్ కోర్సు చేసి 1992లో నేవీలో చేరారు. గతంలో విశాఖపట్నంలోని నేవల్ డాక్‌యార్డు ఆయుధ విభాగంలో డిప్యూటీ మేనేజర్‌గా, మేనేజర్‌గా, జనరల్ మేనేజర్‌గా కీలక పదవులు నిర్వహించారు. కమోడోర్ హోదాలో ఈస్ట్రన్ నేవల్ కమాండ్ హెడ్ క్వార్టర్స్‌లో కమాండ్ ఎలక్ట్రికల్ ఆఫీసర్‌గా, అలాగే విశాఖలో ఫ్లీట్ మెయింటెనెన్స్ యూనిట్ ఆఫీసర్ ఇన్‌చార్జిగా, ముంబైలోని నేవల్ ఆర్కిటెక్చర్ ట్రైనింగ్ అండ్ టెక్నికల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్‌గా పనిచేశారు. ప్రసాద్‌కు సముద్ర రంగం కోసం భవిష్యత్తు సాంకేతికతలను అవలంబించడం, అధునాతన ఆవిష్కరణలను ఏకీకృతం చేయడంలో బలమైన ఆసక్తి ఉంది. హెచ్‌ఎస్‌ఎల్ డైరెక్టర్‌గా ప్రసాద్ వ్యూహాత్మక కార్పొరేట్ ప్లానింగ్, పర్సనల్ మేనేజ్‌మెంట్‌ను పర్యవేక్షిస్తారు.



షూటింగ్‌లో పాల్గొన్న నటులు

రుషికొండలో సినిమా షూటింగ్

సాగర్‌నగర్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : రుషికొండలో శనివారం సినిమా షూటింగ్ జరిగింది. సూపర్ హిట్ ఫిల్మ్స్ పతాకంపై రాయిపట్నం పేరుతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. సినిమాకు కల్కి దర్శకత్వం వహిస్తుండగా హీరోగా నరేంద్ర, హీరోయిన్‌గా పింకి, జబర్దస్త్ నటుడు అప్పారావు, తదితరులు నటిస్తున్నారు. రుషికొండ పరిసర ప్రాంతాల్లో నటీనటులపై పలు సన్నివేశాలను చిత్రీకరించారు. నిర్మాతగా రాజు, మ్యూజిక్ డైరెక్టర్‌గా శశి వ్యవహరిస్తున్నారు.

అప్పన్నను దర్శించుకున్న దేవదాయ శాఖ కమిషనర్

సింహాచలం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : వరాహలక్ష్మీనృసింహస్వామిని దేవదాయ శాఖ రాష్ట్ర కమిషనర్ ఎస్. సత్యనారాయణ శనివారం దర్శించుకున్నారు. ఆయనకు దేవస్థానం ఈఓ త్రినాథరావు ఆలయ మర్యాదలతో ఆహ్వానం పలికారు. కప్ప స్తంభాన్ని ఆలింగనం చేసుకున్న కమిషనర్ గోత్రనామాలతో అంతరాలయంలో అర్చకులు పూజలు చేసి శేషవస్త్రాన్ని పర్యవేట్టంగా చుట్టారు. గోదాదేవి దర్శనం తరువాత పండితులు వేదాశీర్వచనాలీయగా, ఈఓ శాలువతో సత్కరించి స్వామివారి ఫొటోను, ప్రసాదాలను అందజేశారు.

రూ. 3 లక్షల విరాళం

సింహాచలం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : వరాహలక్ష్మీనృసింహస్వామి సన్నిధిలో జరిగే పలు సేవలకు వినియోగించాలని కోరుతూ ముగ్గురు దాతలు రూ. 3 లక్షల విరాళంగా సమర్పించారు. దేవస్థానం పర్యవేక్షణాధికారి పద్మనాభరాజు (విక్రమ్)కు పుప్పల పద్మావతి నిత్యాన్న ప్రసాద పథకానికి రూ.లక్ష, ఉడిపి వెంకటరమణ శాస్త్రి రూ.1,01,116 ఇవ్వగా గో సంరక్షణ పథకానికి శ్రీకాకుళపు నగేశ్ కుమార్ రూ.లక్ష అందజేశారు. దాతలకు ఆలయ ఆచారం ప్రకారం అధికారులు అంతరాలయ దర్శనం కల్పించి వేదాశీర్వచనాలను, శేషవస్త్రాలను అందజేశారు.

అవంతి ఫార్మా కళాశాలకు నాక్ ఏ గ్రేడ్ గుర్తింపు

తగరపువలస, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : తగరపువలస సమీపంలో ఉన్న అవంతి ఫార్మా కళాశాలకు జాతీయ స్థాయిలో నాక్ ఏ ప్లస్ గ్రేడ్ లభించిందని కళాశాల చైర్మన్, మాజీ ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఉత్తరాంధ్ర ఫార్మసీ కళాశాలల్లో తమ కళాశాల అత్యధికంగా 3.28 పాయింట్ల (సీజీపీఏ)ను సాధించించి, ఉన్నత స్థానంలో నిలిచిందన్నారు. ఈమేరకు గత నెల 27, 28వ తేదీల్లో నేక్ బృందం కళాశాలలో పర్యటించి, అన్ని విభాగాలను పరిశీలించిందని చెప్పారు. వసతుల కల్పన బాగుండడంతో ఏ గ్రేడ్ లభించిందని తెలిపారు.

ఉత్సాహంగా చెస్ పోటీలు

ఎండాడ, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : గీతం యూనివర్సిటీలో భారత విశ్వవిద్యాలయాల సంఘం (ఏఐయూ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సౌత్ జోన్ మహిళా చెస్ పోటీలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. శనివారం జరిగిన పోటీల్లో తమిళనాడుకు చెందిన అన్నా యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ మద్రాస్, కర్ణాటకలోని విశ్వేశ్వరయ్య టెక్నలాజికల్ యూనివర్సిటీ, ఎస్ఆర్ఎం యూనివర్సిటీ క్రీడాకారులు ఆరు మ్యాచ్ పాయింట్లతో లీడర్ బోర్డులో మొదటి నాలుగు స్థానాల్లో ఉన్నారు. అలానే గ్రాండ్ మాస్టర్ వైశాలీ రమేశ్‌బాబు (మద్రాస్ విశ్వవిద్యాలయం) మూడో రౌండ్‌లో కర్ణాటకలోని మంగుళూరు విశ్వవిద్యాలయం క్రీడాకారిణి శుభప్రదను కేవలం 17 ఎత్తుగడలలో ఓడించారు. ఆదివారం జరిగే ఫైనల్స్‌తో పోటీలు ముగుస్తాయి. దక్షిణ భారత్‌లోని 51 వర్సిటీలకు చెందిన 300 మంది క్రీడాకారులు ఈ పోటీలకు హాజర య్యారు. కార్యక్రమంలో గీతం క్రీడా విభాగం డైరెక్టర్ విజయ్‌కుమార్, క్రీడా విభాగం మేనేజర్ రితేష్ సిన్హా తదితరులు పాల్గొన్నారు.

వెండి వాకిలి విరాళం

సింహాచలం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : వరాహలక్ష్మీనృసింహస్వామి సన్నిధిలో ఉన్న గోదాదేవి అమ్మవారి ఆలయ ప్రధాన ద్వారానికి వెండి తాపడాన్ని నగరానికి చెందిన తిరుమల స్టీల్ ఎంటర్‌ప్రైజెస్ అధినేత గ్రంధి రామ్‌జీ దంపతులు విరాళంగా అందజేశారు. సుమారు 28 కిలోల బరువు ఉన్న రజితాన్ని ఆలయ వెండి వాకిలి ద్వారానికి తాపడంగా మలిచి తీసుకువచ్చి దేవస్థానం ఈఓ వేంద్ర త్రినాథరావుకు శనివారం అందజేశారు. దాత కుటుంబానికి అధికారులు అంతరాలయంలో స్వామివారి దర్శనం కలిపించి, వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈఈ శ్రీనివాస రాజు, దేవదాయ శాఖ జ్యూవెలరీ వెరిఫికేషన్ అధికారి పల్లమరాజు, దేవస్థానం గోల్డ్‌స్మిత్ సాంబమూర్తి, ఏఈఓ ఆనందకుమార్, తదితరులు పాల్గొన్నారు.

దేవస్థానం ఫొటోగ్రాఫర్ శ్రీనివాస్‌కు అవార్డు

సింహాచలం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) :వరాహలక్ష్మీనృసింహస్వామి దేవస్థానం ఫొటోగ్రాఫర్ తెంటు శ్రీనివాస్‌కు ఇండియా ఇంటర్నేషనల్ ఫొటోగ్రఫీ కౌన్సిల్, ఫొటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా సారధ్యంలో నిర్వహించిన పోటీల్లో ప్రథమ బహుమతి లభించింది. ఈమేరకు శనివారం ఈఓ త్రినాథరావు శ్రీనివాస్‌ను అభినందిస్తూ శాలువతో సత్కరించారు.

చంద్రంపాలెం హైస్కూల్‌కు పూర్వ వైభవం

» సౌకర్యాల కల్పనకు చర్యలు

» ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

కొమ్మాది, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పూర్వ వైభవం తీసుకువస్తామని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఆ పాఠశాలలో జరిగిన విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పెద్ద పండుగ కార్యక్రమానికి తనకు నియోజకవర్గంలోని అనేక పాఠశాలల నుంచి ఆహ్వానం అందినప్పటికీ చంద్రంపాలెం పాఠశాల మీద ఉన్న అభిమానంతో ఇక్కడికి వచ్చానని చెప్పారు. రాష్ట్రంలోనే అత్యధిక విద్యార్థులున్న పాఠశాలగా చంద్రంపాలెం స్కూల్‌కు గుర్తింపు ఉందని, ఇక్కడ దాదాపు నాలుగు వేల మంది విద్యార్థులు చదువుతున్నారని తెలిపారు. పాఠశాల అభివృద్ధిని గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, తమ పాలనలో విద్యార్థులకు పూర్తిస్థాయిలో సదుపాయాలు కల్పిస్తామన్నారు. ముఖ్యంగా క్రీడా మైదానాన్ని అభివృద్ధి చేస్తామని, జాతీయ రహదారిపై కాలిబాట వంతెన నిర్మిస్తామని చెప్పారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి ఇప్పటికే జీవీ ఎంసీ నుంచి రూ. 4 కోట్లు కేటాయించినట్టు తెలిపారు. తమ ప్రభుత్వం విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని, విద్యా ర్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కాంక్షించారు. విద్యార్థులు సాధించే విజయాలు పాఠశాలకు, తల్లిదండ్రులకు, రాష్ట్రానికి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు నైతిక విలువలు ఉండాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం చాగంటి కోటేశ్వరరావును ప్రవచనకర్తగా నియమించిందన్నారు. అదే సమయంలో ఉపాధ్యాయుల బోధన నూతన పద్ధతుల్లో సాగాలని సూచించారు. మంత్రి లోకేశ్ సారధ్యంలో విద్యా రంగం అద్భుతమైన విజయాలు సాధిస్తుందన్నారు. అనంతరం ఎంపీ శ్రీభరత్‌తో పాటు వేదికపై ఉన్న వారు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యా కమిటీ సభ్యులు ప్రమాణ పత్రం చదివారు. అలాగే తల్లిదండ్రులకు పలు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రవి, కార్పొరేటర్లు మొల్లి హేమలత, లొడగల అప్పారావు, టీడీపీ నాయకులు మొల్లి లక్ష్మణరావు, వాండ్రాసి అప్పలరాజు, దాసరి శ్రీనివాస్, మన్యాల సొంబాబు, గొల్లంగి ఆనందబాబు, పిళ్లా నరసింగరావు, నాగోతి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

భీమునిపట్నం (రూరల్) : మండలంలోని అన్ని పాఠశాలల్లోనూ పెద్ద పండుగ కార్యక్రమం ఘనంగా జరిగింది. తాటితూరు గ్రామంలో తల్లులకు పలు ఆటల పోటీలు నిర్వహించి, బహుమతులు అందించారు. విద్యార్థుల ప్రగతి నివేదికలను తల్లిదండ్రుల సమక్షంలో అందించి, వారి పనితీరును సమీక్షించారు. హెచ్ఎం డొకర శ్రీను ఆధ్వర్యంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు కార్యక్రమాలు నిర్వహించారు. నగరపాలెంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సహపంక్తి భోజనాలు చేశారు. లక్ష్మీపురం, తాళ్లవలస పాఠశాలల్లో కూడా కార్యక్రమాలు జరిగాయి.

మధురవాడ : జీవీఎంసీ ఏడో వార్డు మధురవాడ సునీల్‌శర్మ కాలనీ ఉన్నతపాఠశాలలో పీటీఎం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం గీతాదేవి, వార్డు నాయకులు పిళ్లా నరసింగరావు, మామిడి దుర్గారావు, కానూరి అచ్చుతరావు, పోతిన బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

పండుగలా పీటీఎం

భీమునిపట్నం : పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ పండుగలా జరిగింది. జీవీఎంసీ పండిట్ నెహ్రూ హైస్కూల్‌లో జరిగిన కార్యక్రమానికి 3వ వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండ, జోనల్ కమిషనరు ప్రసన్న వాణి, కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ చైర్మన్ శ్రీరామచంద్రమూర్తి, ఎంఈవో జయప్రద, ఎస్ఎంసీ చైర్మన్ అలివేలు మంగమ్మ,వైస్ చైర్మన్ కృష్ణ హాజరయ్యారు. డైట్ వైస్ ప్రిన్సిపాల్ సుధాకర్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీ పురుషులకు టగ్ ఆఫ్ వార్ నిర్వహించారు. కార్యక్రమంలో మునిసిపల్ మాజీ కౌన్సిలర్ గొలగాని నరేంద్రకుమార్, తదితరులు పాల్గొన్నారు. కేజీబీవీలో జరిగిన సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు,ఎస్ఎంసీ చైర్మన్ చందవరపు కుమార్, సభ్యులు పాల్గొన్నారు. భీమిలి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోనూ పీటీఎం ఘనంగా జరిగింది. హెచ్ఎం రమణ అతిథులను పూలమాలలతో ఆహ్వానించారు. బాలికల గురుకుల పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో హెచ్ఎం జయప్రకాష్, బీజేపీ నాయకుడు గల్లా రాజేశ్వరరావు, ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ యార్లగడ్డ గీతా శ్రీకాంత్ పాల్గొన్నారు. 4వ వార్డులో మంగమారిపేట పాఠశాల, కె. నగరపాలెం పాఠశాలలోనూ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

సాగర్‌నగర్ : విద్యార్థులు క్రమశిక్షణతో చదివినప్పుడే ఉన్నత స్థానాలకు చేరుకుంటారని అంధ బాలికల ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల హెచ్ఎం ఎస్‌కే నూర్జహాన్ అన్నారు. పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. పిల్లలకు మంచి విద్య అందించేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కె. మంగ,వైస్ చైర్మన్ వి. అప్పారావు, తదితరులు పాల్గొన్నారు. గుడ్లవానిపాలెం ప్రభుత్వ పాఠశాలలో కూడా పీటీఎం సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ విశాఖ పార్లమెంటరీ సెక్రటరీ బి. దొరబాబు, ఎస్. మంగాదేవి, రవి, తదితరులు పాల్గొన్నారు.

సింహాచలం : జీవీఎంసీ 98వ వార్డులోని పాఠశాలల్లో పీటీఎం ఘనంగా నిర్వహించారు. అడివివరం గురుకుల పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మెయిన్ రోడ్డులో, సింహాచల నగర్‌లోని ఎంపీపీ పాఠశాలలో జరిగిన వేడుకల్లో కార్పొరేటర్ నరసింహం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గురుకుల పాఠశాలలో జరిగిన సభలో కార్పొరేటర్ మాట్లాడుతూ పాఠశాలలో నెలకొన్న వసతి, తాగునీటి సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చొరవతో మంత్రి నారా లోకేశ్ సహకారంతో త్వరలోనే పరిష్కారం లభించనుందని చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రమామోహిని, అడివివరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం ఇమంది పైడిరాజు, తదితరులు పాల్గొన్నారు.



కొమ్మాది : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



ఆనందపురం : తల్లిదండ్రులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న డీఎస్పీ సాగర్



చిట్టివలస పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో ఎంపీ శ్రీభరత్

తల్లిదండ్రుల సహకారంతోనే పాఠశాలల అభివృద్ధి : ఎంపీ శ్రీభరత్

తగరపువలస : పాఠశాలల అభివృద్ధికి విద్యార్థులు సహకరించాలని, అప్పుడే విద్యా ప్రమాణాలు పెరుగుతాయని ఎంపీ ఎం. శ్రీభరత్ అన్నారు. చిట్టివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పిల్లల పాఠశాలలకు సక్రమంగా వచ్చేలా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై కూడా ఉందన్నారు. పిల్లల ప్రగతి, వారి ప్రవర్తన వంటి వాటిని ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని సూచించారు. పాఠశాలలకు అవసరమైన వనరుల కోసం ప్రభుత్వాలపై ఆధారపడకుండా తల్లిదండ్రులు, విద్యా కమిటీలు సమకూర్చుకునేలా ప్రయత్నించాలని కోరారు. అందుకు దాతలు, విద్యా వేత్తలు, పూర్వ విద్యార్థుల సహకారం తీసుకోవాలని కోరారు. విద్యా కమిటీలకు ఎంతో విలువ ఉందని , ప్రభుత్వం పాఠశాలలను బలోపేతం చేయడానికి కృషి చేస్తుందని తెలిపారు. భవిష్యత్తులో విద్యా రంగం మరింత ఉన్నత స్థానంలోకి వెళుతుందన్నారు. అనంతరం పాఠశాలలో నెలకొన్న పలు సమస్యలను స్థానికులు ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. అలాగే విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. ఎంఈఓ ఎం. శివరాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టీడీపీ విశాఖ పార్లమెంట్ కార్యదర్శి పిట్లా సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఎండాడ : ఎండాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు గొల్లల ఎండాడలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎండాడ పాఠశాల హెచ్ఎం వానపల్లి శైలజ, వార్డు కార్పొరేటర్ అప్పారావు, టీడీపీ వార్డు అధ్యక్షుడు చెట్టుపల్లి గోపి, జనసేన వార్డు అధ్యక్షుడు శాఖరీ శ్రీనివాస్, స్కూల్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఆనందపురం : మండలంలోని నేలతేరు గ్రామంలో ఉన్న కేజీబీవీలో మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ పండుగలా జరి గింది. ఈ సందర్భంగా డీఎస్పీ సాగర్ మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన విద్య అందించడానికి ప్రభుత్వం తల్లిదండ్రుల సూచనలు తీసుకోవడం హర్షనీయమన్నారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జానకి, జడ్పీటీసీ సభ్యుడు వెంకటరావు, ఎంఈఓ గంగరాజు, సామాజిక కార్యకర్త సుభాష్ చంద్రబోష్, పాఠశాల ప్రిన్సిపాల్ కె. లావణ్య పాల్గొన్నారు.

పద్మనాభం రూరల్ : మండలంలోని అన్ని పాఠశాలల్లోనూ పీటీఎం కార్యక్రమం ఘనంగా జరిగింది. రెడ్డిపల్లి, పద్మనాభంలో జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ కె. ఆనందరావు, ఎంపీడీవో ఎం. విజయకుమార్ పాల్గొనగా, అనంతవరం గ్రామంలో జరిగిన కార్యక్రమానికి భీమిలి ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ గొర్రెపాటి పెద ఎర్నినాయుడు హాజరయ్యారు. మద్ది హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ కె. రాంబాబు, మాజీ ఎంపీపీ కాళ్ల నగేశ్ కుమార్ పాల్గొన్నారు.

30 దాటాకే... మూడు ముళ్లు

... 5వ పేజీ తరువాయి

పెళ్లి చేసుకోవాలని భావిస్తున్నారు. అప్పుడే ఇండిపెండెంట్‌గా ఉండేందుకు అవకాశం ఉంటుందంటున్నారు.

ఈ లక్ష్యాలతో..

ఉద్యోగాలు చేస్తున్న కొందరు ఎంతో కొంత ఆస్తిని సంపాదించుకోవాలని, ఆ తరువాత పెళ్లి చేసుకోవాలని భావిస్తున్నారు. అప్పుడే ఇబ్బందులు ఉండవని ఆలోచిస్తున్నారు. ఆలస్యంగా పెళ్లి చేసుకోవడం వల్ల వచ్చే ఇబ్బందులు గురించి అస్సలు ఆలోచించడం లేదు. ఎవరు చెప్పినా దాని గురించి పట్టించుకోవడమే లేదు.

భిన్నమైన పరిస్థితి

విద్యావంతులు, ఉద్యోగ ప్రయత్నాల్లో ఉన్నవాళ్లు, ఇప్పటికే ఉద్యోగాలు చేస్తున్న వారిలో ఇటువంటి ఆలోచన కనిపిస్తోంది. అయితే, చిన్నపాటి ఉద్యోగాలు చేసుకుంటున్న, స్వయం ఉపాధి పొందే పనులు చేసుకుంటున్న వారికి, గ్రామీణ ప్రాంతాల్లోని వారికి భిన్నమైన అనుభవాలు ఎదురవు తున్నాయి. ఏదో ఒక పని చేసుకుంటూ పెళ్లి చేసుకుందామంటే వారికి వివా హాలు కావడం లేదు. ఆస్తి ఉన్నా ఉద్యోగాలు చేయడం లేదన్న ఉద్దేశంతో చాలామంది అమ్మాయిలు వారిని చేసు కునేందుకు ఆసక్తి చూపించడం లేదు. దీంతో లక్షలాది రూపాయలు ఆస్తులు ఉన్నా ఎంతోమంది ఉద్యోగాలు వెతుకులాటలో నగరాలు బాట పడుతున్నారు. గ్రామాల్లో ఉంటూ జీవనోపాధి పొందే వెసులుబాటు ఉన్న వారికి పెళ్లిళ్లు కావడం ఇబ్బందిగా మారుతోంది.

బాధ్యతలను మోయలేమన్న భావన

- డాక్టర్ జోస్యుల పూజిత, మానసిక నిపుణులు

పెళ్లి పట్ల యువత ఆలోచన భిన్నంగా ఉంటోంది. పెళ్లి చేసుకుంటే చక్రబంధంలో చిక్కుకుపోతామన్న భావన ఎక్కువ మందిలో కనిపిస్తోంది. ముఖ్యంగా పెళ్లి తరువాత బరువుబాధ్యతలు పెరుగుతాయన్న ఆలోచిస్తున్నారు. ఇటువంటి ఇబ్బందులను డబ్బులతో పరిష్కరించుకోవచ్చని యోచిస్తున్నారు. అందుకే జీవితంలో స్థిర పడిన తరువాత పెళ్లి ఆలోచన చేస్తున్నారు. ఈ మధ్యకాలంలో అటువంటి ఆలోచనతో వస్తున్న వారిని చూశాను. పెళ్లి తరువాత ఫ్యామిలీలో గొడవలు వస్తాయని,ఇతర ఇబ్బందులు ఉంటాయన్న భయాలు కూడా చాలామందిని పెళ్లి విషయంలో ఆలోచనలో పడేస్తున్నాయి. కుటుంబ సభ్యులు ఒత్తిడితోనే 30 తరువాత కూడా పెళ్లి చేసుకుంటున్న వారి సంఖ్య ఎక్కువ. ఇటువంటి వారి వైవాహిక జీవితంలో కొన్నాళ్లకే ఇబ్బందులు కూడా వస్తున్నాయి. పెళ్లి తరువాత చూస్తున్న గొడవలు, ఇతర ఇబ్బందులు, ఈ మధ్య కాలంలో పెరుగుతున్న విడాకులు వంటివి కూడా చాలామంది పెళ్లి అనే ఆలోచనకు దూరంగా జరిగేలా చేస్తున్నాయి.

సందడిగా స్కూళ్లు

... 5వ పేజీ తరువాయి

వాతావరణం నెలకొంది. తరువాత తరగతుల వారీగా విద్యార్థులు, తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు సమావేశం నిర్వహించి...ఈ విద్యా సంవత్సరంలో ఇప్పటివరకూ నిర్వహించిన ఎఫ్ఎ-1, 2లలో వచ్చిన మార్పులతో కూడిన ప్రోగ్రెస్ కార్డులు అందజేశారు. విద్యార్థులు చదువు, క్రమశిక్షణ గురించి తల్లిదండ్రులకు వివరించారు. ఆ తరువాత విద్యార్థులతో పాటు తల్లిదండ్రులకు ప్రతి పాఠశాలలో భోజనాలు ఏర్పాటుచేశారు. విశాఖ జిల్లాలో మొత్తం 1.4 లక్షల మంది భోజనాలు చేశారు. భోజన అనంతరం పాఠశాల ఆవరణలో అన్ని తరగతుల విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించారు. పలుచోట్ల ప్రజా ప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు. రాష్ట్రంలో ఎక్కువ మంది విద్యార్థులు ఉన్న చంద్రంపాలెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశానికి ఎంపీ ఎం.శ్రీభరత్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హాజరయ్యారు. విద్యార్థులు, తల్లిదండ్రులు కలిసి ఏడు వేల నుంచి ఎనిమిది వేల మంది హాజరవుతారని అంచనా వేయగా...1000కు మించి తల్లిదండ్రులు రాలేదు. దీనిపై ఎమ్మెల్యే గంటా అసంతృప్తి వ్యక్తంచేశారు. గోపాలపట్నం సమీపాన గల నరవ జడ్పీ ఉన్నత పాఠశాల, మాధవధార జీవీఎంసీ ఉన్నత పాఠశాలల్లో జరిగిన సమావేశాలకు కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, డీఈవో ఎస్.ప్రేమ్‌కుమార్ హాజరయ్యారు. గాజువాక, అగనంపూడి జడ్పీ ఉన్నత పాఠశాలల్లో జరిగిన సమావేశాలకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, మల్కాపురం జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో కార్యక్రమానికి విప్ పి.గణబాబు, పెందుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాల సమావేశానికి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు, చినవాల్తేర్‌లోని కేడీపీఎం ఉన్నత పాఠశాలలో కార్యక్రమానికి తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, వీఎంఆర్‌డీఏ చైర్మన్ ప్రణవ్‌గోపాల్ హాజరయ్యారు. అలాగే అక్కయ్యపాలెం ఎన్‌జీవో కాలనీలోని జీవీఎంసీ ఉన్నతపాఠశాలలో జరిగిన సమావేశానికి ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు, డాబాగార్డెన్స్‌లో రమాదేవి భానోజీరావు ప్రాథమికోన్నత పాఠశాలలో సమావేశానికి దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, జ్ఞానాపురంలోని సెక్రెడ్ హార్ట్ ఉన్నతపాఠశాల కార్యక్రమానికి ఎంపీ ఎం.శ్రీభరత్, ఎన్టీఆర్ వైద్యసేవా ట్రస్ట్ వైస్ చైర్మన్ సీతంరాజు సుధాకర్, ఆరిలోవ శ్రీకృష్ణాపురం అంబేడ్కర్ గురుకులంలో జరిగిన సమావేశానికి నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత్ బాగ్చీ హాజరయ్యారు.

మౌలిక వసతులపై చర్చ

సమావేశాలు మొక్కుబడిగా నిర్వహించ కుండా తల్లిదండ్రులు, విద్యార్థులు, ప్రముఖుల అభిప్రాయాలు చెప్పేందుకు అవకాశం ఇచ్చారు. పాఠశాలల అభివృద్ధి, మౌలిక వసతులు, విద్యా బోధనపై తల్లిదండ్రులు మాట్లాడారు. ప్రభుత్వ బడుల్లో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం తొలిసారి అయినా తమను భాగస్వామ్యులను చేయడం సంతోషంగా ఉందని తల్లిదండ్రులు పేర్కొన్నారు. కాగా మెగా పేరెంట్, టీచర్ సమావేశాలపై పలువురు టీచర్లు సంతోషం వ్యక్తంచేస్తున్నారు. తల్లిదండ్రులు స్వయంగా వచ్చి సమావేశంలో పాల్గొనడం, తమ పిల్లల అభివృద్ధికి ఏం చేస్తే బాగుంటుందో సూచించడం మంచి పరిణామమన్నారు. జిల్లాలో 594 పాఠశాలల్లో కార్యక్రమాలు సంతృప్తిగా జరిగాయని, మెగా పేరెంట్, టీచర్ సమావేశాలు విజయవంతమయ్యాయని పాఠశాల విద్యాశాఖ ఆర్జేడీ విజయభాస్కర్, డీఈవో ప్రేమ్‌కుమార్ తెలిపారు.

టెక్నాలజీతో విప్లవాత్మక మార్పులు

... 5వ పేజీ తరువాయి

హ్యూమన్ బ్రెయిన్ డెవలప్ చేస్తున్నారని, ఇటువంటి ఆవిష్కరణలతో ఊహించని మార్పులు భవిష్యత్తులో చోటుచేసుకుంటాయన్నారు. ప్రపంచవ్యాప్తంగా సంతాన ఉత్పత్తి సామర్థ్యం తగ్గుతోందని, ఇది కొంత ఇబ్బందికర అంశంగా ఆయన పేర్కొన్నారు. అదే సమయంలో ప్రపంచవ్యాప్తంగా వృద్ధుల జనాభా పెరుగుతోందన్నారు. టెక్నాలజీ వల్ల అనేక రంగాల్లో ఊహించని రీతిలో మార్పులు చోటుచేసుకుంటున్నాయని, అద్భుతమైన రీతిలో ఏఐను వినియోగించి అనేక పనులు చేస్తున్నారన్నారు. ఏ దేశానికి, నగరానికి అయినా ఎయిర్‌పోర్టులు ఎంట్రీ పాయింట్ వంటివని, ఎయిర్‌పోర్టు బాగుంటే ఆ దేశం, ఆ నగరం బాగున్నట్టేనన్నారు.

పూర్వ విద్యార్థుల సంఘం వ్యవస్థాపక చైర్మన్, జీఎంఆర్ సంస్థల అధినేత గ్రంథి మల్లికార్జునరావు మాట్లాడుతూ స్కిల్ ఇండియా, మేకిన్ ఇండియా నినాదాలతో భారత్ ఎకానమీ జోరుగా వృద్ధి చెందుతోందన్నారు. 2030 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరిస్తుందని స్పష్టంచేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపించేందుకు తపన పడుతున్నారన్నారు. హైదరాబాద్‌లో ఐటీ చంద్రబాబు వల్లే అభివృద్ధి చెందిందని, అంతర్జాతీయంగా గుర్తింపును తీసుకురావడంలో ఆయన పాత్ర మరువలేని దన్నారు. విశాఖ కూడా అటువంటి మార్పు దిశగా సీఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలో వెళుతుందన్నారు. శతాబ్ది ఉత్సవాల నాటికి ప్రపంచంలోని టాప్ వంద యూనివర్సిటీల్లో ఏయూ చోటు దక్కించుకోవాలని గ్రంథి మల్లికార్జునరావు ఆకాంక్షించారు. గౌరవ అతిథి పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ సుంకరి ఆదినారాయణరావు మాట్లాడుతూ పోలియోతో బాధపడుతున్న వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలన్న సంకల్పంతో ప్రీ పోలియో సర్జికల్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్‌ను ప్రారంభించినట్టు తెలిపారు. దేశవ్యాప్తంగా అనేక మారుమూల ప్రాంతాలకు వెళ్లి సేవలు అందించినట్టు వివరించారు. తనను ఈ వేడుకలకు ఆహ్వానించడం గౌరవంగా భావిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీ ఎం.శ్రీభరత్, ఏయూ పూర్వ విద్యార్థుల సంఘం చైర్మన్ ఇ.శంకరరావు, వీసీ ప్రొఫెసర్ జి.శశిభూషణరావు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ చిరంజీవిరావుతో పాటు అధిక సంఖ్యలో పూర్వ విద్యార్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దేవదాయ భూమికే ఎసరు!

... 5వ పేజీ తరువాయి

చాలా అనుకూలమైన ప్రాంతమని, ఆ భూమి తమకు కావాలని, దీర్ఘకాలిక లీజుకు ఇవ్వాలని సతీశ్ నాటి అసిస్టెంట్ కమిషనర్‌కు 2021 డిసెంబరులో లేఖ రాశారు. ఇలాంటి భూములను లీజుకు గాని, అద్దెకు ఇచ్చినప్పుడు పత్రికా ప్రకటన ద్వారా వేలం వేసి ఎవరు ఎక్కువ మొత్తం ఇస్తే వారికి ఇవ్వాలి. కానీ ఇరువర్గాల మధ్య ఏ లావాదేవీలు నడిచాయో గానీ ఎటువంటి ప్రకటన లేకుండా ఏకంగా 11 ఏళ్లకు ఆ సంస్థకు లీజుకు ఇచ్చేశారు. దీనిపై 'ఆంధ్రజ్యోతి' అప్పట్లోనే ఓ కథనం ప్రచురించింది. అప్పటి నుంచి సతీశ్ ఆ స్థలానికి దేవదాయ శాఖకు లీజు మొత్తం కడుతూనే ఉన్నారు.

ఆ భూమి తనదంటూ హైకోర్టులో కేసు

ఎండీ సతీశ్‌కు ఏమైందో ఏమో గత నెలలో హైకోర్టులో దేవదాయ శాఖపై కేసు వేశారు. ఐస్‌క్రీమ్ కంపెనీ నడుపుతున్న భూమి 1.01 ఎకరాలు సర్వే నంబరు 189/2లో ఉందని, దానిని పొరపాటున దేవదాయ శాఖ తమదిగా భావించి ప్రభుత్వ భూమి జాబితా 22-ఏ-1-సిలో చేర్చిందని, వెంటనే అందులో నుంచి తొలగించాలని కోరారు. ఆ భూమి దేవదాయ శాఖది కాదని, అది 1981లో అప్పారావు అనే వ్యక్తి నుంచి కుర్షీద్ బేగమ్ కొనుగోలు చేశారని (సేల్ డీడ్ 5565/1981) పేర్కొన్నారు. ఆమె నుంచి 1986లో వెంకట సుబ్బలక్ష్మి(8/9186), సుబ్బలక్ష్మి నుంచి 2002లో (80/2002) మొవ్వ శేఖర్ కొన్నారని వివరించారు. దానికి జనరల్ పవర్ ఆఫ్ అటార్నీగా బుద్ధరాజు నరసింహవర్మ వ్యవహరిస్తున్నారని, తనకు ఆయన విక్రయించారని, దీనికి సంబంధించి 2010 జూలై 6న 1856 నంబరు డాక్యుమెంట్‌తో లంకెలపాలెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ జరిగిందని హైకోర్టుకు పత్రాలు సమర్పించారు. వాటి ప్రకారం తనను యజమానిగా గుర్తించి, ఆ భూమిని ప్రభుత్వ జాబితా నుంచి తప్పించాలని పిటిషన్ వేశారు.

మధ్యలో ఏమి జరిగింది?

లంకెలపాలెంలోని సర్వే నంబరు 189లో దేవదాయ శాఖకు 10.13 ఎకరాల భూమి ఉన్న మాట వాస్తవం. అందులో ఆక్రమణదారులు కూడా ఉన్నారు. అందులో రోయల్ లైన్ ఐస్‌క్రీమ్ కూడా ఒకటి. ఆ భూమి తమది కాదని తెలిసే మూడేళ్ల క్రితం దేవదాయ శాఖ ఇచ్చిన నోటీసుకు భయపడి లీజుకు దరఖాస్తు చేసి, అడ్డగోలుగా 11 ఏళ్లకు పత్రాలు రాయించుకున్నారు. అయితే ఆ భూమిని సబ్ డివిజన్ చేసి 189/2గా చూపించి, 1.01 ఎకరాలు వేరే వారి పేర్ల మీదకు ఎలా వెళ్లింది? 2010లోనే ఆ భూమిని సతీశ్ కొనుగోలు చేసినట్టయితే, లీజుకు ఎందుకు దరఖాస్తు చేశారు? అనేది అంతు చిక్కడం లేదు. విశాఖ డెయిరీ అక్రమాలపై విచారణకు రానున్న శాసనసభా కమిటీ ఈ భూ వివాదంపై కూడా దృష్టి సారించాలని దేవదాయ శాఖ వర్గాలు కోరుతున్నాయి. విశ్వసనీయ సమాచారం ప్రకారం సతీశ్ వేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసిందని తెలిసింది. దీనికి సంబంధించిన సమాచారం ఇంకా దేవదాయ శాఖ రాలేదని భోగట్టా.

టెన్త్ విద్యార్థులకు 100 రోజుల ప్రణాళిక

... 5వ పేజీ తరువాయి

విద్యార్థులకు అవసరమైతే అదనపు తరగతులు నిర్వహించాలని ప్రధానోపాధ్యాయులకు ఆదేశాలు వెళ్లాయి. ఆదివారం కూడా తరగతులు నిర్వహించాలని, బాలికల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, పిల్లల చదువుకు సంబంధించి తల్లిదండ్రులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని ఆ ప్రణాళికలో పేర్కొన్నారు. అలాగే ఎస్‌సీఈఆర్‌టీ రూపొందించిన స్టడీ మెటీరియల్‌ను అందించనున్నారు.

భక్తులతో కిటకిటలాడిన శ్రీవారి ఆలయం

సాగర్‌నగర్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : రుషికొండలో ఉన్న శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయం భక్తులతో శనివారం కిటకిటలాడింది. వేకువజామున సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపి తోమాల సేవ అనంతరం భక్తులకు దర్శనాలు కల్పించారు.

టీడీపీ నాయకుడు సతివాడ మృతి పట్ల నివాళి

సింహాచలం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 98వ వార్డు టీడీపీ సీనియర్ నాయకుడు సతివాడ శంకరరావు మృతి పట్ల పలువురు నివాళి అర్పించారు. శనివారం మధ్యాహ్నం ఆయన తన నివాసంలో గుండెపోటుతో మృతి చెందారు. ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, కార్పొరేటర్ పివి నరసింహం, తదితరులు శంకరరావు కుటుంబ సభ్యులను పరామర్శించి, సంతాపం వ్యక్తం చేశారు.

కొనసాగుతున్న క్రీడా పోటీలు

విశాలాక్షినగర్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : కైలాసగిరి రిజర్వు పోలీసు మైదానంలో అఖిల భారత రవాణా సంస్థల క్రీడా పోటీలు శనివారం కూడా కొనసాగాయి. జాతీయ స్థాయిలో జరుగుతున్న అథ్లెటిక్ పోటీల్లో ఏపీఎస్‌ఆర్టీసీ ఉద్యోగులు ప్రతిభ చూపి 14 పతకాలను సాధించారు. 100 మీటర్ల మహిళల పరుగు పందెంలో గాజువాక డిపోకు చెందిన కండక్టర్ ఝాన్సీ మూడో స్థానంలో నిలిచింది. షాట్‌పుట్, డిస్కస్ త్రో, జావలిన్ త్రో లాంగ్ జంప్‌తో పాటు 100, 200, 400, 800, 1500 మీటర్ల పరుగు పందెం, ఫాస్ట్‌వాక్ పోటీల్లో పలు రాష్ట్రాలకు చెందిన ఉద్యోగులు ప్రతిభ కనబరుస్తున్నారు. ఆదివారం ఈ పోటీలు ముగియనున్నాయి.

ఘనంగా సమ్మేళనం

... 5వ పేజీ తరువాయి

అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ మాట్లాడుతూ ఈ యూనివర్సిటీలో చదివిన ఎంతోమంది కీలక స్థానాలను అధిరోహించడం గొప్ప విషయమన్నారు. మరో అతిథి ఐటీ, విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ ఆంధ్ర యూనివర్సిటీ అంతర్జాతీయ స్థాయి విద్యాసంస్థగా మార్పు చెందాలని ఆకాంక్షించారు. ఆంధ్ర యూనివర్సిటీకి సంబంధించి కొద్దిరోజుల్లోనే కీలక ప్రకటన వెలువడుతుందని మంత్రి వెల్లడించారు. ఏయూను ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా తీర్దిదిద్దుతామన్నారు. పూర్వ విద్యార్థులతో వర్సిటీ అభివృద్ధికి సంబంధించి అడ్వయిజరీ బోర్డు ఏర్పాటు చేస్తామని, దానిపై జీఎంఆర్‌తో చర్చిస్తామన్నారు. జీఎంఆర్ సంస్థల అధినేత, పూర్వ విద్యార్థుల సంఘం వ్యవస్థాపక చైర్మన్ గ్రంధి మల్లికార్జునరావు మాట్లాడుతూ రానున్న ఐదేళ్లలో 100 బిలియన్ ఎకానమీ నగరంగా విశాఖ అభివృద్ధి చెందుతుందన్నారు. భోగాపురం ఎయిర్‌పోర్టు పనులు ఇప్పటికే 60 శాతం పూర్తిచేశామన్నారు. 2026 డిసెంబరు నాటికి సిద్ధం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, అంతకంటే ముందే పూర్తిచేస్తామన్నారు. ఏయూ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ జి.శశిభూషణరావు మాట్లాడుతూ వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచి 2026 ఏప్రిల్ వరకు శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీ ఎం.శ్రీభరత్, ఎల్అండ్‌టీ చైర్మన్ సుబ్రహ్మణ్యన్ కుమారుడు సూరజ్ సుబ్రహ్మణ్యన్, పూర్వ విద్యార్థుల సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ కుమార్‌రాజా, ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, బండారు సత్యనారాయణమూర్తి, పెనుమత్స విష్ణుకుమార్‌రాజు,సుందరపు విజయ్‌కుమార్, ఎమ్మెల్సీ చిరంజీవిరావు, వర్సిటీ రెక్టార్ ప్రొఫెసర్ ఎన్.కిశోర్‌బాబు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఇ.ఎన్.ధనుంజయరావు, మాజీ వీసీలు బీల సత్యనారాయణ, జీఎస్ఎన్ రాజు పాల్గొన్నారు. అంతకుముందు మధ్యాహ్నం 3.30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి.

☛ సంక్షిప్తంగా..

పైపులైన్‌కు మరమ్మతు



మరమ్మతు చేస్తున్న పంపులైన్

వెంకోజీపాలెం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : గ్రేటర్ విశాఖ పరిధిలోని 15వ వార్డు ప్రధాన రహదారిలో ఉన్న ప్రధాన పైపులైన్ లీక్ అయి మంచినీరు వృధాగా పోతోందని ఇటీవల 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన కథనానికి యూసీడీ ఏఈ రెహ్మాన్ స్పందించారు. పైప్ లైన్ లీక్‌ను శుక్రవారం అర్ధరాత్రి బాగుచేశారు.నిత్యం వాహనాలతో రద్దీగా ఈ మార్గం ఉండటంతో రాత్రి పూట దీనిని బాగుచేయడం జరిగిందని ఏఈ పేర్కొన్నారు. దీంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.

కేంద్ర కారాగారం డిప్యూటీ సూపరింటెండెంట్‌గా సాయిప్రవీణ్

ఆరిలోవ, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : విశాఖ కేంద్ర కారాగారానికి డిప్యూటీ సూపరింటెండెంట్-1గా సాయిప్రవీణ్- నియమితులైనట్టు డిప్యూటీ సూపరింటెండెంట్-2 జవహర్‌బాబు శనివారం తెలిపారు. ఇప్పటి వరకూ సాయిప్రవీణ్ నెల్లూరు కారాగారం జైలు సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహించారు.

మంత్రి లోకేష్‌ను కలిసిన వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్‌గోపాల్



మంత్రి లోకేష్‌తో వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్

సిరిపురం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : నగర పర్యటనలో భాగంగా విశాఖ విమానాశ్రయానికి వచ్చిన రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రవీణ్‌గోపాల్ స్వాగతం పలికారు. పెన్నులతో కూడిన పుష్పగుచ్ఛం, పుస్తకాలు అందజేసి స్వాగతం చెప్పారు.

గెడ్డలో డెబ్రిస్ తొలగింపు



డెబ్రిస్ తొలగిస్తున్న దృశ్యం

ఆరిలోవ, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : తోటగరువు ప్రధాన గెడ్డలో పేరుకుపోయిన వ్యర్థాలను శనివారం జీవీఎంసీ పారిశుధ్య సిబ్బంది తొలగించారు. దీంతో గెడ్డలో మురుగునీరు ప్రవాహానికి అడ్డు తొలగింది. ఇన్నాళ్లు డ్రెబిస్ పేరుకుపోవడంతో ఈ ప్రాంతంలో దుర్వాసన వెలువడేది.

సినిమా గైడ్

● **పుష్ప-2 :** జగదాంబ, శారద, రమాదేవి, శ్రీవెంకటేశ్వర, వెంకటేశ్వర, శ్రీకన్య, సంగం, శరత్, మెలోడి, శరత్, కిన్నెర, కామేశ్వరి, శ్రీరామ, గోకుల్, శ్రీలక్ష్మీనరసింహ-1,2 (104 ఏరియా), ఊర్వశి (కంచరపాలెం), శ్రీనరసింహ, నరసింహ, సుకన్య, సౌజన్య, మౌర్య (గోపాలపట్నం), శ్రీకన్య కాంప్లెక్స్, మోహిని, లక్ష్మి (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), సీతారామయ్య (పరవాడ), నటరాజ్-1,2 (పెందుర్తి), శ్రీరాములమ్మ, గణేష్, తాతా (తగరపువలస)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 50, టమాటా 42, వంకాయలు(తెలుపు) 32, వంకాయలు (నలుపు) 38, బెండకాయలు 22, పచ్చిమిర్చి 28, కాకరకాయలు 36, బీరకాయలు 42, ఆనపకాయ 18, కాలీఫ్లవర్ 26, క్యాబేజి 28, క్యారెట్ 70 దొండకాయలు 30, బంగాళ దుంపలు 37, అరటికాయ (పె)6, మునక్కాడలు (కిలో) 90, అల్లం (పాతది) 58, బరబాటి 28, ముల్లంగి 26, నిమ్మకాయలు (కిలో) 65, గోరుచిక్కుడు 32 దోస కాయలు 24, వెల్లుల్లి (పెద్దవి) 290, కొబ్బరికాయ (పెద్దది) 25, బీన్స్ (పెన్సిల్) 52, పొటల్స్ 48, కీరదోస 32, కాప్సికమ్ 48, పొట్లకాయ (పెద్దది) 28, చేమదుంపలు 42, చిలగడదుంపలు 32, కంద 58, దేముడు చిక్కుడు 60, కొండఉసిరి 50, కరివేపాకు (కిలో) 60, కొత్తిమీర (పెద్ద కట్ట) 35, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 4, పాల కూర (కట్ట) 4, తోటకూర (కట్ట) 4, మామిడికాయలు 100, బూడిద గుమ్మడికాయ 30, క్ర్రపెండలం 28, మామిడి అల్లం 64, బొప్పాయి 40, జామ కాయలు (కిలో) 45.

కోడిగుడ్లు (నెక్)	
(వంద - రూ.లలో)	
విశాఖపట్నం	610
విజయనగరం	614
శ్రీకాకుళం	614

చికెన్ ధరలు	
బ్యాగ్	
రైతు ధర	90
ఫారం ధర	110
విత్ స్కిన్	190
స్కిన్‌లెస్	200

ప్రతి విద్యార్థికి ఉన్నత లక్ష్యం, సత్ప్రవర్తన అవసరం

- విద్యార్థులకు సీపీ శంఖబ్రత బాగ్చి సూచన
- శ్రీకృష్ణాపురం గురుకుల పాఠశాలలో ఘనంగా తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న సీపీ శంఖబ్రత బాగ్చి



ముగ్గుల పోటీలో పాల్గొన్న విద్యార్థుల తల్లులు

ఆరిలోవ, డిసెంబరు7 (ఆంధ్రజ్యోతి) : ప్రతి విద్యార్థి మంచి ఆలోచనలు, పెద్ద లక్ష్యాలతో ముందడుగు వేయాలని పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చి అన్నారు. ఆ లక్ష్యాలు సాధించిన నాడు తల్లిదండ్రులు, చదువు చెప్పిన ఉపాధ్యాయులు, విద్య నేర్పిన పాఠశాలకు పేరు ప్రఖ్యాతులు తెచ్చిన వారు అవుతారని పేర్కొన్నారు. శనివారం శ్రీకృష్ణాపురంలోని అంబేడ్కర్ గురుకులం పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఈ పాఠశాల కార్పొరేట్ స్కూలును తలపిస్తోందని ప్రశంసించారు. ఇక్కడ విద్య అభ్యసించిన ఎందరో ఉన్నత స్థానంలో ఉండడం గొప్ప విషయమన్నారు. ఇక్కడ 5వ తరగతి నుంచి 12వ తరగతి వరకు చదివిన చిట్టుమూరి తేజకు అమెరికాలో మెడిసిన్ చదివే అవకాశం లభించినట్టు విని చాలా సంతోషం కలిగిందన్నారు. దీని వెనుక ఆ విద్యార్థి, ఉపాధ్యాయుల కృషి ఎంత ఉంటుందో అర్థం చేసుకోవచ్చన్నారు. ప్రయత్నిస్తే ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలు అధిరోహిస్తాడన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు చెడు అలవాట్లకు బానిస కావద్దన్నారు.

ఈ సందర్భంగా పలు అంశాల్లో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన తల్లిదండ్రులకు సీపీ బహుమతి ప్రదానం చేశారు. విద్యార్థుల తల్లులు వేసిన రంగవల్లులు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ ఆత్మీయ సమావేశంలో నేపథ్యంలో స్కూలు ప్రాంగణం పండగ వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో ఏసీపీ అన్నెపు నరసింహమూర్తి, ఆరిలోవ సీఐ హెచ్.మల్లేశ్వరరావు, పాఠశాల ప్రిన్సిపాల్ రత్నవల్లి, వైఎస్ ప్రిన్సిపాల్ ఇ.కె.రమేశ్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో 'ఆత్మీయ' పండగ

- తోటగరువులో జూనియర్ కళాశాల ఏర్పాటుకు ఎమ్మెల్యే వెలగపూడి హామీ
- ఆద్యంతం ఆహ్లాదంగా సాగిన సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెలగపూడి

ఆరిలోవ, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : తోటగరువులో జూనియర్ కళాశాల ఏర్పాటు చేసే బాధ్యతతనదని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు హామీ ఇచ్చారు.శనివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో మెగా తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల ఆత్మీయసమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈరోజు పాఠశాల ఆవరణ చూస్తుం టే ముచ్చట వేస్తోందన్నారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థి, ఉపాధ్యాయుడు, తల్లిదండ్రులు, పాఠశాలల మధ్య చక్కని అవినీభావ సంబంధం ఏర్పడుతుందన్నారు. ఇది సమాజహితానికి ఎంతో దోహదపడుతుందన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని సత్ప్రవర్తనతో మెలగుతూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. అందరికీ విద్య అందించే క్రమంలో ప్రభుత్వం ఎన్నో అవకాశాలు కల్పిస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలన్నారు. స్కూలుఅభివృద్ధికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. కార్యక్రమంలో పదో వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి, రాజశేఖర్, టీడీపీ నేతలు కార్యదర్శి ఒమ్మి సన్యాసిరావు, ధర్మారావు, సురేష్, మజ్జి రమణి, హెచ్‌ఎం దుర్గాభవానీ తదితరులు పాల్గొన్నారు.

అలాగే పెదగదిలి మండల ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల ఆత్మీయసమావేశాన్నినిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

కోలాహలంగా 'ఆత్మీయ సమావేశాలు'



రంగవల్లులు వేస్తున్న విద్యార్థుల తల్లులు

వెంకోజీపాలెం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : గ్రేటర్ విశాఖ 15వ వార్డులోని జీవీఎంసీ ప్రాథమిక పాఠశాలలో శనివారం వైభవంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చిన్నారుల తల్లిదండ్రులు, స్కూలు కమిటీ, ఎస్‌ఎల్ఎఫ్ సభ్యురాలు పాల్గొని తమ తమ సూచనలు, సలహాలు ఇచ్చారు. ఇందులో భాగంగా పాత వెంకోజీపాలెంలోని జీవీఎంసీ ప్రాథమిక పాఠశాలలో చిన్నారుల తల్లులకు ముగ్గుల పోటీలు, తండ్రులకు టగ్ ఆఫ్ వార్ వంటి ఆటల పోటీలను నిర్వహించారు. స్కూలు సిబ్బంది వారితో మరింత మమేకమయ్యారు. పోటీల్లో గెలిచిన వారికి బహుమతులను అందజేశారు. ప్రతి రోజు అక్షయ పాత్ర వారు చిన్నారులకు అందజేసే భోజనంతో పాటు ఈ సమావేశానికి హాజరైన తల్లిదండ్రులకు కూడా భోజనాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ సీహెచ్ జ్యోతి, ఇతర ఉపాధ్యాయులు, టీడీపీ 15వ వార్డు అధ్యక్షుడు బుగత సత్యనారాయణ, గవర కార్పొరేషన్ డైరెక్టర్ మళ్ల రవికుమార్, శ్రీసీతారామ సేవా సంఘం అధ్యక్షులు ఆడారి పరదేశినాయుడు, మాజీ అధ్యక్షులు మళ్ల పోలిరాజు, మళ్ల వెంకట్, శరగడం సుధాకర్, వరలక్ష్మి, సోని తదితరులు పాల్గొన్నారు.

16వ వార్డులో..

జీవీఎంసీ 16వ వార్డులోని ఇసుకతోట జీవీఎంసీ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పలువురు కమిటీ సభ్యులు పాల్గొని పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఇటువంటి కార్యక్రమాల వల్ల తల్లిదండ్రులకు పాఠశాల నిర్వహణపై అవగాహన కలుగుతుందని టీడీపీ 16వ వార్డు అధ్యక్షుడు నారు గోపి అన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మొల్లి శంకర్, ముగడ వాసు, పల్లా ఉమారాణి, పల్లా బాబు, మొల్లి శోభ, జి.అప్పన్న, నూకరాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు. అలాగే హెచ్‌బీ కాలనీలోని సీఎంఆర్-జీవీఎంసీ ప్రాథమిక పాఠశాలలోనూ ఈ సమావేశాన్ని నిర్వహించారు.



టగ్ ఆఫ్ వార్ పోటీ నిర్వహిస్తున్న దృశ్యం

భక్తిశ్రద్ధలతో సుబ్రహ్మణ్య షష్టి



వెంకోజీపాలెంలో భక్తుల పూజలు



అన్నసమారాధన చేస్తున్న దృశ్యం

వెంకోజీపాలెం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : సుబ్రహ్మణ్య స్వామి షష్టి నేపథ్యంలో శనివారం ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. కొత్త వెంకోజీపాలెంలోని శ్రీగౌరీ జ్ఞానలింగేశ్వరాలయంలో వేంచేసి ఉన్న శివలింగం, నాగదేవత సహిత సుబ్రహ్మణ్య స్వామికితెల్లవారు జాము 2.30 గంటల నుంచి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఆలయ అర్చకులు అరవెల్లి సూర్యప్రకాష్‌శర్మ, సుబ్రహ్మణ్యశాస్త్రి, బాల బాస్కరశర్మలు భక్తుల గోత్రనామాలతో అభిషేకాలు చేశారు. భక్తులు పాలు, పెరుగు, పంచదార, తేనే, పండ్ల రసాలు వంటి పంచామృతాలతో స్వామి వారికి స్వయంగా అభిషేకాలు చేశారు. మధ్యాహ్నం గ్రామ సేవా సంఘం మాజీ అధ్యక్షుడు మద్దాల వీరవెంకట అప్పారావు ఆధ్వర్యంలో భక్తులకు, అయ్యప్ప మాలధారులకు మహా అన్నదానకార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే రామకృష్ణబాబు తనయుడు వెలగపూడి ప్రతాప్‌రుద్ర పాల్గొని భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఆలయ ఈవో బండారు ప్రసాద్, రాంబాబు, రామాంజనేయులు, గ్రామ సేవా సంఘం అధ్యక్షుడు పీల కనకరాజు, పీల నాగేశ్వరరావు, ఎస్.నరసింహారెడ్డి, ఎర్రాజీ రెడ్డి, ఇతర గ్రామస్థులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఆరిలోవలో..

ఆరిలోవ : జీవీఎంసీ 9, 10, 11, 12, 13 వార్డుల్లో గల పలు ఆలయాల్లో శనివారం సుబ్రహ్మణ్య షష్టి పూజలు వైభవంగా నిర్వహించారు. పదో వార్డులో గల ఆదర్శనగర్ ప్రధాన కూడలిలో గల సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో వేద మంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం నిర్వహించిన అన్న ప్రసాద వితరణలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, కార్పొరేటర్ పాల్గొన్నారు. చినగదిలి నార్త్ షిర్డీ సాయిబాబా ఆలయ ప్రాంగణం, ఆదర్శనగర్‌లోని సాయిబాబా ఆలయం ఆవరణలో వెలసిన సుబ్రహ్మణ్య స్వామికి ప్రత్యేక పూజలు చేశారు.

విశాఖను ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దుదాం

- ప్రముఖ సంగీత దర్శకుడు, స్వచ్ఛ విశాఖ అంబాసిడర్ ఆర్పీ పట్నాయక్





నగరవాసులతో ప్రతిజ్ఞ చేస్తున్న ఆర్పీ పట్నాయక్, పక్కన జీవీఎంసీ ఏడీసీలు రమణమూర్తి, సోమన్నారాయణ

రామ్‌నగర్/ వెంకోజీపాలెం, డిసెంబరు7 (ఆంధ్రజ్యోతి) విశాఖను ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దాలని, 2025, జనవరి 1 నుంచి విశాఖ నగరంలో సింగిల్ యూజర్ ప్లాస్టిక్ వస్తువుల నిషేధానికిసహకరిస్తూ, ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగిస్తామంటూ స్వచ్ఛందంగా ప్రజలు ముందుకు రావాలని ప్రముఖ సినీ సంగీత దర్శకుడు, స్వచ్ఛ విశాఖ అంబాసిడర్ ఆర్పీ పట్నాయక్ ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం ఆయన జీవీఎంసీ ఆధ్వర్యంలో ఆర్కే బీచ్ వేదికగా మత్స్యదర్శిని సమీపంలో జీవీఎంసీ అదనపు కమిషనర్లు డీవీ రమణమూర్తి, ఆర్ సోమన్నారాయణ, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేశ్‌కుమార్‌లతో కలిసి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల నిషేధంపై అవగాహన కల్పించారు.ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆర్పీ పట్నాయక్ మాట్లాడుతూ విశాఖ ప్రకృతి ప్రసాదించిన పర్యావరణహిత పరిశుభ్రతతో కూడిన పచ్చని నగరమని, ఈ నగరాన్ని ప్లాస్టిక్ రహిత విశాఖ నగరంగా తీర్చిదిద్దుకునే బాధ్యత విశాఖ ప్రజలపై ఉందన్నారు. రోజురోజుకూ కొండగుట్టల్లా పెరిగిపోతున్న ప్లాస్టిక్ వస్తువులు ప్రజల ఆరోగ్యానికి, మూగ, జల జీవాలకు హాని కలిగిస్తూ ఈ నగరాన్ని కలుషితం చేస్తూ పర్యావరణాన్ని నాశనం చేస్తున్నాయన్నారు. ఈ సందర్భంగా ఆర్కే బీచ్ సముద్ర తీర ప్రాంతంలో జీవీఎంసీ అధికారులు, ఉద్యోగులు, ప్రజలతో కలిసి వ్యర్థాలను ఏరి శుభ్రపరిచారు. కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

నయనానందకరం.. నాట్య విన్యాసం



కళాకారుల నృత్యాభినయం

మద్దిలపాలెం, డిసెంబరు7 (ఆంధ్రజ్యోతి) : సంప్రదాయ నాట్య విన్యాసాలు నయనమనోహరంగా సాగాయి. కూచిపూడి, భరతనాట్య భంగిమలు ఆకట్టుకున్నాయి. పిఠాపురంకాలనీ కళాభారతి ఆడిటోరియంలో శనివారం నిర్వహించిన నాట్యం నాట్య కళాక్షేత్ర మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ 24వ వార్షికోత్సవ కార్యక్రమంలో కళాకారిణులు తమ నృత్య ప్రదర్శనలతో అలరించారు. అకాడమీ వ్యవస్థాపకురాలు కె.మాధవి, వెంకట్ శిష్య బృందం ఆదితాళంలో శ్లోకం, గణేశస్తుతితో నాట్యం ప్రారంభించారు. సింధుభైరవి రాగంలో అన్నమయ్య కృతి, ఆదితాళంలో త్యాగరాయ కృతి, పూర్వీ కళ్యాణి రాగంలో పురంధరదాస కృతి చూడముచ్చటగా సాగాయి. అలరిపు, థిల్లానా, థిల్లానా, తోడేయమంగళం నృత్యరీతులు రసహృదయాలను మీటాయి. చంద్రరావు గాత్రం, చైతన్య మృదంగం, సత్య విశాల్ వయోలిన్, కుమార్‌బాబు వేణువుపై చక్కటి సంగీత సహకారాన్ని అందించి నృత్య కచేరిని రక్తి కట్టించారు. నాట్యచార్య కె.వెంకట్ నట్టువాంగ నిర్వహణ ప్రదర్శన ఆద్యంతం ఆకట్టుకుంది. ఈ సందర్భంగా అకాడమీలో 2023-24 విద్యా సంవత్సరానికి అగ్రశ్రేణిలో నిలిచిన కూచిపూడి, భరతనాట్యం కళాకారిణులకు సత్కరించారు. తెలుగు ఇండియన్ ఐడల్ పోటీల్లో రన్నరప్‌గా నిలిచిన జీవీశ్రీ కీర్తికి గాన గంధర్వ పురస్కారాన్ని అందించారు. సీతాశ్రీనివాస్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. కార్యక్రమంలో వెంపటి చినసత్యం కూచిపూడి కళాక్షేత్ర ప్రిన్సిపాల్ హరిరామమూర్తి, విక్రమ్‌కుమార్ గౌడ్, కన్నం వెంకటరమణరావు, ఉమ్మిడి మహేష్, బాబు తదితరులు పాల్గొన్నారు.

పద్మావతి అమ్మవారికి విశాఖ నుంచి పుష్పాలు



తిరుచానూరు అమ్మవారికి పంపించిన వివిధ రకాల పుష్పాలు

ఎంవీపీ కాలనీ, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి పుష్పయాగానికి నగరం నుంచి పలు రకాల పుష్పాలు పంపించారు. శనివారం అమ్మవారి ఆలయంలో ఘనంగా పుష్పయాగం నిర్వహించారు. ఈ సందర్భంగా విశాఖ నుంచి పూలను పంపించాలని తిరుమల తిరుపతి దేవస్థానం ఇక్కడి కార్తీక దీపోత్సవ కమిటీకి లేఖ రాసింది. ఈ మేరకు కమిటీ కలువ, తామర, చామంతి, గులాబీ, మల్లె తదితర పుష్పాలను సేకరించి శుక్రవారం ఎంవీపీ కాలనీలోని టీటీడి కల్యాణమండపంలో పుష్ప సంకల్పం నిర్వహించిన అనంతరం ఈ పూలను పంపించారు. తిరుచానూరు ఆలయంలో నిర్వహించిన పుష్పయాగంలో విశాఖ నుంచి పంపించిన పూలను వినియోగించారని దీపోత్సవ కమిటీ ప్రతినిధులు గ్రంధి రాజేష్, హిమాంశుప్రసాద్ తెలిపారు.

ఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ చేయండి

ఆత్మీయ సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రుల వినతి



కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ మంగవేణి తదితరులు

ఎంవీపీ కాలనీ, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : ఎంవీపీ కాలనీ పరిసర ప్రాంతాల్లో ఉన్నత పాఠశాల లేకపోవడం వల్ల పిల్లలకు ఆరో తరగతి నుంచి బడికి పంపడానికి చాలా ఇబ్బంది పడాల్సి వస్తోందని, ప్రాథమిక పాఠశాలను అప్‌గ్రేడ్ చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు. 18 వార్డు పరిధి ఎంవీపీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం తల్లిదండ్రులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటరు గొలగాని మంగవేణి పోలారావు విచ్చేశారు. తల్లిదండ్రుల వినతిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న తల్లులకు ముగ్గుల పోటీ నిర్వహించారు.విద్యార్థులు, తల్లిదండ్రులకు మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్, స్కూలు కమిటీ చైర్మన్ జరీనా బేగం పాల్గొన్నారు. పంతొమ్మిదో వార్డు పరిధిలోని ప్రభుత్వ మత్స్యకార పాఠశాలలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఫిషరీష్ శాఖ సంయుక్త సంచాలకులు లక్ష్మణరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. వార్డు కార్పొరేటరు కొల్లి నూకరత్నం, ఫిషరీస్ శాఖ సహాయ సంచాలకులు విజయ్‌కృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సత్యవాణి, స్కూలు చైర్మన్ పేర్ల బాస్కరరావు, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ లలిత తదితరులు ప్రసంగించారు. చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

శివాజీపాలెం స్కూలులో సందడేసందడి



పేరెంట్స్ సమావేశంలో మాట్లాడుతున్న బొట్టా వెంటకరమణ

మద్దిలపాలెం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థుల భవిష్యత్ కోసం కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని టీడీపీ విశాఖ పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు బొట్టా వెంకటరమణ పేర్కొన్నారు. శివాజీపాలెంలోని జీవీఎంసీ ప్రాథమిక పాఠశాలలో శనివారం నిర్వహించిన పిల్లల బంగారు భవిష్యత్ కోసం...బడి వైపు ఒక అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొని పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. పలువురు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఒమ్మి అప్పారావు, డొక్కరి శ్రీను, హెచ్‌ఎం దుర్గకుమారి, తదితరులు పాల్గొన్నారు.

నగదు చూపి.. బియ్యం బొక్కేస్తున్నారు

- ఇదీ 22వ వార్డులో రేషన్ పంపిణీ విధానం
- రేషనే కావాలని మొత్తుకుంటున్నా మాట వినతి సిబ్బంది



శివాజీపాలెంలో రేషన్ వాహనం కోసం ఎదురు చూపులు

మద్దిలపాలెం, డిసెంబరు7 : జీవీఎంసీ 22వ వార్డులో రేషన్ బియ్యం అందక మహిళలు ఇబ్బందులకు గురవుతున్నారు. రేషన్ వాహనాలు ఎప్పుడొస్తాయో తెలియక గంటల తరబడి ఎదురుచూపులు చూస్తున్నారు. రేషన్ వాహనాలు మాత్రం సమయపాలన లేకుండా చడీచప్పుడూ లేకుండా వచ్చి ఇరవై ముప్పై మందికి బియ్యం పంపిణీ చేసి వెళ్లిపోతున్నారు. ఈ వార్డులో సుమారు 2600 తెలుపు రేషన్ కార్డుదారులు ఉన్నారు. ప్రతీ నెల మూడు రేషన్ వాహనాల ద్వారా రేషన్ పంపిణీ చేస్తున్నారు. పీతలవానిపాలెం, మంగాపురంకాలనీ, శివాజీపాలెం, బలరాంనగర్ ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 5 నుంచి రాత్రి 9 గంటల వరకు లబ్ధిదారులకు రేషన్ పంపిణీ చేస్తున్నారు. అయితే రేషన్ వాహనదారులు పూటకు రెండు లేక మూడు బస్తాలు బియ్యం మాత్రం తీసుకొచ్చి ఇరవై ముప్పై మందికి పంపిణీ చేసి బియ్యం లేవని వెళ్లిపోతున్నారు. ఆపై వచ్చిన వారికి బియ్యం బదులు కిలో బియ్యానికి రూ.13 నగదు అందించి రేషన్ ఇచ్చినట్టు బయోమెట్రిక్ వేయించుకుంటున్నారని మహిళలు ఆరోపిస్తున్నారు.

బియ్యం కావాలని మహిళలు పట్టు..

ఈ వార్డులో చాలా మంది లబ్ధిదారులు కూలి పనులు చేసుకునే వారే. ప్రస్తుతం మార్కెట్‌లో బియ్యం ధరలు మండిపోవడంతో రేషన్ బియ్యం తీసుకోవడానికి ఆసక్తి చూపుతున్నారు. దీంతో రేషన్ వాహనదారులకు నగదు వద్దు బియ్యం కావాలని పట్టుపడ్డడంతో గత నాలుగు రోజుల నుంచి ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఒక్కో వాహనానికి 800 నుంచి 900 రేషన్‌కార్డులు ఉంటే రోజుకు కేవలం ఇరవై ముప్పయ్ మందికి మాత్రమే రేషన్ పంపిణీ చేస్తున్నారు. వాహనదారులను నిలదీస్తూ బియ్యం లేవని బుకాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజూ మాదిరే శనివారం కూడా మహిళలు రేషన్ వాహనాల కోసం గంటల తరబడి వేచిచూశారు. ఎంత సమయానికి రాకపోయేసరికి విసిగిపోయిన కార్డుదారులు టీడీపీ విశాఖ పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు బొట్టా వెంకటరమణ వద్ద తమ గోడు వెళ్లబోసుకున్నారు. రేషన్ బియ్యం ఇవ్వకుండా వాహనదారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన చెందారు. దీంతో ఆయన రేషన్ డిపో డీలర్లకు ఫోన్ చేసి బియ్యం ఎందుకు సరఫరా చేయడం లేదని ప్రశ్నించారు. వార్డులో ప్రతీ కార్డుదారుడికి బియ్యం పంపిణీ చేయాలని, నగదు ఆశ చూపి బియ్యం ఎగ్గొడితే ఎమ్మెల్యే రామకృష్ణబాబు దృష్టికి తీసుకుని వెళ్లి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నేడు ఆరిలోవ పోలీస్ స్టేషన్ నూతన భవనం ప్రారంభం



విద్యుత్ కాంతుల ధగధగలతో భవనం

ఆరిలోవ, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : ఆరిలోవలో నిర్మించిన నూతన భవనంలో పోలీసుస్టేషన్ ప్రారంభానికి సకల ఏర్పాట్లు పూర్తయ్యాయి.ఈ నూతన భవనాన్ని రాష్ట్ర హోం మంత్రి అనిత ఆదివారం ఉదయం 11 గంటలకు ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో డీజీపీ సీహెచ్ ద్వారకా తిరుమలరావు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా నూతన పోలీసుస్టేషన్ భవనాన్ని రంగురంగుల విద్యుద్దీపాలతో అలంకరించారు.

ఐటీఐ అభ్యర్థులకు అప్రంటీస్ మేళా రేపు

కంచరపాలెం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ఐటీఐ కోర్సు పూర్తిచేసిన అభ్యర్థులకు ఈ నెల 9న అప్రంటీస్ మేళా నిర్వహించనున్నట్టు ఐటీఐల రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ ఆర్.వి. రమణ, ప్రిన్సిపాల్ జె.శ్రీకాంత్ తెలిపారు. ప్రధాన మంత్రి నేషనల్ అప్రంటీస్ మేళాను కంచరపాలెం ప్రభుత్వ పాత ఐటీఐ వేదికగా చేపడుతున్నట్టు తెలిపారు. కోరమండల్ ఇంటర్నేషనల్ కంపెనీతో పాటు మరో 6 ప్రముఖ సంస్థలు పాల్గొని అభ్యర్థులను ఎంపికచేస్తాయన్నారు. ఐటీఐ అన్ని ట్రేడుల్లో ఉత్తీర్ణులైన వారు ఉదయం 9 గంటలకు ధ్రువపత్రాలతో హాజరుకావాలని వారు సూచించారు.

22న బనారస్ ఎక్స్‌ప్రెస్ రద్దు

విశాఖపట్నం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): రాంచి డివిజన్ పవర్ బ్లాక్ పనుల నేపథ్యంలో ఈ నెల 22న విశాఖ-బనారస్ ఎక్స్‌ప్రెస్ (18311), తిరుగు ప్రయాణంలోని బనారస్-విశాఖ ఎక్స్‌ప్రెస్ రైలును (18312) ఈ నెల 23న రద్దు చేశామని సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు.

విశాఖ, దూసి సెక్షన్‌లో డీఆర్ఎం తనిఖీలు

విశాఖపట్నం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): విశాఖ, దూసి సెక్షన్‌లో డీఆర్ఎం మనోజ్‌కుమార్ సాహూ పర్యటించి తనిఖీలు చేశారు. విజయనగరం, సిగడాం స్టేషన్ల మధ్య గల ఇంటర్ లాక్డ్ గేట్ వర్కింగ్ పనితీరు పరిశీలించి గేట్ వద్ద పాటించాల్సిన భద్రత నిబంధనలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. అక్కడ నుంచి పొందూరు స్టేషన్‌కు చేరుకుని అక్కడ జరుగుతున్న ప్రయాణికుల మౌలిక సదుపాయాల అభివృద్ధి నిర్మాణ పనులను పరిశీలించారు. అలాగే స్టేషన్ యార్డులోని ఓవర్ హెడ్ ఎక్విప్‌మెంట్, పాయింట్లు, క్రాసింగ్, ట్రాక్ సర్క్యూట్ వంటి నిర్వహణ, పనితీరును తనిఖీ చేశారు. ట్రాక్‌లు, రిలే రూమ్, బ్యాటరీకి సంబంధించిన భద్రతా అంశాలను పరిశీలించారు. స్టేషన్ మాస్టర్‌తో భద్రతా నియమాలపై సమీక్షించారు. వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

'దేవదాయ ఉద్యోగులు డ్రెస్ కోడ్ పాటించాలి'



కనకమహాలక్ష్మి ఆలయంలో కమిషనర్‌కు వివరాలు తెలియజేస్తున్న అధికారులు

జగదాంబ కూడలి, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): కనకమహాలక్ష్మి దేవాలయంలో పనిచేసే సిబ్బంది డ్రెస్ కోడ్ తప్పనిసరిగా పాటించేలా చూడాలని ఈవో కె.శోభారాణిని దేవదాయశాఖ రాష్ట్ర కమిషనర్ సత్యనారాయణ ఆదేశించారు. శనివారం ఆయన కనకమహాలక్ష్మి ఆలయాన్ని సందర్శించి అక్కడి పరిస్థితిని సమీక్షించారు. అన్ని దేవాలయాలకు ట్రస్ట్ బోర్డు ఏర్పాటుపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని కమిషనర్ వెల్లడించారు. ఆలయాల్లో పరిశుభ్రత, భద్రతకు ప్రాధాన్యమిస్తున్నట్లు తెలిపారు. అర్చకులకు అన్ని సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. దేవాలయాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

సైనిక పతాక నిధికి విరాళాలివ్వండి: కలెక్టర్



విరాళాన్ని ఇస్తున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్

మహారాణిపేట, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): కలెక్టరేట్‌లో సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ శనివారం ప్రారంభించారు. ఆయన తన తొలి విరాళాన్ని అందజేస్తూ ప్రజలు, విద్యాసంస్థలు, వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు విరాళాలివ్వాలని కోరారు. జేసీ కె.మయూర్ అశోక్, వీఎంఆర్‌డీఏ కమిషనర్ కె.ఎస్.విశ్వనాథన్‌లు విరాళాలిచ్చారు. ఎయిర్ వెటరన్ అసోసియేషన్ రూ.23 వేల చెక్కును అందజేసింది. వృద్ధ మాజీ సైనికుడు టి.కె. కృష్ణారావు దంపతులను సన్మానించారు. సైనిక సంక్షేమాధికారి జి.సత్యానందం, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉత్తమ భవిష్యత్తు ఇద్దాం: కలెక్టర్



మాధవధారలో మాట్లాడుతున్న కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్



మధురానగర్ పాఠశాలలో తల్లిదండ్రులకు ఆట పోటీ

మాధవధార/ సీతమ్మధార/అక్కయ్యపాలెం/దొండపర్తి/డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాలు పండగ వాతావరణంలో జరిగాయి. పాఠశాలల ప్రాంగణాలను సుందరంగా అలంకరించారు. సహపంక్తి భోజనాలు చేశారు. తల్లిదండ్రుల నుంచి సలహాలు, సూచనలు తీసుకున్నారు. తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు, టగ్ ఆఫ్ వార్ పెట్టి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలిచ్చారు. మాధవధార జీవీఎంసీ ఉన్నత పాఠశాలకు కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ హాజరయ్యారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం అంతా ఒక్కటవ్వడానికి ఇది సరైన వేదికగా అభివర్ణించారు. మెరుగైన విద్యా ప్రమాణాల కోసం తల్లిదండ్రులను భాగస్వాములను చేయాలన్నదే ఈ కార్యక్రమం ఉద్దేశమన్నారు. ఎంపీ శ్రీభరత్, జిల్లా విద్యాశాఖాధికారి ప్రేమ్‌కుమార్, జిల్లా వైద్యాధికారి జగదీష్, కార్పొరేటర్లు, రాజకీయ నాయకులు హాజరయ్యారు. బర్మాక్యాంప్ ఏఎస్సార్ నగర్, దొండపర్తి, ఎన్‌జీజీజీఓస్ కాలనీ, సీతమ్మధార పి అండ్ టి కాలనీ, నక్కవానిపాలెం, మద్దిలపాలెం సీతంపేట మధురానగర్, రాజేంద్రనగర్ జీవీఎంసీ పాఠశాలల్లో ఉత్సాహంగా కార్యక్రమాలు నిర్వహించారు .అన్నిచోట్ల ఉత్సాహపూరిత వాతావరణంలో కార్యక్రమాలు జరిగాయి.

పాఠశాలను అప్‌గ్రేడ్ చేయిస్తా: వంశీకృష్ణ



మన బడి బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ తదితరులు

డాబాగార్డెన్స్/జగదాంబ కూడలి, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): చదువే జీవితానికి పునాది అని దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే సీహెచ్.వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. జీవీఎంసీ 31వ వార్డు రమాదేవి భానోజీరావు ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులు, తల్లిదండ్రులతో మాట్లాడారు. ఒకటి నుంచి 8 వరకు ఉన్న పాఠశాలను వచ్చే ఏడాదిలోగా వర్గోన్నతి చేయిస్తానన్నారు. విద్యార్థుల ప్రగతి నివేదికలను, మనబడి పుస్తకాలను పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయుడు హనుమంతు ప్రభాకర్ అధ్యక్షత వహించగా కార్పొరేటర్ బిపిన్ తదితరులు పాల్గొన్నారు.తల్లిదండ్రులు పిల్లల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ సూచించారు. క్వీన్‌మేరీ బాలికోన్నత పాఠశాలలో మాట్లాడుతూ విద్యార్థుల వద్ద కుటుంబ సమస్యలను ప్రస్తావించవద్దన్నారు. పాఠశాలలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. కార్పొరేటర్ సాధిక్, రెండుచోట్ల పెద్దసంఖ్యలో తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల పర్యవేక్షణ అవసరం



ఎన్‌జీజీవోస్ కాలనీలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు

అక్కయ్యపాలెం/కంచరపాలెం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి):తమ పిల్లలు ఏమి చేస్తున్నారో పర్యవేక్షించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు సూచించారు. సమయం కేటాయించి వారితో స్నేహపూర్వకంగా మెలగాలన్నారు. సమాజం పట్ల బాధ్యతను తెలియజేయాలన్నారు. ఉపాధ్యాయులు నైతిక విలువలతో కూడిన విద్యనందించాలని కోరారు. గ్రేటర్ 26వ వార్డు ఎన్‌జీజీఓస్ కాలనీ, కప్పరాడ జీవీఎంసీ ఉన్నత పాఠశాలల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాల్లో ఆయన ప్రసంగించి పలు సూచనలు చేశారు. ధర్మానగర్, తిక్కవానిపాలెం, కంచరపాలెం, మర్రిపాలెం, జ్యోతినగర్ తదితర పాఠశాలల్లో సమావేశాలు నిర్వహించారు. కార్పొరేటర్ ముక్కా శ్రావణి, డిప్యూటీ కలెక్టరు సత్య శ్రీసుధ, ఎంఈవో దివాకర్, హెచ్‌ఎంలు లక్ష్మీ సరస, విజయమాలిని, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు పంపిణీ చేశారు.

లయన్స్ కేన్సర్ ఆసుపత్రికి రూ.1,06,232 విరాళం

సీతమ్మధార, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): సీతమ్మధారలో గల లయన్స్ కేన్సర్, జనరల్ ఆసుపత్రి అభివృద్ధికి ఏయూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ విశ్రాంత ఉపాధ్యాయుల సంక్షేమ సంఘం రూ.1,06,232 విరాళం అందజేసింది. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కె.సుబ్బారెడ్డి, ప్రొఫెసర్ కె.వి. రావు, ప్రొఫెసర్ ఎ.ఆర్.కె., ప్రొఫెసర్ డి.భారతి, కేన్సర్ ఆసుపత్రి మేనేజింగ్ ట్రస్టీ ప్రొఫెసర్ వి.ఉమామహేశ్వరరావులు పాల్గొన్నారు.



చెక్కు అందుకుంటున్న ఆసుపత్రి ప్రతినిధులు

కూలిన విద్యుత్ స్తంభం

దొండపర్తి, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ 27వ వార్డు డైమండ్ పార్కు సమీపంలో శనివారం సాయంత్రం విద్యుత్ స్తంభం కూలిపోయింది. ఈ ఘటనలో ఎవరికి ఎటువంటి పెద్ద ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. స్తంభం ఒక్కసారిగా కూలిపోవడంతో పార్కులో ఉన్న సందర్శకులు ఆందోళనకు గురయ్యారు. ఓ మహిళా వాకర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. తుప్పు పట్టడంతో విద్యుత్ స్తంభం కూలిపోయినట్లు పార్కు సందర్శకులు తెలిపారు.

దేవదాయ భూమికే ఎసరు!

... 5వ పేజీ తరువాయి

చాలా అనుకూలమైన ప్రాంతమని, ఆ భూమి తమకు కావాలని, దీర్ఘకాలిక లీజుకు ఇవ్వాలని సతీశ్ నాటి అసిస్టెంట్ కమిషనర్‌కు 2021 డిసెంబరులో లేఖ రాశారు. ఇలాంటి భూములను లీజుకు గాని, అద్దెకు ఇచ్చినప్పుడు పత్రికా ప్రకటన ద్వారా వేలం వేసి ఎవరు ఎక్కువ మొత్తం ఇస్తే వారికి ఇవ్వాలి. కానీ ఇరువర్గాల మధ్య ఏ లావాదేవీలు నడిచాయో గానీ ఎటువంటి ప్రకటన లేకుండా ఏకంగా 11 ఏళ్లకు ఆ సంస్థకు లీజుకు ఇచ్చేశారు. దీనిపై 'ఆంధ్రజ్యోతి' అప్పట్లోనే ఓ కథనం ప్రచురించింది. అప్పటి నుంచి సతీశ్ ఆ స్థలానికి దేవదాయ శాఖకు లీజు మొత్తం కడుతూనే ఉన్నారు.

ఆ భూమి తనదంటూ హైకోర్టులో కేసు

ఎండీ సతీశ్‌కు ఏమైందో ఏమో గత నెలలో హైకోర్టులో దేవదాయ శాఖపై కేసు వేశారు. ఐస్‌క్రీమ్ కంపెనీ నడుపుతున్న భూమి 1.01 ఎకరాలు సర్వే నంబరు 189/2లో ఉందని, దానిని పొరపాటున దేవదాయ శాఖ తమదిగా భావించి ప్రభుత్వ భూమి జాబితా 22-ఏ-1-సిలో చేర్చిందని, వెంటనే అందులో నుంచి తొలగించాలని కోరారు. ఆ భూమి దేవదాయ శాఖది కాదని, అది 1981లో అప్పారావు అనే వ్యక్తి నుంచి కుర్షీద్ బేగమ్ కొనుగోలు చేశారని (సేల్ డీడ్ 5565/1981) పేర్కొన్నారు. ఆమె నుంచి 1986లో వెంకట సుబ్బలక్ష్మి(8/9186), సుబ్బలక్ష్మి నుంచి 2002లో (80/2002) మొవ్వ శేఖర్ కొన్నారని వివరించారు. దానికి జనరల్ పవర్ ఆఫ్ అటార్నీగా బుద్ధరాజు నరసింహవర్మ వ్యవహరిస్తున్నారని, తనకు ఆయన విక్రయించారని, దీనికి సంబంధించి 2010 జూలై 6న 1856 నంబరు డాక్యుమెంట్‌తో లంకెలపాలెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ జరిగిందని హైకోర్టుకు పత్రాలు సమర్పించారు. వాటి ప్రకారం తనను యజమానిగా గుర్తించి, ఆ భూమిని ప్రభుత్వ జాబితా నుంచి తప్పించాలని పిటిషన్ వేశారు.

మధ్యలో ఏమి జరిగింది?

లంకెలపాలెంలోని సర్వే నంబరు 189లో దేవదాయ శాఖకు 10.13 ఎకరాల భూమి ఉన్న మాట వాస్తవం. అందులో ఆక్రమణదారులు కూడా ఉన్నారు. అందులో రోయల్ లైన్ ఐస్‌క్రీమ్ కూడా ఒకటి. ఆ భూమి తమది కాదని తెలిసే మూడేళ్ల క్రితం దేవదాయ శాఖ ఇచ్చిన నోటీసుకు భయపడి లీజుకు దరఖాస్తు చేసి, అడ్డగోలుగా 11 ఏళ్లకు పత్రాలు రాయించుకున్నారు. అయితే ఆ భూమిని సబ్ డివిజన్ చేసి 189/2గా చూపించి, 1.01 ఎకరాలు వేరే వారి పేర్ల మీదకు ఎలా వెళ్లింది? 2010లోనే ఆ భూమిని సతీశ్ కొనుగోలు చేసినట్టయితే, లీజుకు ఎందుకు దరఖాస్తు చేశారు? అనేది అంతు చిక్కడం లేదు. విశాఖ డెయిరీ అక్రమాలపై విచారణకు రానున్న శాసనసభా కమిటీ ఈ భూ వివాదంపై కూడా దృష్టి సారించాలని దేవదాయ శాఖ వర్గాలు కోరుతున్నాయి. విశ్వసనీయ సమాచారం ప్రకారం సతీశ్ వేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసిందని తెలిసింది. దీనికి సంబంధించిన సమాచారం దేవదాయ శాఖ రాలేదని భోగట్టా.

వైభవంగా సుబ్రహ్మణ్య షష్ఠి వేడుకలు



సుబ్రహ్మణ్యషష్ఠి వేడుకలు శనివారం ఉత్తర, దక్షిణ నియోజకవర్గాల్లోని పలు ఆలయాల్లో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరులను దివ్యంగా అలంకరించి కల్యాణోత్సవాన్ని వైభవంగా జరిపించారు. అంతకుముందు ఆలయాల్లో అభిషేకాలు, అర్చనలు, హోమాలు నిర్వహించారు.

-ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్

టెన్త్ విద్యార్థులకు 100 రోజుల ప్రణాళిక

... 5వ పేజీ తరువాయి

విద్యార్థులకు అవసరమైతే అదనపు తరగతులు నిర్వహించాలని ప్రధానోపాధ్యాయులకు ఆదేశాలు వెళ్లాయి. ఆదివారం కూడా తరగతులు నిర్వహించాలని, బాలికల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, పిల్లల చదువుకు సంబంధించి తల్లిదండ్రులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని ఆ ప్రణాళికలో పేర్కొన్నారు. అలాగే ఎస్‌సీఈఆర్‌టీ రూపొందించిన స్టడీ మెటీరియల్‌ను విద్యార్థులకు అందించనున్నారు.

దృఢ సంకల్పం.. ప్రణాళికతో లక్ష్య సాధన

పౌర గ్రంథాలయంలో ఉద్యోగార్థులకు సీపీ డా.శంఖబ్రత బాగ్చి సూచన

సీతంపేట, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఉద్యోగంలో చేరాలన్నది చాలా మంది కల అని, దీనిని సాధించేందుకు పక్కా ప్రణాళిక, దృఢ సంకల్పం ఉండాలని, అప్పుడే అనుకున్నది సాధించవచ్చని నగర పోలీసు కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి సూచించారు. ద్వారకానగర్‌లోని విశాఖ పౌరగ్రంథాలయాన్ని పోలీసు కమిషనర్ శనివారం సందర్శించారు. గ్రంథాలయ సొసైటీ కార్యదర్శి డి.ఎస్.వర్మ ఆయనకు గ్రంథాలయంలో అన్ని విభాగాలను చూపించి, అందిస్తున్న సేవలను, పాఠకులకు కల్పించిన సౌకర్యాలను తెలియజేశారు. గ్రంథాలయ సందర్శనలో భాగంగా కమిషనర్ శంఖబ్రత బాగ్చి విద్యార్థులు, ఉద్యోగార్థులతో కొద్దిసేపు ముచ్చటించారు. తాను చూసిన గ్రంథాలయాల్లో అత్యుత్తమమైనది ఇదేనని సీపీ ప్రశంసించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏదైనా సాధించాలంటే ఆరోగ్యం చాలా ముఖ్యమని హితవు పలికారు. శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండేందుకు స్వీయ శిక్షణతో అన్ని ప్రయత్నాలు చేయాలన్నారు. చదువుకుంటూనే కుటుంబానికి అసరాగా ఉండవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సొసైటీ ప్రతినిధులు టి.ఎస్.ఆర్. ప్రసాద్, డాక్టర్ డి.వి. సూర్యారావు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థినితో ముచ్చటిస్తున్న నగర పోలీసు కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి

సందడిగా స్కూళ్లు

... 5వ పేజీ తరువాయి

వాతావరణం నెలకొంది. తరువాత తరగతుల వారీగా విద్యార్థులు, తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు సమావేశం నిర్వహించి...ఈ విద్యా సంవత్సరంలో ఇప్పటివరకూ నిర్వహించిన ఎఫ్ఎ-1, 2లలో వచ్చిన మార్పులతో కూడిన ప్రోగ్రెస్ కార్డులు అందజేశారు. విద్యార్థులు చదువు, క్రమశిక్షణ గురించి తల్లిదండ్రులకు వివరించారు. ఆ తరువాత విద్యార్థులతో పాటు తల్లిదండ్రులకు ప్రతి పాఠశాలలో భోజనాలు ఏర్పాటుచేశారు. విశాఖ జిల్లాలో మొత్తం 1.4 లక్షల మంది భోజనాలు చేశారు. భోజన అనంతరం పాఠశాల ఆవరణలో అన్ని తరగతుల విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించారు. పలుచోట్ల ప్రజా ప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు. రాష్ట్రంలో ఎక్కువ మంది విద్యార్థులు ఉన్న చంద్రంపాలెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశానికి ఎంపీ ఎం.శ్రీభరత్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హాజరయ్యారు. విద్యార్థులు, తల్లిదండ్రులు కలిసి ఏడు వేల నుంచి ఎనిమిది వేల మంది హాజరవుతారని అంచనా వేయగా...1000కు మించి తల్లిదండ్రులు రాలేదు. దీనిపై ఎమ్మెల్యే గంటా అసంతృప్తి వ్యక్తంచేశారు. గోపాలపట్నం సమీపాన గల నరవ జడ్పీ ఉన్నత పాఠశాల, మాధవధార జీవీఎంసీ ఉన్నత పాఠశాలల్లో జరిగిన సమావేశాలకు కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, డీఈవో ఎస్.ప్రేమ్‌కుమార్ హాజరయ్యారు. గాజువాక, అగనంపూడి జడ్పీ ఉన్నత పాఠశాలల్లో జరిగిన సమావేశాలకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, మల్కాపురం జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో కార్యక్రమానికి విప్ పి.గణబాబు, పెందుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాల సమావేశానికి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు, చినవాల్తేర్‌లోని కేడీపీఎం ఉన్నత పాఠశాలలో కార్యక్రమానికి తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, వీఎంఆర్‌డీఏ చైర్మన్ ప్రణవ్‌గోపాల్ హాజరయ్యారు. అలాగే అక్కయ్యపాలెం ఎన్‌జీవో కాలనీలోని జీవీఎంసీ ఉన్నతపాఠశాలలో జరిగిన సమావేశానికి ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు, డాబాగార్డెన్స్‌లో రమాదేవి భానోజీరావు ప్రాథమికోన్నత పాఠశాలలో సమావేశానికి దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, జ్ఞానాపురంలోని సెక్రెడ్ హార్టు ఉన్నతపాఠశాల కార్యక్రమానికి ఎంపీ ఎం.శ్రీభరత్, ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ వైస్ చైర్మన్ సీతంరాజు సుధాకర్, ఆరిలోవ శ్రీకృష్ణాపురం అంబేడ్కర్ గురుకులంలో జరిగిన సమావేశానికి నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి హాజరయ్యారు.

మౌలిక వసతులపై చర్చ

సమావేశాలు మొక్కుబడిగా నిర్వహించకుండా తల్లిదండ్రులు, విద్యార్థులు, ప్రముఖుల అభిప్రాయాలు చెప్పేందుకు అవకాశం ఇచ్చారు. పాఠశాలల అభివృద్ధి, మౌలిక వసతులు, విద్యాబోధనపై తల్లిదండ్రులు మాట్లాడారు. ప్రభుత్వ బడుల్లో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం తొలిసారి అయినా తమను భాగస్వామ్యులను చేయడం సంతోషంగా ఉందని తల్లిదండ్రులు పేర్కొన్నారు. కాగా మెగా పేరెంట్, టీచర్ సమావేశాలపై పలువురు టీచర్లు సంతోషం వ్యక్తంచేస్తున్నారు. తల్లిదండ్రులు స్వయంగా వచ్చి సమావేశంలో పాల్గొనడం, తమ పిల్లల అభివృద్ధికి ఏం చేస్తే బాగుంటుందో సూచించడం మంచి పరిణామమన్నారు. జిల్లాలో 594 పాఠశాలల్లో కార్యక్రమాలు సంతృప్తిగా జరిగాయని, మెగా పేరెంట్, టీచర్ సమావేశాలు విజయవంతమయ్యాయని పాఠశాల విద్యాశాఖ ఆర్జేడీ విజయభాస్కర్, డీఈవో ప్రేమ్‌కుమార్ తెలిపారు.

టెక్నాలజీతో విప్లవాత్మక మార్పులు

... 5వ పేజీ తరువాయి

హ్యూమన్ బ్రెయిన్ డెవలప్ చేస్తున్నారని, ఇటువంటి ఆవిష్కరణలతో ఊహించని మార్పులు భవిష్యత్తులో చోటుచేసుకుంటాయన్నారు. ప్రపంచవ్యాప్తంగా సంతాన ఉత్పత్తి సామర్థ్యం తగ్గుతోందని, ఇది కొంత ఇబ్బందికర అంశంగా ఆయన పేర్కొన్నారు. అదే సమయంలో ప్రపంచవ్యాప్తంగా వృద్ధుల జనాభా పెరుగుతోందన్నారు. టెక్నాలజీ వల్ల అనేక రంగాల్లో ఊహించని రీతిలో మార్పులు చోటుచేసుకుంటున్నాయని, అద్భుతమైన రీతిలో ఏఐను వినియోగించి అనేక పనులు చేస్తున్నారన్నారు. ఏ దేశానికి, నగరానికి అయినా ఎయిర్‌పోర్టులు ఎంట్రీ పాయింట్ వంటివని, ఎయిర్‌పోర్టు బాగుంటే ఆ దేశం, ఆ నగరం బాగున్నట్టేనన్నారు. పూర్వ విద్యార్థుల సంఘం వ్యవస్థాపక చైర్మన్, జీఎంఆర్ సంస్థల అధినేత గ్రంధి మల్లికార్జునరావు మాట్లాడుతూ స్కిల్ ఇండియా, మేకిన్ ఇండియా నినాదాలతో భారత్ ఎకానమీ జోరుగా వృద్ధి చెందుతోందన్నారు. 2030 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరిస్తుందని స్పష్టంచేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపించేందుకు తపన పడుతున్నారన్నారు. హైదరాబాద్‌లో ఐటీ చంద్రబాబు వల్లే అభివృద్ధి చెందిందని, అంతర్జాతీయంగా గుర్తింపును తీసుకురావడంలో ఆయన పాత్ర మరువలేనిదన్నారు. విశాఖ కూడా అటువంటి మార్పు దిశగా సీఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలో వెళుతుందన్నారు. శతాబ్ది ఉత్సవాల నాటికి ప్రపంచంలోని టాప్ వంద యూనివర్సిటీల్లో ఏయూ చోటు దక్కించుకోవాలని గ్రంధి మల్లికార్జునరావు ఆకాంక్షించారు. గౌరవ అతిథి పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ సుంకరి ఆదినారాయణరావు మాట్లాడుతూ పోలియోతో బాధపడుతున్న వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలన్న సంకల్పంతో ప్రీ పోలియో సర్జికల్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్‌ను ప్రారంభించినట్టు తెలిపారు. అనేక మారుమూల ప్రాంతాలకు వెళ్లి సేవలు అందించినట్టు వివరించారు. తనను వేడుకలకు ఆహ్వానించడం గౌరవంగా భావిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీ ఎం.శ్రీభరత్, ఏయూ పూర్వ విద్యార్థుల సంఘం చైర్మన్ ఇ.శంకరరావు, వీసీ ప్రొఫెసర్ జి.శశిభూషణరావు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ చిరంజీవిరావు, అధిక సంఖ్యలో పూర్వ విద్యార్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

30 దాటాకే... మూడు ముళ్లు

... 5వ పేజీ తరువాయి

పెళ్లి చేసుకోవాలని భావిస్తున్నారు. అప్పుడే ఇండి పెండెంట్‌గా ఉండేందుకు అవకాశం ఉంటుందంటు న్నారు.

ఈ లక్ష్యాలతో..

ఉద్యోగాలు చేస్తున్న కొందరు ఎంతో కొంత ఆస్తిని సంపాదించుకోవాలని, ఆ తరువాత పెళ్లి చేసుకోవాలని భావిస్తున్నారు. అప్పుడే ఇబ్బందులు ఉండవని ఆలో చిస్తున్నారు. ఆలస్యంగా పెళ్లి చేసుకోవడం వల్ల వచ్చే ఇబ్బందులు గురించి అస్సలు ఆలోచించడం లేదు. ఎవరు చెప్పినా దాని గురించి పట్టించుకోవడమే లేదు.

భిన్నమైన పరిస్థితి

విద్యావంతులు, ఉద్యోగ ప్రయత్నాల్లో ఉన్నవాళ్లు, ఇప్పటికే ఉద్యోగాలు చేస్తున్న వారిలో ఇటువంటి ఆలోచన కనిపిస్తోంది. అయితే, చిన్నపాటి ఉద్యోగాలు చేసు కుంటున్న, స్వయం ఉపాధి పొందే పనులు చేసు కుంటున్న వారికి, గ్రామీణ ప్రాంతాల్లోని వారికి భిన్నమైన అనుభవాలు ఎదురవు తున్నాయి. ఏదో ఒక పని చేసుకుంటూ పెళ్లి చేసుకుందామంటే వారికి వివా హాలు కావడం లేదు. ఆస్తి ఉన్నా ఉద్యోగాలు చేయడం లేదన్న ఉద్దేశంతో చాలామంది అమ్మాయిలు వారిని చేసుకునేందుకు ఆసక్తి చూపించడం లేదు. దీంతో లక్షలాది రూపాయలు ఆస్తులు ఉన్నా ఎంతోమంది ఉద్యోగాలు వెతుకులాటలో నగరాలు బాట పడుతున్నారు. గ్రామాల్లో ఉంటూ జీవనోపాధి పొందే వెసులుబాటు ఉన్న వారికి పెళ్లిళ్లు కావడం ప్రస్తుతం ఇబ్బందిగా మారుతోంది.

బరువు, బాధ్యతలను మోయలేమన్న భావన

పెళ్లి పట్ల యువత ఆలోచన భిన్నంగా ఉంటోంది. పెళ్లి చేసుకుంటే చట్రబంధంలో చిక్కుకుపోతామన్న భావన ఎక్కువ మందిలో కనిపిస్తోంది. ముఖ్యంగా పెళ్లి తరు వాత బరువుబాధ్యతలు పెరుగుతాయన్న ఆలో చిస్తున్నారు. ఇటువంటి ఇబ్బందులను డబ్బులతో పరిష్క రించుకోవచ్చని యోచిస్తున్నారు. అందుకే జీవితంలో స్థిర పడిన తరువాత పెళ్లి ఆలోచన చేస్తున్నారు. ఈ మధ్యకాలంలో అటువంటి ఆలోచనతో వస్తున్న వారిని చూశాను. పెళ్లి తరువాత ఫ్యామిలీలో గొడవలు వస్తా యని, ఇతర ఇబ్బందులు ఉంటాయన్న భయాలు కూడా చాలామందిని పెళ్లి విషయంలో ఆలోచనలో పడే స్తున్నాయి. కుటుంబ సభ్యులు ఒత్తిడితోనే 30 తరువాత కూడా పెళ్లి చేసుకుంటున్న వారి సంఖ్య ఎక్కువ. ఇటువంటి వారి వైవాహిక జీవితంలో కొన్నాళ్లకే ఇబ్బందులు కూడా వస్తున్నాయి. పెళ్లి తరువాత చూస్తున్న గొడవలు, ఇతర ఇబ్బందులు, ఈ మధ్య కాలంలో పెరుగుతున్న విడాకులు వంటివి కూడా చాలామంది పెళ్లి అనే ఆలోచనకు దూరంగా జరిగేలా చేస్తున్నాయి.

-డాక్టర్ జోస్యుల పూజిత, మానసిక నిపుణులు

ఘనంగా సమ్మేళనం

... 5వ పేజీ తరువాయి

అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ మాట్లాడుతూ ఈ యూనివర్సిటీలో చదివిన ఎంతోమంది కీలక స్థానాలను అధిరోహించడం గొప్ప విషయమన్నారు. మరో అతిథి ఐటీ, విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ ఆంధ్ర యూనివర్సిటీ అంతర్జాతీయ స్థాయి విద్యాసంస్థగా మార్పు చెందాలని ఆకాంక్షించారు. ఆంధ్ర యూనివర్సిటీకి సంబంధించి కొద్దిరోజుల్లోనే కీలక ప్రకటన వెలువడుతుందని మంత్రి వెల్లడించారు. ఏయూను ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతామన్నారు. పూర్వ విద్యార్థులతో వర్సిటీ అభివృద్ధికి సంబంధించి అడ్వయిజరీ బోర్డు ఏర్పాటుచేస్తామని, దానిపై జీఎంఆర్‌తో చర్చిస్తామన్నారు. జీఎంఆర్ సంస్థల అధినేత, పూర్వ విద్యార్థుల సంఘం వ్యవస్థాపక చైర్మన్ గ్రంధి మల్లికార్జునరావు మాట్లాడుతూ రానున్న ఐదేళ్లలో 100 బిలియన్ ఎకానమీ నగరంగా విశాఖ అభివృద్ధి చెందుతుందన్నారు. భోగాపురం ఎయిర్‌పోర్టు పనులు ఇప్పటికే 60 శాతం పూర్తిచేశామన్నారు. 2026 డిసెంబరు నాటికి సిద్ధం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, అంతకంటే ముందే పూర్తిచేస్తామన్నారు. ఏయూ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ జి.శశిభూషణరావు మాట్లాడుతూ వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచి 2026 ఏప్రిల్ వరకు శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీ ఎం.శ్రీభరత్, ఎల్అండ్‌టీ చైర్మన్ సుబ్రహ్మణ్యన్ కుమారుడు సూరజ్ సుబ్రహ్మణ్యన్, పూర్వ విద్యార్థుల సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ కుమార్‌రాజా, ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, బండారు సత్యనారాయణమూర్తి, పెనుమత్స విష్ణుకుమార్‌రాజు,సుందరపు విజయ్‌కుమార్, ఎమ్మెల్సీ చిరంజీవిరావు, వర్సిటీ రెక్టార్ ప్రొఫెసర్ ఎన్.కిశోర్‌బాబు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఇ.ఎన్.ధనుంజయరావు, మాజీ వీసీలు బీల సత్యనారాయణ, జీఎస్ఎన్ రాజు, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు మధ్యాహ్నం 3.30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. సుమారు రెండు గంటలపాటు వివిధ విభాగాల విద్యార్థులు స్కిట్‌లు, డ్యాన్సులను ప్రదర్శించారు. విదేశాలకు చెందిన విద్యార్థులు పలు ప్రదర్శనలు ఇచ్చారు.

☛ సంక్షిప్తంగా..

పైపులైన్‌కు మరమ్మతు



మరమ్మతు చేస్తున్న పంపులైన్

వెంకోజీపాలెం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : గ్రేటర్ విశాఖ పరిధిలోని 15వ వార్డు ప్రధాన రహదారిలో ఉన్న ప్రధాన పైపులైన్ లీక్ అయి మంచినీరు వృథాగా పోతోందని ఇటీవల 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన కథనానికి యూసీడీ ఏఈ రెహ్మాన్ స్పందించారు. పైప్ లైన్ లీక్‌ను శుక్రవారం అర్ధరాత్రి బాగుచేశారు.నిత్యం వాహనాలతో రద్దీగా ఈ మార్గం ఉండటంతో రాత్రి పూట దీనిని బాగుచేయడం జరిగిందని ఏఈ పేర్కొన్నారు. దీంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.

కేంద్ర కారాగారం డిప్యూటీ సూపరింటెండెంట్‌గా సాయిప్రవీణ్

ఆరిలోవ, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : విశాఖ కేంద్ర కారాగారానికి డిప్యూటీ సూపరింటెండెంట్-1గా సాయిప్రవీణ్- నియమితులైనట్టు డిప్యూటీ సూపరింటెండెంట్-2 జవహర్‌బాబు శనివారం తెలిపారు. ఇప్పటి వరకూ సాయిప్రవీణ్ నెల్లూరు కారాగారం జైలు సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహించారు.

మంత్రి లోకేష్‌ను కలిసిన వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్‌గోపాల్



మంత్రి లోకేష్‌తో వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్

సిరిపురం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : నగర పర్యటనలో భాగంగా విశాఖ విమానాశ్రయానికి వచ్చిన రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రవీణ్‌గోపాల్ స్వాగతం పలికారు. పెన్నులతో కూడిన పుష్పగుచ్ఛం, పుస్తకాలు అందజేసి స్వాగతం చెప్పారు.

గెడ్డలో డెబ్రిస్ తొలగింపు



డెబ్రిస్ తొలగిస్తున్న దృశ్యం

ఆరిలోవ, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : తోటగరువు ప్రధాన గెడ్డలో పేరుకుపోయిన వ్యర్థాలను శనివారం జీవీఎంసీ పారిశుధ్య సిబ్బంది తొలగించారు. దీంతో గెడ్డలో మురుగునీరు ప్రవాహానికి అడ్డు తొలగింది. ఇన్నాళ్లు డ్రెబిస్ పేరుకుపోవడంతో ఈ ప్రాంతంలో దుర్వాసన వెలువడేది.

సినిమా గైడ్

● **పుష్ప-2 :** జగదాంబ, శారద, రమాదేవి, శ్రీవెంకటేశ్వర, వెంకటేశ్వర, శ్రీకన్య, సంగం, శరత్, మెలోడి, శరత్, కిన్నెర, కామేశ్వరి, శ్రీరామ, గోకుల్, శ్రీలక్ష్మీనరసింహ-1,2 (104 ఏరియా), ఊర్వశి (కంచరపాలెం), శ్రీనరసింహ, నరసింహ, సుకన్య, సౌజన్య, మౌర్య (గోపాలపట్నం), శ్రీకన్య కాంప్లెక్స్, మోహిని, లక్ష్మి (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), సీతారామయ్య (పరవాడ), నటరాజ్-1,2 (పెందుర్తి), శ్రీరాములమ్మ, గణేష్, తాతా (తగరపువలస)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 50, టమాటా 42, వంకాయలు(తెలుపు) 32, వంకాయలు (నలుపు) 38, బెండకాయలు 22, పచ్చిమిర్చి 28, కాకరకాయలు 36, బీరకాయలు 42, ఆనపకాయ 18, కాలీఫ్లవర్ 26, క్యాబేజి 28, క్యారెట్ 70 దొండకాయలు 30, బంగాళ దుంపలు 37, అరటికాయ (పె)6, మునక్కాడలు (కిలో) 90, అల్లం (పాతది) 58, బరబాటి 28, ముల్లంగి 26, నిమ్మకాయలు (కిలో) 65, గోరుచిక్కుడు 32 దోస కాయలు 24, వెల్లుల్లి (పెద్దవి) 290, కొబ్బరికాయ (పెద్దది) 25, బీన్స్ (పెన్సిల్) 52, పొటల్స్ 48, కీరదోస 32, కాప్సికమ్ 48, పొట్లకాయ (పెద్దది) 28, చేమదుంపలు 42, చిలగడదుంపలు 32, కంద 58, దేముడు చిక్కుడు 60, కొండఉసిరి 50, కరివేపాకు (కిలో) 60, కొత్తిమీర (పెద్ద కట్ట) 35, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 4, పాల కూర (కట్ట) 4, తోటకూర (కట్ట) 4, మామిడికాయలు 100, బూడిద గుమ్మడికాయ 30, కర్రపెండలం 28, మామిడి అల్లం 64, బొప్పాయి 40, జామకాయలు (కిలో) 45.

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)	
విశాఖపట్నం	610
విజయనగరం	614
శ్రీకాకుళం	614

చికెన్ ధరలు	
బ్యాగ్	
రైతు ధర	90
ఫారం ధర	110
విత్ స్కిన్	190
స్కిన్‌లెస్	200

ప్రతి విద్యార్థికి ఉన్నత లక్ష్యం, సత్ప్రవర్తన అవసరం

- విద్యార్థులకు సీపీ శంఖబ్రత బాగ్చి సూచన
- శ్రీకృష్ణాపురం గురుకుల పాఠశాలలో ఘనంగా తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న సీపీ శంఖబ్రత బాగ్చి



ముగ్గుల పోటీలో పాల్గొన్న విద్యార్థుల తల్లులు

ఆరిలోవ, డిసెంబరు7 (ఆంధ్రజ్యోతి) : ప్రతి విద్యార్థి మంచి ఆలోచనలు, పెద్ద లక్ష్యాలతో ముందడుగు వేయాలని పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చి అన్నారు. ఆ లక్ష్యాలు సాధించిన నాడు తల్లిదండ్రులు, చదువు చెప్పిన ఉపాధ్యాయులు, విద్య నేర్పిన పాఠశాలకు పేరు ప్రఖ్యాతులు తెచ్చిన వారు అవుతారని పేర్కొన్నారు. శనివారం శ్రీకృష్ణాపురంలోని అంబేడ్కర్ గురుకులం పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఈ పాఠశాల కార్పొరేట్ స్కూలును తలపిస్తోందని ప్రశంసించారు. ఇక్కడ విద్య అభ్యసించిన ఎందరో ఉన్నత స్థానంలో ఉండడం గొప్ప విషయమన్నారు. ఇక్కడ 5వ తరగతి నుంచి 12వ తరగతి వరకు చదివిన చిట్టుమూరి తేజకు అమెరికాలో మెడిసిన్ చదివే అవకాశం లభించినట్టు విని చాలా సంతోషం కలిగిందన్నారు. దీని వెనుక ఆ విద్యార్థి, ఉపాధ్యాయుల కృషి ఎంత ఉంటుందో అర్థం చేసుకోవచ్చన్నారు. ప్రయత్నిస్తే ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలు అధిరోహిస్తాడన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు చెడు అలవాట్లకు బానిస కావద్దన్నారు.

ఈ సందర్భంగా పలు అంశాల్లో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన తల్లిదండ్రులకు సీపీ బహుమతి ప్రదానం చేశారు. విద్యార్థుల తల్లులు వేసిన రంగవల్లులు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ ఆత్మీయ సమావేశంలో నేపథ్యంలో స్కూలు ప్రాంగణం పండగ వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో ఏసీపీ అన్నెపు నరసింహమూర్తి, ఆరిలోవ సీఐ హెచ్.మల్లేశ్వరరావు, పాఠశాల ప్రిన్సిపాల్ రత్నవల్లి, వైఎస్ ప్రిన్సిపాల్ ఇ.కె.రమేశ్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో 'ఆత్మీయ' పండగ

- తోటగరువులో జూనియర్ కళాశాల ఏర్పాటుకు ఎమ్మెల్యే వెలగపూడి హామీ
- ఆద్యంతం ఆహ్లాదంగా సాగిన సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెలగపూడి

ఆరిలోవ, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : తోటగరువులో జూనియర్ కళాశాల ఏర్పాటు చేసే బాధ్యతతనదని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు హామీ ఇచ్చారు.శనివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో మెగా తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల ఆత్మీయసమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈరోజు పాఠశాల ఆవరణ చూస్తుంటే ముచ్చట వేస్తోందన్నారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థి, ఉపాధ్యాయుడు, తల్లిదండ్రులు, పాఠశాలల మధ్య చక్కని అవినీభావ సంబంధం ఏర్పడుతుందన్నారు. ఇది సమాజహితానికి ఎంతో దోహదపడుతుందన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని సత్ప్రవర్తనతో మెలగుతూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. అందరికీ విద్య అందించే క్రమంలో ప్రభుత్వం ఎన్నో అవకాశాలు కల్పిస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలన్నారు. స్కూలుఅభివృద్ధికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. కార్యక్రమంలో పదో వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి, రాజశేఖర్, టీడీపీ నేతలు కార్యదర్శి ఒమ్మి సన్యాసిరావు, ధర్మారావు, సురేష్, మజ్జి రమణి, హెచ్‌ఎం దుర్గాభవానీ తదితరులు పాల్గొన్నారు.

అలాగే పెదగదిలి మండల ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల ఆత్మీయసమావేశాన్నినిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

కోలాహలంగా 'ఆత్మీయ సమావేశాలు'



రంగవల్లులు వేస్తున్న విద్యార్థుల తల్లులు

వెంకోజీపాలెం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : గ్రేటర్ విశాఖ 15వ వార్డులోని జీవీఎంసీ ప్రాథమిక పాఠశాలలో శనివారం వైభవంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చిన్నారుల తల్లిదండ్రులు, స్కూలు కమిటీ, ఎస్ఎల్ఎఫ్ సభ్యురాలు పాల్గొని తమ తమ సూచనలు, సలహాలు ఇచ్చారు. ఇందులో భాగంగా పాత వెంకోజీపాలెంలోని జీవీఎంసీ ప్రాథమిక పాఠశాలలో చిన్నారుల తల్లులకు ముగ్గుల పోటీలు, తండ్రులకు టగ్ ఆఫ్ వార్ వంటి ఆటల పోటీలను నిర్వహించారు. స్కూలు సిబ్బంది వారితో మరింత మమేకమయ్యారు. పోటీల్లో గెలిచిన వారికి బహుమతులను అందజేశారు. ప్రతి రోజు అక్షయపాత్ర వారు చిన్నారులకు అందజేసే భోజనంతో పాటు ఈ సమావేశానికి హాజరైన తల్లిదండ్రులకు కూడా భోజనాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ సీహెచ్ జ్యోతి, ఇతర ఉపాధ్యాయులు, టీడీపీ 15వ వార్డు అధ్యక్షుడు బుగత సత్యనారాయణ, గవర కార్పొరేషన్ డైరెక్టర్ మళ్ల రవికుమార్, శ్రీసీతారామ సేవా సంఘం అధ్యక్షులు ఆడారి పరదేశినాయుడు, మాజీ అధ్యక్షులు మళ్ల పోలిరాజు, మళ్ల వెంకట్, శరగడం సుధాకర్, వరలక్ష్మి, సోని తదితరులు పాల్గొన్నారు.

16వ వార్డులో..

జీవీఎంసీ 16వ వార్డులోని ఇసుకతోట జీవీఎంసీ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పలువురు కమిటీ సభ్యులు పాల్గొని పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఇటువంటి కార్యక్రమాల వల్ల తల్లిదండ్రులకు పాఠశాల నిర్వహణపై అవగాహన కలుగుతుందని టీడీపీ 16వ వార్డు అధ్యక్షుడు నారు గోపి అన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మొల్లి శంకర్, ముగడ వాసు, పల్లా ఉమారాణి, పల్లా బాబు, మొల్లి శోభ, జి.అప్పన్న, నూకరాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు. అలాగే హెచ్‌బీ కాలనీలోని సీఎంఆర్-జీవీఎంసీ ప్రాథమిక పాఠశాలలోనూ ఈ సమావేశాన్ని నిర్వహించారు.



టగ్ ఆఫ్ వార్ పోటీ నిర్వహిస్తున్న దృశ్యం

భక్తిశ్రద్ధలతో సుబ్రహ్మణ్య షష్టి



వెంకోజీపాలెంలో భక్తుల పూజలు



అన్నసమారాధన చేస్తున్న దృశ్యం

వెంకోజీపాలెం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : సుబ్రహ్మణ్య స్వామి షష్టి నేపథ్యంలో శనివారం ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. కొత్త వెంకోజీపాలెంలోని శ్రీగౌరీ జ్ఞానలింగేశ్వరాలయంలో వేంచేసి ఉన్న శివలింగం, నాగదేవత సహిత సుబ్రహ్మణ్య స్వామికితెల్లవారుజాము 2.30 గంటల నుంచి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఆలయ అర్చకులు అరవెల్లి సూర్యప్రకాష్‌శర్మ, సుబ్రహ్మణ్యశాస్త్రి, బాల భాస్కరశర్మలు భక్తుల గోత్రనామాలతో అభిషేకాలు చేశారు. భక్తులు పాలు, పెరుగు, పంచదార, తేనే, పండ్ల రసాలు వంటి పంచామృతాలతో స్వామి వారికి స్వయంగా అభిషేకాలు చేశారు. మధ్యాహ్నం గ్రామ సేవా సంఘం మాజీ అధ్యక్షుడు మద్దాల వీరవెంకట అప్పారావు ఆధ్వర్యంలో భక్తులకు, అయ్యప్ప మాలధారులకు మహాఅన్నదానకార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే రామకృష్ణబాబు తనయుడు వెలగపూడి ప్రతాప్‌రుద్ర పాల్గొని భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఆలయ ఈవో బండారు ప్రసాద్, రాంబాబు, రామాంజనేయులు, గ్రామ సేవా సంఘం అధ్యక్షుడు పీల కనకరాజు, పీల నాగేశ్వరరావు, ఎస్.నరసింహారెడ్డి, ఎర్రాజీ రెడ్డి, ఇతర గ్రామస్థులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఆరిలోవలో..

ఆరిలోవ : జీవీఎంసీ 9, 10, 11, 12, 13 వార్డుల్లో గల పలు ఆలయాల్లో శనివారం సుబ్రహ్మణ్య షష్టి పూజలు వైభవంగా నిర్వహించారు. పదో వార్డులో గల ఆదర్శనగర్ ప్రధాన కూడలిలో గల సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో వేద మంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం నిర్వహించిన అన్న ప్రసాద వితరణలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, కార్పొరేటర్ పాల్గొన్నారు. చినగదిలి నార్త్ షిర్డీ సాయిబాబా ఆలయ ప్రాంగణం, ఆదర్శనగర్‌లోని సాయిబాబా ఆలయం ఆవరణలో వెలసిన సుబ్రహ్మణ్య స్వామికి ప్రత్యేక పూజలు చేశారు.

విశాఖను ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దుదాం

- ప్రముఖ సంగీత దర్శకుడు, స్వచ్ఛ విశాఖ అంబాసిడర్ ఆర్పీ పట్నాయక్





నగరవాసులతో ప్రతిజ్ఞ చేస్తున్న ఆర్పీ పట్నాయక్, పక్కన జీవీఎంసీ ఏడీసీలు రమణమూర్తి, సోమన్నారాయణ

రామ్‌నగర్/ వెంకోజీపాలెం, డిసెంబరు7 (ఆంధ్రజ్యోతి) విశాఖను ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దాలని, 2025, జనవరి 1 నుంచి విశాఖ నగరంలో సింగిల్ యూజర్ ప్లాస్టిక్ వస్తువుల నిషేధానికిసహకరిస్తూ, ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగిస్తామంటూ స్వచ్ఛందంగా ప్రజలు ముందుకు రావాలని ప్రముఖ సినీ సంగీత దర్శకుడు, స్వచ్ఛ విశాఖ అంబాసిడర్ ఆర్పీ పట్నాయక్ ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం ఆయన జీవీఎంసీ ఆధ్వర్యంలో ఆర్కే బీచ్ వేదికగా మత్స్యదర్శిని సమీపంలో జీవీఎంసీ అదనపు కమిషనర్లు డీవీ రమణమూర్తి, ఆర్ సోమన్నారాయణ, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేశ్‌కుమార్‌లతో కలిసి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల నిషేధంపై అవగాహన కల్పించారు.ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆర్పీ పట్నాయక్ మాట్లాడుతూ విశాఖ ప్రకృతి ప్రసాదించిన పర్యావరణహిత పరిశుభ్రతతో కూడిన పచ్చని నగరమని, ఈ నగరాన్ని ప్లాస్టిక్ రహిత విశాఖ నగరంగా తీర్చిదిద్దుకునే బాధ్యత విశాఖ ప్రజలపై ఉందన్నారు. రోజురోజుకూ కొండగుట్టల్లా పెరిగిపోతున్న ప్లాస్టిక్ వస్తువులు ప్రజల ఆరోగ్యానికి, మూగ, జల జీవాలకు హాని కలిగిస్తూ ఈ నగరాన్ని కలుషితం చేస్తూ పర్యావరణాన్ని నాశనం చేస్తున్నాయన్నారు. ఈ సందర్భంగా ఆర్కే బీచ్ సముద్ర తీర ప్రాంతంలో జీవీఎంసీ అదికారులు, ఉద్యోగులు, ప్రజలతో కలిసి వ్యర్థాలను ఏరి శుభ్రపరిచారు. కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

నయనానందకరం.. నాట్య విన్యాసం



కళాకారుల నృత్యాభినయం

మద్దిలపాలెం, డిసెంబరు7 (ఆంధ్రజ్యోతి) : సంప్రదాయ నాట్య విన్యాసాలు నయనమనోహరంగా సాగాయి. కూచిపూడి, భరతనాట్య భంగిమలు ఆకట్టుకున్నాయి. పిఠాపురంకాలనీ కళాభారతి ఆడిటోరియంలో శనివారం నిర్వహించిన నాట్యం నాట్య కళాక్షేత్ర మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ 24వ వార్షికోత్సవ కార్యక్రమంలో కళాకారిణులు తమ నృత్య ప్రదర్శనలతో అలరించారు. అకాడమీ వ్యవస్థాపకురాలు కె.మాధవి, వెంకట్ శిష్య బృందం ఆదితాళంలో శ్లోకం, గణేశస్తుతితో నాట్యం ప్రారంభించారు. సింధుభైరవి రాగంలో అన్నమయ్య కృతి, ఆదితాళంలో త్యాగరాయ కృతి, పూర్వీ కళ్యాణి రాగంలో పురందరదాస కృతి చూడముచ్చటగా సాగాయి. అలరిపు, థిల్లానా, థిల్లానా, తోడేయమంగళం నృత్యరీతులు రసహృదయాలను మీటాయి. చంద్రరావు గాత్రం, చైతన్య మృదంగం, సత్య విశాల్ వయోలిన్, కుమార్‌బాబు వేణువుపై చక్కటి సంగీత సహకారాన్ని అందించి నృత్య కచేరిని రక్తి కట్టించారు. నాట్యాచార్య కె.వెంకట్ నట్టువాంగ నిర్వహణ ప్రదర్శన ఆద్యంతం ఆకట్టుకుంది. ఈ సందర్భంగా అకాడమీలో 2023-24 విద్యా సంవత్సరానికి అగ్రశ్రేణిలో నిలిచిన కూచిపూడి, భరతనాట్యం కళాకారిణులకు సత్కరించారు. తెలుగు ఇండియన్ ఐడల్ పోటీల్లో రన్నరప్‌గా నిలిచిన జీవీశ్రీ కీర్తికి గాన గంధర్వ పురస్కారాన్ని అందించారు. సీతాశ్రీనివాస్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. కార్యక్రమంలో వెంపటి చినసత్యం కూచిపూడి కళాక్షేత్ర ప్రిన్సిపాల్ హరిరామమూర్తి, విక్రమ్‌కుమార్ గౌడ్, కన్నం వెంకటరమణరావు, ఉమ్మిడి మహేష్, బాబు తదితరులు పాల్గొన్నారు.

పద్మావతి అమ్మవారికి విశాఖ నుంచి పుష్పాలు



తిరుచానూరు అమ్మవారికి పంపించిన వివిధ రకాల పుష్పాలు

ఎంవీపీ కాలనీ, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి పుష్పయాగానికి నగరం నుంచి పలు రకాల పుష్పాలు పంపించారు. శనివారం అమ్మవారి ఆలయంలో ఘనంగా పుష్పయాగం నిర్వహించారు. ఈ సందర్భంగా విశాఖ నుంచి పూలను పంపించాలని తిరుమల తిరుపతి దేవస్థానం ఇక్కడి కార్తీక దీపోత్సవ కమిటీకి లేఖ రాసింది. ఈ మేరకు కమిటీ కలువ, తామర, చామంతి, గులాబీ, మల్లె తదితర పుష్పాలను సేకరించి శుక్రవారం ఎంవీపీ కాలనీలోని టీటీడీ కల్యాణమండపంలో పుష్ప సంకల్పం నిర్వహించిన అనంతరం ఈ పూలను పంపించారు. తిరుచానూరు ఆలయంలో నిర్వహించిన పుష్పయాగంలో విశాఖ నుంచి పంపించిన పూలను వినియోగించారని దీపోత్సవ కమిటీ ప్రతినిధులు గ్రంధి రాజేష్, హిమాంశుప్రసాద్ తెలిపారు.

ఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ చేయండి

ఆత్మీయ సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రుల వినతి



కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ మంగవేణి తదితరులు

ఎంవీపీ కాలనీ, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : ఎంవీపీ కాలనీ పరిసర ప్రాంతాల్లో ఉన్నత పాఠశాల లేకపోవడం వల్ల పిల్లలకు ఆరో తరగతి నుంచి బడికి పంపడానికి చాలా ఇబ్బంది పడాల్సి వస్తోందని, ప్రాథమిక పాఠశాలను అప్‌గ్రేడ్ చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు. 18 వార్డు పరిధి ఎంవీపీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం తల్లిదండ్రులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటరు గొలగాని మంగవేణి పోలారావు విచ్చేశారు. తల్లిదండ్రుల వినతిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న తల్లులకు ముగ్గుల పోటీ నిర్వహించారు.విద్యార్థులు, తల్లిదండ్రులకు మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్, స్కూలు కమిటీ చైర్మన్ జరీనా బేగం పాల్గొన్నారు. పంతొమ్మిదో వార్డు పరిధిలోని ప్రభుత్వ మత్స్యకార పాఠశాలలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఫిషరీష్ శాఖ సంయుక్త సంచాలకులు లక్ష్మణరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. వార్డు కార్పొరేటరు కొల్లి నూకరత్నం, ఫిషరీస్ శాఖ సహాయ సంచాలకులు విజయ్‌కృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సత్యవాణి, స్కూలు చైర్మన్ పేర్ల భాస్కరరావు, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ లలిత తదితరులు ప్రసంగించారు. చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

శివాజీపాలెం స్కూలులో సందడేసందడి



పేరెంట్స్ సమావేశంలో మాట్లాడుతున్న బొట్టా వెంటకరమణ

మద్దిలపాలెం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థుల భవిష్యత్ కోసం కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని టీడీపీ విశాఖ పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు బొట్టా వెంకటరమణ పేర్కొన్నారు. శివాజీపాలెంలోని జీవీఎంసీ ప్రాథమిక పాఠశాలలో శనివారం నిర్వహించిన పిల్లల బంగారు భవిష్యత్ కోసం...బడి వైపు ఒక అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొని పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. పలువురు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఒమ్మి అప్పారావు, డొక్కరి శ్రీను, హెచ్‌ఎం దుర్గకుమారి, తదితరులు పాల్గొన్నారు.

నగదు చూపి.. బియ్యం బొక్కేస్తున్నారు

- ఇదీ 22వ వార్డులో రేషన్ పంపిణీ విధానం
- రేషనే కావాలని మొత్తుకుంటున్నా మాట వినతి సిబ్బంది



శివాజీపాలెంలో రేషన్ వాహనం కోసం ఎదురు చూపులు

మద్దిలపాలెం, డిసెంబరు7 : జీవీఎంసీ 22వ వార్డులో రేషన్ బియ్యం అందక మహిళలు ఇబ్బందులకు గురవుతున్నారు. రేషన్ వాహనాలు ఎప్పుడొస్తాయో తెలియక గంటల తరబడి ఎదురుచూపులు చూస్తున్నారు. రేషన్ వాహనాలు మాత్రం సమయపాలన లేకుండా చడీచప్పుడూ లేకుండా వచ్చి ఇరవై ముప్పై మందికి బియ్యం పంపిణీ చేసి వెళ్లిపోతున్నారు. ఈ వార్డులో సుమారు 2600 తెలుపు రేషన్ కార్డుదారులు ఉన్నారు. ప్రతీ నెల మూడు రేషన్ వాహనాల ద్వారా రేషన్ పంపిణీ చేస్తున్నారు. పీతలవానిపాలెం, మంగాపురంకాలనీ, శివాజీపాలెం, బలరాంనగర్ ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 5 నుంచి రాత్రి 9 గంటల వరకు లబ్దిదారులకు రేషన్ పంపిణీ చేస్తున్నారు. అయితే రేషన్ వాహనదారులు పూటకు రెండు లేక మూడు బస్తాలు బియ్యం మాత్రం తీసుకొచ్చి ఇరవై ముప్పై మందికి పంపిణీ చేసి బియ్యం లేవని వెళ్లిపోతున్నారు. ఆపై వచ్చిన వారికి బియ్యం బదులు కిలో బియ్యానికి రూ.13 నగదు అందించి రేషన్ ఇచ్చినట్టు బయోమెట్రిక్ వేయించుకుంటున్నారని మహిళలు ఆరోపిస్తున్నారు.

బియ్యం కావాలని మహిళలు పట్టు..

ఈ వార్డులో చాలా మంది లబ్ధిదారులు కూలి పనులు చేసుకునే వారే. ప్రస్తుతం మార్కెట్‌లో బియ్యం ధరలు మండిపోవడంతో రేషన్ బియ్యం తీసుకోవడానికి ఆసక్తి చూపుతున్నారు. దీంతో రేషన్ వాహనదారులకు నగదు వద్దు బియ్యం కావాలని పట్టుపడ్డడంతో గత నాలుగు రోజుల నుంచి ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఒక్కో వాహనానికి 800 నుంచి 900 రేషన్‌కార్డులు ఉంటే రోజుకు కేవలం ఇరవై ముప్పయ్ మందికి మాత్రమే రేషన్ పంపిణీ చేస్తున్నారు. వాహనదారులను నిలదీస్తూ బియ్యం లేవని బుకాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజూ మాదిరే శనివారం కూడా మహిళలు రేషన్ వాహనాల కోసం గంటల తరబడి వేచిచూశారు. ఎంత సమయానికి రాకపోయేసరికి విసిగిపోయిన కార్డుదారులు టీడీపీ విశాఖ పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు బొట్టా వెంకటరమణ వద్ద తమ గోడు వెళ్లబోసుకున్నారు. రేషన్ బియ్యం ఇవ్వకుండా వాహనదారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన చెందారు. దీంతో ఆయన రేషన్ డిపో డీలర్లకు ఫోన్ చేసి బియ్యం ఎందుకు సరఫరా చేయడం లేదని ప్రశ్నించారు. వార్డులో ప్రతీ కార్డుదారుడికి బియ్యం పంపిణీ చేయాలని, నగదు ఆశ చూపి బియ్యం ఎగ్గొడితే ఎమ్మెల్యే రామకృష్ణబాబు దృష్టికి తీసుకుని వెళ్లి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నేడు ఆరిలోవ పోలీస్ స్టేషన్ నూతన భవనం ప్రారంభం



విద్యుత్ కాంతుల ధగధగలతో భవనం

ఆరిలోవ, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : ఆరిలోవలో నిర్మించిన నూతన భవనంలో పోలీసుస్టేషన్ ప్రారంభానికి సకల ఏర్పాట్లు పూర్తయ్యాయి.ఈ నూతన భవనాన్ని రాష్ట్ర హోం మంత్రి అనిత ఆదివారం ఉదయం 11 గంటలకు ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో డీజీపీ సీహెచ్ ద్వారకా తిరుమలరావు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా నూతన పోలీసుస్టేషన్ భవనాన్ని రంగురంగుల విద్యుద్దీపాలతో అలంకరించారు.

ఐటీఐ అభ్యర్థులకు అప్రంటీస్ మేళా రేపు

కంచరపాలెం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ఐటీఐ కోర్సు పూర్తిచేసిన అభ్యర్థులకు ఈ నెల 9న అప్రంటీస్ మేళా నిర్వహించనున్నట్టు ఐటీఐల రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ ఆర్.వి. రమణ, ప్రిన్సిపాల్ జె.శ్రీకాంత్ తెలిపారు. ప్రధాన మంత్రి నేషనల్ అప్రంటీస్ మేళాను కంచరపాలెం ప్రభుత్వ పాత ఐటీఐ వేదికగా చేపడుతున్నట్టు తెలిపారు. కోరమండల్ ఇంటర్నేషనల్ కంపెనీతో పాటు మరో 6 ప్రముఖ సంస్థలు పాల్గొని అభ్యర్థులను ఎంపికచేస్తాయన్నారు. ఐటీఐ అన్ని ట్రేడుల్లో ఉత్తీర్ణులైన వారు ఉదయం 9 గంటలకు ధ్రువపత్రాలతో హాజరుకావాలని వారు సూచించారు.

22న బనారస్ ఎక్స్‌ప్రెస్ రద్దు

విశాఖపట్నం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): రాంచి డివిజన్ పవర్ బ్లాక్ పనుల నేపథ్యంలో ఈ నెల 22న విశాఖ-బనారస్ ఎక్స్‌ప్రెస్ (18311), తిరుగు ప్రయాణంలోని బనారస్-విశాఖ ఎక్స్‌ప్రెస్ రైలును (18312) ఈ నెల 23న రద్దు చేశామని సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు.

విశాఖ, దూసి సెక్షన్‌లో డీఆర్ఎం తనిఖీలు

విశాఖపట్నం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): విశాఖ, దూసి సెక్షన్‌లో డీఆర్ఎం మనోజ్‌కుమార్ సాహూ పర్యటించి తనిఖీలు చేశారు. విజయనగరం, సిగడాం స్టేషన్ల మధ్య గల ఇంటర్ లాక్డ్ గేట్ వర్కింగ్ పనితీరు పరిశీలించి గేట్ వద్ద పాటించాల్సిన భద్రత నిబంధనలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. అక్కడ నుంచి పొందూరు స్టేషన్‌కు చేరుకుని అక్కడ జరుగుతున్న ప్రయాణికుల మౌలిక సదుపాయాల అభివృద్ధి నిర్మాణ పనులను పరిశీలించారు. అలాగే స్టేషన్ యార్డులోని ఓవర్ హెడ్ ఎక్విప్‌మెంట్, పాయింట్లు, క్రాసింగ్, ట్రాక్ సర్క్యూట్ వంటి నిర్వహణ, పనితీరును తనిఖీ చేశారు. ట్రాక్‌లు, రిలే రూమ్, బ్యాటరీకి సంబంధించిన భద్రతా అంశాలను పరిశీలించారు. స్టేషన్ మాస్టర్‌తో భద్రతా నియమాలపై సమీక్షించారు. వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

'దేవదాయ ఉద్యోగులు డ్రెస్ కోడ్ పాటించాలి'



కనకమహాలక్ష్మి ఆలయంలో కమిషనర్‌కు వివరాలు తెలియజేస్తున్న అధికారులు

జగదాంబ కూడలి, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): కనకమహాలక్ష్మి దేవాలయంలో పనిచేసే సిబ్బంది డ్రెస్ కోడ్ తప్పనిసరిగా పాటించేలా చూడాలని ఈవో కె.శోభారాణిని దేవదాయశాఖ రాష్ట్ర కమిషనర్ సత్యనారాయణ ఆదేశించారు. శనివారం ఆయన కనకమహాలక్ష్మి ఆలయాన్ని సందర్శించి అక్కడి పరిస్థితిని సమీక్షించారు. అన్ని దేవాలయాలకు ట్రస్ట్ బోర్డు ఏర్పాటుపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని కమిషనర్ వెల్లడించారు. ఆలయాల్లో పరిశుభ్రత, భద్రతకు ప్రాధాన్యమిస్తున్నట్టు తెలిపారు. అర్చకులకు అన్ని సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. దేవాలయాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

సైనిక పతాక నిధికి విరాళాలివ్వండి: కలెక్టర్



విరాళాన్ని ఇస్తున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్

మహారాణిపేట, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): కలెక్టరేట్‌లో సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ శనివారం ప్రారంభించారు. ఆయన తన తొలి విరాళాన్ని అందజేస్తూ ప్రజలు, విద్యాసంస్థలు, వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు విరాళాలివ్వాలని కోరారు. జేసీ కె.మయూర్ అశోక్, వీఎంఆర్‌డీఏ కమిషనర్ కె.ఎస్.విశ్వనాథన్‌లు విరాళాలిచ్చారు. ఎయిర్ వెటరన్ అసోసియేషన్ రూ.23 వేల చెక్కును అందజేసింది. వృద్ధ మాజీ సైనికుడు టి.కె. కృష్ణారావు దంపతులను సన్మానించారు. సైనిక సంక్షేమాధికారి జి.సత్యానందం, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉత్తమ భవిష్యత్తు ఇద్దాం: కలెక్టర్



మాధవధారలో మాట్లాడుతున్న కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్



మధురానగర్ పాఠశాలలో తల్లిదండ్రులకు ఆట పోటీ

మాధవధార/ సీతమ్మధార/అక్కయ్యపాలెం/దొండపర్తి/డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాలు పండగ వాతావరణంలో జరిగాయి. పాఠశాలల ప్రాంగణాలను సుందరంగా అలంకరించారు. సహపంక్తి భోజనాలు చేశారు. తల్లిదండ్రుల నుంచి సలహాలు, సూచనలు తీసుకున్నారు. తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు, టగ్ ఆఫ్ వార్ పెట్టి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలిచ్చారు. మాధవధార జీవీఎంసీ ఉన్నత పాఠశాలకు కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ హాజరయ్యారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం అంతా ఒక్కటవ్వడానికి ఇది సరైన వేదికగా అభివర్ణించారు. మెరుగైన విద్యా ప్రమాణాల కోసం తల్లిదండ్రులను భాగస్వాములను చేయాలన్నదే ఈ కార్యక్రమం ఉద్దేశమన్నారు. ఎంపీ శ్రీభరత్, జిల్లా విద్యాశాఖాధికారి ప్రేమ్‌కుమార్, జిల్లా వైద్యాధికారి జగదీష్, కార్పొరేటర్లు, రాజకీయ నాయకులు హాజరయ్యారు. బర్మాక్యాంప్ ఏఎస్సార్ నగర్, దొండపర్తి, ఎన్‌జీజీజీఓస్ కాలనీ, సీతమ్మధార పి అండ్ టి కాలనీ, నక్కవానిపాలెం, మద్దిలపాలెం సీతంపేట మధురానగర్, రాజేంద్రనగర్ జీవీఎంసీ పాఠశాలల్లో ఉత్సాహంగా కార్యక్రమాలు నిర్వహించారు .అన్నిచోట్ల ఉత్సాహపూరిత వాతావరణంలో కార్యక్రమాలు జరిగాయి.

పాఠశాలను అప్‌గ్రేడ్ చేయిస్తా: వంశీకృష్ణ



మన బడి బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ తదితరులు

డాబాగార్డెన్స్/జగదాంబ కూడలి, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): చదువే జీవితానికి పునాది అని దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే సీహెచ్.వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. జీవీఎంసీ 31వ వార్డు రమాదేవి భానోజీరావు ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులు, తల్లిదండ్రులతో మాట్లాడారు. ఒకటి నుంచి 8 వరకు ఉన్న పాఠశాలను వచ్చే ఏడాదిలోగా వర్గోన్నతి చేయిస్తానన్నారు. విద్యార్థుల ప్రగతి నివేదికలను, మనబడి పుస్తకాలను పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయుడు హనుమంతు ప్రభాకర్ అధ్యక్షత వహించగా కార్పొరేటర్ బిపిన్ తదితరులు పాల్గొన్నారు.తల్లిదండ్రులు పిల్లల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ సూచించారు. క్వీన్‌మేరీ బాలికోన్నత పాఠశాలలో మాట్లాడుతూ విద్యార్థుల వద్ద కుటుంబ సమస్యలను ప్రస్తావించవద్దన్నారు. పాఠశాలలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. కార్పొరేటర్ సాదిక్, రెండుచోట్ల పెద్దసంఖ్యలో తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల పర్యవేక్షణ అవసరం



ఎన్‌జీజీవోస్ కాలనీలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు

అక్కయ్యపాలెం/కంచరపాలెం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి):తమ పిల్లలు ఏమి చేస్తున్నారో పర్యవేక్షించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు సూచించారు. సమయం కేటాయించి వారితో స్నేహపూర్వకంగా మెలగాలన్నారు. సమాజం పట్ల బాధ్యతను తెలియజేయాలన్నారు. ఉపాధ్యాయులు నైతిక విలువలతో కూడిన విద్యనందించాలని కోరారు. గ్రేటర్ 26వ వార్డు ఎన్‌జీజీఓస్ కాలనీ, కప్పరాడ జీవీఎంసీ ఉన్నత పాఠశాలల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాల్లో ఆయన ప్రసంగించి పలు సూచనలు చేశారు. ధర్మానగర్, తిక్కవానిపాలెం, కంచరపాలెం, మర్రిపాలెం, జ్యోతినగర్ తదితర పాఠశాలల్లో సమావేశాలు నిర్వహించారు. కార్పొరేటర్ ముక్కా శ్రావణి, డిప్యూటీ కలెక్టరు సత్య శ్రీసుధ, ఎంఈవో దివాకర్, హెచ్ఎంలు లక్ష్మీ సరస, విజయమాలిని, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు పంపిణీ చేశారు.

లయన్స్ కేన్సర్ ఆసుపత్రికి రూ.1,06,232 విరాళం



చెక్కు అందుకుంటున్న ఆసుపత్రి ప్రతినిధులు

సీతమ్మధార, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): సీతమ్మధారలో గల లయన్స్ కేన్సర్, జనరల్ ఆసుపత్రి అభివృద్ధికి ఏయూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ విశ్రాంత ఉపాధ్యాయుల సంక్షేమ సంఘం రూ.1,06,232 విరాళం అందజేసింది. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కె.సుబ్బారెడ్డి, ప్రొఫెసర్ కె.వి. రావు, ప్రొఫెసర్ ఎ.ఆర్.కె., ప్రొఫెసర్ డి.భారతి, కేన్సర్ ఆసుపత్రి మేనేజింగ్ ట్రస్టీ ప్రొఫెసర్ వి.ఉమామహేశ్వరరావులు పాల్గొన్నారు.

కూలిన విద్యుత్ స్తంభం

దొండపర్తి, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ 27వ వార్డు డైమండ్ పార్కు సమీపంలో శనివారం సాయంత్రం విద్యుత్ స్తంభం కూలిపోయింది. ఈ ఘటనలో ఎవరికి ఎటువంటి పెద్ద ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. స్తంభం ఒక్కసారిగా కూలిపోవడంతో పార్కులో ఉన్న సందర్శకులు ఆందోళనకు గురయ్యారు. ఓ మహిళా వాకర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. తుప్పు పట్టడంతో విద్యుత్ స్తంభం కూలిపోయినట్లు పార్కు సందర్శకులు తెలిపారు.

దేవదాయ భూమికే ఎసరు!

... 5వ పేజీ తరువాయి

చాలా అనుకూలమైన ప్రాంతమని, ఆ భూమి తమకు కావాలని, దీర్ఘకాలిక లీజుకు ఇవ్వాలని సతీశ్ నాటి అసిస్టెంట్ కమిషనర్‌కు 2021 డిసెంబరులో లేఖ రాశారు. ఇలాంటి భూములను లీజుకు గాని, అద్దెకు ఇచ్చినప్పుడు పత్రికా ప్రకటన ద్వారా వేలం వేసి ఎవరు ఎక్కువ మొత్తం ఇస్తే వారికి ఇవ్వాలి. కానీ ఇరువర్గాల మధ్య ఏ లావాదేవీలు నడిచాయో గానీ ఎటువంటి ప్రకటన లేకుండా ఏకంగా 11 ఏళ్లకు ఆ సంస్థకు లీజుకు ఇచ్చేశారు. దీనిపై 'ఆంధ్రజ్యోతి' అప్పట్లోనే ఓ కథనం ప్రచురించింది. అప్పటి నుంచి సతీశ్ ఆ స్థలానికి దేవదాయ శాఖకు లీజు మొత్తం కడుతూనే ఉన్నారు.

ఆ భూమి తనదంటూ హైకోర్టులో కేసు

ఎండీ సతీశ్‌కు ఏమైందో ఏమో గత నెలలో హైకోర్టులో దేవదాయ శాఖపై కేసు వేశారు. ఐస్‌క్రీమ్ కంపెనీ నడుపుతున్న భూమి 1.01 ఎకరాలు సర్వే నంబరు 189/2లో ఉందని, దానిని పొరపాటున దేవదాయ శాఖ తమదిగా భావించి ప్రభుత్వ భూమి జాబితా 22-ఏ-1-సిలో చేర్చిందని, వెంటనే అందులో నుంచి తొలగించాలని కోరారు. ఆ భూమి దేవదాయ శాఖది కాదని, అది 1981లో అప్పారావు అనే వ్యక్తి నుంచి కుర్షీద్ బేగమ్ కొనుగోలు చేశారని (సేల్ డీడ్ 5565/1981) పేర్కొన్నారు. ఆమె నుంచి 1986లో వెంకట సుబ్బలక్ష్మి(8/9186), సుబ్బలక్ష్మి నుంచి 2002లో (80/2002) మొవ్వ శేఖర్ కొన్నారని వివరించారు. దానికి జనరల్ పవర్ ఆఫ్ అటార్నీగా బుద్ధరాజు నరసింహవర్మ వ్యవహరిస్తున్నారని, తనకు ఆయన విక్రయించారని, దీనికి సంబంధించి 2010 జూలై 6న 1856 నంబరు డాక్యుమెంట్‌తో లంకెలపాలెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ జరిగిందని హైకోర్టుకు పత్రాలు సమర్పించారు. వాటి ప్రకారం తనను యజమానిగా గుర్తించి, ఆ భూమిని ప్రభుత్వ జాబితా నుంచి తప్పించాలని పిటిషన్ వేశారు.

మధ్యలో ఏమి జరిగింది?

లంకెలపాలెంలోని సర్వే నంబరు 189లో దేవదాయ శాఖకు 10.13 ఎకరాల భూమి ఉన్న మాట వాస్తవం. అందులో ఆక్రమణదారులు కూడా ఉన్నారు. అందులో రోయల్ లైన్ ఐస్‌క్రీమ్ కూడా ఒకటి. ఆ భూమి తమది కాదని తెలిసే మూడేళ్ల క్రితం దేవదాయ శాఖ ఇచ్చిన నోటీసుకు భయపడి లీజుకు దరఖాస్తు చేసి, అడ్డగోలుగా 11 ఏళ్లకు పత్రాలు రాయించుకున్నారు. అయితే ఆ భూమిని సబ్ డివిజన్ చేసి 189/2గా చూపించి, 1.01 ఎకరాలు వేరే వారి పేర్ల మీదకు ఎలా వెళ్లింది? 2010లోనే ఆ భూమిని సతీశ్ కొనుగోలు చేసినట్టయితే, లీజుకు ఎందుకు దరఖాస్తు చేశారు? అనేది అంతు చిక్కడం లేదు. విశాఖ డెయిరీ అక్రమాలపై విచారణకు రానున్న శాసనసభా కమిటీ ఈ భూ వివాదంపై కూడా దృష్టి సారించాలని దేవదాయ శాఖ వర్గాలు కోరుతున్నాయి. విశ్వసనీయ సమాచారం ప్రకారం సతీశ్ వేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసిందని తెలిసింది. దీనికి సంబంధించిన సమాచారం దేవదాయ శాఖ రాలేదని భోగట్టా.

వైభవంగా సుబ్రహ్మణ్య షష్ఠి వేడుకలు



సుబ్రహ్మణ్యషష్ఠి వేడుకలు శనివారం ఉత్తర, దక్షిణ నియోజకవర్గాల్లోని పలు ఆలయాల్లో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరులను దివ్యంగా అలంకరించి కల్యాణోత్సవాన్ని వైభవంగా జరిపించారు. అంతకుముందు ఆలయాల్లో అభిషేకాలు, అర్చనలు, హోమాలు నిర్వహించారు.

-ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్

టెన్త్ విద్యార్థులకు 100 రోజుల ప్రణాళిక

... 5వ పేజీ తరువాయి

విద్యార్థులకు అవసరమైతే అదనపు తరగతులు నిర్వహించాలని ప్రధానోపాధ్యాయులకు ఆదేశాలు వెళ్లాయి. ఆదివారం కూడా తరగతులు నిర్వహించాలని, బాలికల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, పిల్లల చదువుకు సంబంధించి తల్లిదండ్రులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని ఆ ప్రణాళికలో పేర్కొన్నారు. అలాగే ఎస్‌సీఈఆర్‌టీ రూపొందించిన స్టడీ మెటీరియల్‌ను విద్యార్థులకు అందించనున్నారు.

సందడిగా స్కూళ్లు

... 5వ పేజీ తరువాయి

వాతావరణం నెలకొంది. తరువాత తరగతుల వారీగా విద్యార్థులు, తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు సమావేశం నిర్వహించి..ఈ విద్యా సంవత్సరంలో ఇప్పటివరకూ నిర్వహించిన ఎఫ్ఏ-1, 2లలో వచ్చిన మార్పులతో కూడిన ప్రోగ్రెస్ కార్డులు అందజేశారు. విద్యార్థులు చదువు, క్రమశిక్షణ గురించి తల్లిదండ్రులకు వివరించారు. ఆ తరువాత విద్యార్థులతో పాటు తల్లిదండ్రులకు ప్రతి పాఠశాలలో భోజనాలు ఏర్పాటుచేశారు. విశాఖ జిల్లాలో మొత్తం 1.4 లక్షల మంది భోజనాలు చేశారు. భోజన అనంతరం పాఠశాల ఆవరణలో అన్ని తరగతుల విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించారు. పలుచోట్ల ప్రజా ప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు. రాష్ట్రంలో ఎక్కువ మంది విద్యార్థులు ఉన్న చంద్రంపాలెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశానికి ఎంపీ ఎం.శ్రీభరత్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హాజరయ్యారు. విద్యార్థులు, తల్లిదండ్రులు కలిసి ఏడు వేల నుంచి ఎనిమిది వేల మంది హాజరవుతారని అంచనా వేయగా...1000కు మించి తల్లిదండ్రులు రాలేదు. దీనిపై ఎమ్మెల్యే గంటా అసంతృప్తి వ్యక్తంచేశారు. గోపాలపట్నం సమీపాన గల నరవ జడ్పీ ఉన్నత పాఠశాల, మాధవధార జీవీఎంసీ ఉన్నత పాఠశాలల్లో జరిగిన సమావేశాలకు కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, డీఈవో ఎన్.ప్రేమ్ కుమార్ హాజరయ్యారు. గాజువాక, అగనంపూడి జడ్పీ ఉన్నత పాఠశాలల్లో జరిగిన సమావేశాలకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, మల్కాపురం జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో కార్యక్రమానికి విప్ పి.గణబాబు, పెందుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాల సమావేశానికి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు, చినవాల్తేర్‌లోని కేడీపీఎం ఉన్నత పాఠశాలలో కార్యక్రమానికి తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ప్రణవ్‌గోపాల్ హాజరయ్యారు. అలాగే అక్కయ్యపాలెం ఎన్‌జీవో కాలనీలోని జీవీఎంసీ ఉన్నతపాఠశాలలో జరిగిన సమావేశానికి ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు, డాబాగార్డెన్స్‌లో రమాదేవి భానోజీరావు ప్రాథమికోన్నత పాఠశాలలో సమావేశానికి దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, జ్ఞానాపురంలోని సెక్రెడ్ హార్ట్ ఉన్నతపాఠశాల కార్యక్రమానికి ఎంపీ ఎం.శ్రీభరత్, ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ వైస్ ఛైర్మన్ సీతంరాజు సుధాకర్, ఆరిలోవ శ్రీకృష్ణాపురం అంబేడ్కర్ గురుకులంలో జరిగిన సమావేశానికి నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి హాజరయ్యారు.

మౌలిక వసతులపై చర్చ

సమావేశాలు మొక్కుబడిగా నిర్వహించకుండా తల్లిదండ్రులు, విద్యార్థులు, ప్రముఖుల అభిప్రాయాలు చెప్పేందుకు అవకాశం ఇచ్చారు. పాఠశాలల అభివృద్ధి, మౌలిక వసతులు, విద్యాబోధనపై తల్లిదండ్రులు మాట్లాడారు. ప్రభుత్వ బడుల్లో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం తొలిసారి అయినా తమను భాగస్వామ్యులను చేయడం సంతోషంగా ఉందని తల్లిదండ్రులు పేర్కొన్నారు. కాగా మెగా పేరెంట్, టీచర్ సమావేశాలపై పలువురు టీచర్లు సంతోషం వ్యక్తంచేస్తున్నారు. తల్లిదండ్రులు స్వయంగా వచ్చి సమావేశంలో పాల్గొనడం, తమ పిల్లల అభివృద్ధికి ఏం చేస్తే బాగుంటుందో సూచించడం మంచి పరిణామమన్నారు. జిల్లాలో 594 పాఠశాలల్లో కార్యక్రమాలు సంతృప్తిగా జరిగాయని, మెగా పేరెంట్, టీచర్ సమావేశాలు విజయవంతమయ్యాయని పాఠశాల విద్యాశాఖ ఆర్జేడీ విజయభాస్కర్, డీఈవో ప్రేమ్‌కుమార్ తెలిపారు.

టెక్నాలజీతో విప్లవాత్మక మార్పులు

... 5వ పేజీ తరువాయి

హ్యూమన్ బ్రెయిన్ డెవలప్ చేస్తున్నారని, ఇటువంటి ఆవిష్కరణలతో ఊహించని మార్పులు భవిష్యత్తులో చోటుచేసుకుంటాయన్నారు. ప్రపంచవ్యాప్తంగా సంతాన ఉత్పత్తి సామర్థ్యం తగ్గుతోందని, ఇది కొంత ఇబ్బందికర అంశంగా ఆయన పేర్కొన్నారు. అదే సమయంలో ప్రపంచవ్యాప్తంగా వృద్ధుల జనాభా పెరుగుతోందన్నారు. టెక్నాలజీ వల్ల అనేక రంగాల్లో ఊహించని రీతిలో మార్పులు చోటుచేసుకుంటున్నాయని, అద్భుతమైన రీతిలో ఏఐను వినియోగించి అనేక పనులు చేస్తున్నారన్నారు. ఏ దేశానికి, నగరానికి అయినా ఎయిర్‌పోర్టులు ఎంట్రీ పాయింట్ వంటివని, ఎయిర్‌పోర్టు బాగుంటే ఆ దేశం, ఆ నగరం బాగున్నట్టేనన్నారు. పూర్వ విద్యార్థుల సంఘం వ్యవస్థాపక ఛైర్మన్, జీఎంఆర్ సంస్థల అధినేత గ్రంధి మల్లికార్జునరావు మాట్లాడుతూ స్కిల్ ఇండియా, మేకిన్ ఇండియా నినాదాలతో భారత్ ఎకానమీ జోరుగా వృద్ధి చెందుతోందన్నారు. 2030 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరిస్తుందని స్పష్టంచేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపించేందుకు తపన పడుతున్నారన్నారు. హైదరాబాద్‌లో ఐటీ చంద్రబాబు వల్లే అభివృద్ధి చెందిందని, అంతర్జాతీయంగా గుర్తింపును తీసుకురావడంలో ఆయన పాత్ర మరువలేని దన్నారు. విశాఖ కూడా అటువంటి మార్పు దిశగా సీఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలో వెళుతుందన్నారు. శతాబ్ది ఉత్సవాల నాటికి ప్రపంచంలోని టాప్ వంద యూనివర్సిటీల్లో ఏయూ చోటు దక్కించుకోవాలని గ్రంధి మల్లికార్జునరావు ఆకాంక్షించారు. గౌరవ అతిథి పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ సుంకరి ఆదినారాయణరావు మాట్లాడుతూ పోలియోతో బాధపడుతున్న వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలన్న సంకల్పంతో ప్రీ పోలియో సర్జికల్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్‌ను ప్రారంభించినట్టు తెలిపారు. అనేక మారుమూల ప్రాంతాలకు వెళ్లి సేవలు అందించినట్టు వివరించారు. తనను వేడుకలకు ఆహ్వానించడం గౌరవంగా భావిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీ ఎం.శ్రీభరత్, ఏయూ పూర్వ విద్యార్థుల సంఘం ఛైర్మన్ ఇ.శంకరరావు, వీసీ ప్రొఫెసర్ జి.శశిభూషణరావు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ చిరంజీవిరావు, అధిక సంఖ్యలో పూర్వ విద్యార్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

30 దాటాకే... మూడు ముళ్లు

... 5వ పేజీ తరువాయి

పెళ్లి చేసుకోవాలని భావిస్తున్నారు. అప్పుడే ఇండి పెండెంట్‌గా ఉండేందుకు అవకాశం ఉంటుందంటు న్నారు.

ఈ లక్ష్యాలతో..

ఉద్యోగాలు చేస్తున్న కొందరు ఎంతో కొంత ఆస్తిని సంపాదించుకోవాలని, ఆ తరువాత పెళ్లి చేసుకోవాలని భావిస్తున్నారు. అప్పుడే ఇబ్బందులు ఉండవని ఆలో చిస్తున్నారు. ఆలస్యంగా పెళ్లి చేసుకోవడం వల్ల వచ్చే ఇబ్బందులు గురించి అస్సలు ఆలోచించడం లేదు. ఎవరు చెప్పినా దాని గురించి పట్టించుకోవడమే లేదు.

భిన్నమైన పరిస్థితి

విద్యావంతులు, ఉద్యోగ ప్రయత్నాల్లో ఉన్నవాళ్లు, ఇప్పటికే ఉద్యోగాలు చేస్తున్న వారిలో ఇటువంటి ఆలోచన కనిపిస్తోంది. అయితే, చిన్నపాటి ఉద్యోగాలు చేసు కుంటున్న, స్వయం ఉపాధి పొందే పనులు చేసు కుంటున్న వారికి, గ్రామీణ ప్రాంతాల్లోని వారికి భిన్నమైన అనుభవాలు ఎదురవు తున్నాయి. ఏదో ఒక పని చేసుకుంటూ పెళ్లి చేసుకుందామంటే వారికి వివా హాలు కావడం లేదు. ఆస్తి ఉన్నా ఉద్యోగాలు చేయడం లేదన్న ఉద్దేశంతో చాలామంది అమ్మాయిలు వారిని చేసుకునేందుకు ఆసక్తి చూపించడం లేదు. దీంతో లక్షలాది రూపాయలు ఆస్తులు ఉన్నా ఎంతోమంది ఉద్యోగాలు వెతుకులాటలో నగరాలు బాట పడుతున్నారు. గ్రామాల్లో ఉంటూ జీవనోపాధి పొందే వెసులుబాటు ఉన్న వారికి పెళ్లిళ్లు కావడం ప్రస్తుతం ఇబ్బందిగా మారుతోంది.

బరువు, బాధ్యతలను మోయలేమన్న భావన

పెళ్లి పట్ల యువత ఆలోచన భిన్నంగా ఉంటోంది. పెళ్లి చేసుకుంటే చక్రబంధంలో చిక్కుకుపోతామన్న భావన ఎక్కువ మందిలో కనిపిస్తోంది. ముఖ్యంగా పెళ్లి తరు వాత బరువుబాధ్యతలు పెరుగుతాయన్న ఆలో చిస్తున్నారు. ఇటువంటి ఇబ్బందులను డబ్బులతో పరిష్క రించుకోవచ్చని యోచిస్తున్నారు. అందుకే జీవితంలో స్థిర పడిన తరువాత పెళ్లి ఆలోచన చేస్తున్నారు. ఈ మధ్యకాలంలో అటువంటి ఆలోచనతో వస్తున్న వారిని చూశాను. పెళ్లి తరువాత ఫ్యామిలీలో గొడవలు వస్తా యని, ఇతర ఇబ్బందులు ఉంటాయన్న భయాలు కూడా చాలామందిని పెళ్లి విషయంలో ఆలోచనలో పడే స్తున్నాయి. కుటుంబ సభ్యులు ఒత్తిడితోనే 30 తరువాత కూడా పెళ్లి చేసుకుంటున్న వారి సంఖ్య ఎక్కువ. ఇటువంటి వారి వైవాహిక జీవితంలో కొన్నాళ్లకే ఇబ్బందులు కూడా వస్తున్నాయి. పెళ్లి తరువాత చూస్తున్న గొడవలు, ఇతర ఇబ్బందులు, ఈ మధ్య కాలంలో పెరుగుతున్న విడాకులు వంటివి కూడా చాలామంది పెళ్లి అనే ఆలోచనకు దూరంగా జరిగేలా చేస్తున్నాయి.

-డాక్టర్ జోస్యుల పూజిత, మానసిక నిపుణులు

అప్పన్నను దర్శించుకున్న దేవదాయ శాఖ కమిషనర్

సింహాచలం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : వరాహలక్ష్మీనృసింహస్వామిని దేవదాయ శాఖ రాష్ట్ర కమిషనర్ ఎస్. సత్యనారాయణ శనివా రం దర్శించుకున్నారు. ఆయనకు దేవస్థానం ఈఓ త్రినాథరావు ఆలయ మర్యాదలతో ఆహ్వానం పలికారు. కప్ప స్తంభాన్ని ఆలింగనం చేసుకున్న కమిషనర్ గోత్రనామాలతో అంతరాలయంలో అర్చకులు పూజలు చేసి శేషవస్త్రాన్ని పర్యవేట్టంగా చుట్టారు. గోదాదేవి దర్శ నం తరువాత పండితులు వేదాశీర్వచనాలీయగా, ఈఓ శాలువతో సత్కరించి స్వామివారి ఫొటోను, ప్రసాదాలను అందజేశారు.

వెండి వాకిలి విరాళం

సింహాచలం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : వరాహలక్ష్మీనృసింహస్వామి సన్నిధిలో ఉన్న గోదాదేవి అమ్మవారి ఆలయ ప్రధాన ద్వారానికి వెండి తాపడాన్ని నగరానికి చెందిన తిరుమల స్టీల్ ఎంటర్‌ప్రైజెస్ అధినేత గ్రంధి రామ్‌జీ దంపతులు విరాళంగా అందజేశారు. సుమారు 28 కిలోల బరువు ఉన్న రజితాన్ని ఆలయ వెండి వాకిలి ద్వారానికి తాపడంగా మలిచి తీసుకువచ్చి దేవస్థానం ఈఓ వేంద్ర త్రినాథరావుకు శనివారం అందజేశారు. దాత కుటుంబానికి అధికారులు అంతరాలయంలో స్వామివారి దర్శనం కలిపించి, వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈఈ శ్రీనివాసరాజు, దేవదాయ శాఖ జ్యూవెలరీ వెరిఫికేషన్ అధికారి పల్లమ రాజు, దేవస్థానం గోల్డ్‌స్మిత్ సాంబమూర్తి, ఏఈఓ ఆనందకుమార్, తదితరులు పాల్గొన్నారు.

దృఢ సంకల్పం.. ప్రణాళికతో లక్ష్య సాధన

పౌర గ్రంథాలయంలో ఉద్యోగార్థులకు సీపీ డా.శంఖబ్రత బాగ్చి సూచన



విద్యార్థినితో ముచ్చటిస్తున్న నగర పోలీసు కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి

సీతంపేట, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఉద్యోగంలో చేరాలన్నది చాలా మంది కల అని, దీనిని సాధించేందుకు పక్కా ప్రణాళిక, దృఢ సంకల్పం ఉండాలని, అప్పుడే అనుకున్నది సాధించవచ్చని నగర పోలీసు కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి సూచించారు. ద్వారకానగర్‌లోని విశాఖ పౌరగ్రంథాలయాన్ని పోలీసు కమిషనర్ శనివారం సందర్శించారు. గ్రంథాలయ సొసైటీ కార్యదర్శి డి.ఎస్.వర్మ ఆయనకు గ్రంథాలయంలో అన్ని విభాగాలను చూపించి, అందిస్తున్న సేవలను, పాఠకులకు కల్పించిన సౌకర్యాలను తెలియజేశారు. గ్రంథాలయ సందర్శనలో భాగంగా కమిషనర్ శంఖబ్రత బాగ్చి విద్యార్థులు, ఉద్యోగార్థులతో కొద్దిసేపు ముచ్చటించారు. తాను చూసిన గ్రంథాలయాల్లో అత్యుత్తమమైనది ఇదేనని సీపీ ప్రశంసించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏదైనా సాధించాలంటే ఆరోగ్యం చాలా ముఖ్యమని హితవు పలికారు. శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండేందుకు స్వీయ శిక్షణతో అన్ని ప్రయత్నాలు చేయాలన్నారు. చదువుకుంటూనే కుటుంబానికి అసరాగా ఉండవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సొసైటీ ప్రతినిధులు టి.ఎస్.ఆర్. ప్రసాద్, డాక్టర్ డి.వి. సూర్యారావు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా సమ్మేళనం

... 5వ పేజీ తరువాయి

అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ మాట్లాడుతూ ఈ యూనివర్సిటీలో చదివిన ఎంతోమంది కీలక స్థానాలను అధిరోహించడం గొప్ప విషయమన్నారు. మరో అతిథి ఐటీ, విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ ఆంధ్ర యూనివర్సిటీ అంతర్జాతీయ స్థాయి విద్యాసంస్థగా మార్పు చెందాలని ఆకాంక్షించారు. ఆంధ్ర యూనివర్సిటీకి సంబంధించి కొద్దిరోజుల్లోనే కీలక ప్రకటన వెలువడుతుందని మంత్రి వెల్లడించారు. ఏయూను ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతామన్నారు. పూర్వ విద్యార్థులతో వర్సిటీ అభివృద్ధికి సంబంధించి అడ్వయిజరీ బోర్డు ఏర్పాటుచేస్తామని, దానిపై జీఎంఆర్‌తో చర్చిస్తామన్నారు. జీఎంఆర్ సంస్థల అధినేత, పూర్వ విద్యార్థుల సంఘం వ్యవస్థాపక ఛైర్మన్ గ్రంధి మల్లికార్జునరావు మాట్లాడుతూ రానున్న ఐదేళ్లలో 100 బిలియన్ ఎకానమీ నగరంగా విశాఖ అభివృద్ధి చెందుతుందన్నారు. భోగాపురం ఎయిర్‌పోర్టు పనులు ఇప్పటికే 60 శాతం పూర్తిచేశామన్నారు. 2026 డిసెంబరు నాటికి సిద్ధం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, అంతకంటే ముందే పూర్తిచేస్తామన్నారు. ఏయూ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ జి.శశిభూషణరావు మాట్లాడుతూ వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచి 2026 ఏప్రిల్ వరకు శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీ ఎం.శ్రీభరత్, ఎల్‌అండ్‌టీ ఛైర్మన్ సుబ్రహ్మణ్యన్ కుమారుడు సూరజ్ సుబ్రహ్మణ్యన్, పూర్వ విద్యార్థుల సంఘం వైస్ ఛైర్మన్ డాక్టర్ కుమార్‌రాజా, ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, బండారు సత్యనారాయణమూర్తి, పెనుమత్స విష్ణుకుమార్‌రాజు,సుందరపు విజయ్‌కుమార్, ఎమ్మెల్సీ చిరంజీవిరావు, వర్సిటీ రెక్టార్ ప్రొఫెసర్ ఎన్.కిశోర్‌బాబు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఇ.ఎన్.ధనుంజయరావు, మాజీ వీసీలు బీల సత్యనారాయణ, జీఎస్ఎన్ రాజు, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు మధ్యాహ్నం 3.30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. సుమారు రెండు గంటలపాటు వివిధ విభాగాల విద్యార్థులు స్కిట్‌లు, డ్యాన్సులను ప్రదర్శించారు. విదేశాలకు చెందిన విద్యార్థులు పలు ప్రదర్శనలు ఇచ్చారు.

అంబేడ్కర్ విగ్రహావిష్కరణ

అగనంపూడి, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీడీపీ ఎస్సీ సెల్ నేత డొక్కా రమేశ్ ఆర్థిక సాయంతో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు శనివారం ఆవిష్కరించారు. అనంతరం రమేశ్‌ను అభినందించారు. కార్పొరేటర్ వరలక్ష్మి, వార్డు టీడీపీ అధ్యక్షుడు కర్రి దొరేంద్ర, కూటమి నేతలు గంతకోరు అప్పారావు, బి. సత్యనారాయణ, అట్టా శ్రీనివాసరావు, వడ్డాది శ్రీను, చందురమేశ్, పట్టా పైడిరత్నం, కనకభవానీ, సింగిడి సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

రెండు పూరిళ్లు దగ్ధం

అక్కిరెడ్డిపాలెం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) :నాతయ్యపాలెంలో శుక్రవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో రెండు పూరిళ్లు దగ్ధమయ్యాయి. శివారు కాలనీలో బంగారు రాము, బంగారు దుర్గారావులు రెండు గదుల తాటాకుల ఇంటిలో నివసిస్తున్నారు. అర్ధరాత్రి ఇంటిలో ఒక్కసారిగా మంటలు రావడంతో రెండు కుటుంబాల వారు బయటకు పరుగులు తీశారు. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. ఇంటిలోని వివిధ వస్తువులు అగ్నికి ఆహుతయ్యాయి. శనివారం వార్డు కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి నిత్యావసరాలను అందచేశారు.

'కార్మికులను ఇబ్బంది పెడితే సహించం'

ఉక్కుటౌన్ షిప్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): కాంట్రాక్టు కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదని ఏఐటీయూసీ కాంట్రాక్టు కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి మంత్రి రవి అన్నారు. కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్లాంట్‌లో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి నెల 7లోపు జీతాలు చెల్లించాలని, స్కిల్డ్ కార్మికులకు ఉక్కు ఆస్పత్రిలో వైద్య సదుపాయం కల్పించాలని, ప్రధాన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఫుల్ అండ్ ఫైనల్‌ను పాత పద్ధతిలో చెల్లించాలని డిమాండ్ చేశారు. రాజబాబు, సీహెచ్.నాగరాజు, పల్లామంగరాజు పాల్గొన్నారు.

11 దేవుళ్ల విగ్రహాలు ప్రతిష్ఠ

మల్కాపురం,డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : మల్కాపురం రెడ్డివీధిలో మూడు రోజులుగా జరుగుతున్న 11 ఆలయాల పునఃప్రారంభోత్సవంలో భాగంగా శనివారం విగ్రహాల ప్రతిష్ఠ ఘనంగా చేపట్టారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ గణబాబు, గాజువాక మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆలయ కమిటీ సభ్యులు వారికి ఘనంగా స్వాగతం పలికి, శాలువాలతో సన్మానం చేశారు. అనంతరం అర్చకులు గణపతి, గాయత్రి, సీతారాములు, శివుడు, వెంకటేశ్వరస్వామి, సాయిబాబా, సంతోషి మాత, సుబ్రహ్మణ్య స్వామి, ఆంజనేయ స్వామి, లక్ష్మీదేవీ, అయ్యప్ప విగ్రహాలను ప్రతిష్ఠించారు.

రోడ్డు ప్రమాదంతో రాకపోకలకు ఆటంకం

అక్కిరెడ్డిపాలెం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): షీలానగర్-డాక్‌యార్డు రహదారిలో శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎవరికీ గాయాలు కాకపోయినా వాహనాల రాకపోకలకు కొంత అంతరాయం ఏర్పడింది. నగరం నుంచి గాజువాక వైపు వస్తున్న కారును అదే దిశలో వస్తున్న లారీ వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. కారు కొంత దెబ్బతినడంతో రహదారిపై నిలిచిపోయింది. ట్రాఫిక్ పోలీసులు రాకపోకలను క్రమబద్ధీకరించారు.

సినిమా గైడ్

● **పుష్ప-2 :** జగదాంబ, శారద, రమాదేవి, శ్రీవెంకటేశ్వర, వెంకటేశ్వర, శ్రీకన్య, సంగం, శరత్, మెలోడి, శరత్, కిన్నెర, కామేశ్వరి, శ్రీరామ, గోకుల్, శ్రీలక్ష్మీనరసింహ-1,2 (104 ఏరియా), ఊర్వశి (కంచరపాలెం), శ్రీనరసింహ, నరసింహ, సుకన్య, సౌజన్య, మౌర్య (గోపాలపట్నం), శ్రీకన్య కాంప్లెక్స్ మోహిని, లక్ష్మి(గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), సీతారామయ్య (పరవాడ), నటరాజ్-1,2 (పెందుర్తి), శ్రీరాములమ్మ, గణేష్, తాతా (తగరపువలస)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 50, టమాటా 42, వంకాయలు (తెలుపు)32, వంకాయలు (నలుపు) 38, బెండకాయలు 22, పచ్చిమిర్చి 28, కాకరకాయలు 36, బీరకాయలు 42, ఆనపకాయ 18, కాలీఫ్లవర్ 26, క్యాబేజి 28, క్యారెట్ 70 దొండకాయలు 30, బంగాళ దుంపలు 37, అరటికాయ (పె)6, మునక్కాడలు (కిలో) 90, అల్లం (పాతది)58, బరబాటి 28, ముల్లంగి 26, నిమ్మకాయలు (కిలో) 65, గోరుచిక్కుడు 32 దోస కాయలు 24, వెల్లుల్లి (పెద్దవి) 290, కొబ్బరికాయ (పెద్దది) 25, బీన్స్ (పెన్సిల్) 52, పొటల్స్ 48, కీరదోస32, కాప్సికమ్ 48, పొట్లకాయ (పెద్దది) 28, చేమదుంపలు 42, చిలగడదుంపలు 32, కంద 58, దేముడు చిక్కుడు 60, కొండ ఉసిరి 50, కరివేపాకు (కిలో) 60, కొత్తిమీర (పెద్దకట్ట) 35, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 4, పాల కూర (కట్ట) 4, తోటకూర (కట్ట) 4, మామిడికాయలు 100, బూడిద గుమ్మడికాయ 30, కర్రపెండలం 28, మామిడి అల్లం 64, బొప్పాయి 40, జామ కాయలు (కిలో) 45.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	610
విజయనగరం	614
శ్రీకాకుళం	614

చికెన్ ధరలు

బ్యాగ్	
రైతు ధర	90
ఫారం ధర	110
విత్ స్కిన్	190
స్కిన్‌లెస్	200

పాఠశాలల అభివృద్ధికి కృషి : పల్లా

ప్రభుత్వ పాఠశాలల్లో సందడిగా విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాలు


అగనంపూడిలో ఉపాధ్యాయులు, బాలికలతో పల్లా శ్రీనివాసరావు


కణితి హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు


నడుపూరులో ఎల్‌అండ్‌టీ డీజీఎం ఏవీ రాజేశ్‌కు సత్కారం చిత్రంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మాధురి, తదితరులు

అగనంపూడి/పెదగంట్యాడ/కూర్మన్నపాలెం/అక్కిరెడ్డిపాలెం/గాజువాక, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. రాష్ట్ర విద్యాశాఖ ఆదేశం మేరకు శనివారం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ఆనందకర వాతావరణంలో అనినినచోట్ల జరిగాయి. జీవీఎంసీ 85వ వార్డు అగనంపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో పల్లా ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను మార్చాలన్న సంకల్పంతో ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు సమన్వయం చేసుకుని పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పిల్లల బంగారు భవిష్యత్తే ప్రభుత్వ ధ్యేయమన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు రూపొందించిన వివిధ రకాల పతకాలు, స్టాల్స్‌ను తిలకించారు. విద్యార్థుల తల్లులు రంగవల్లికలను తీర్చిదిద్దారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. శత శాతం హాజరైన ఐదుగురు విద్యార్థులకు ఎమ్మెల్యే బహుమతులు అందజేశారు. తహసీల్దార్ శ్రీవల్లి, ఎంఈవో సునీత, కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి, పాఠశాల కమిటీ చైర్మన్ అట్టా శ్రీనివాసరావు, హెచ్ఎం కృష్ణ పాల్గొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయసమావేశాలు విద్యార్థుల ప్రగతికి దోహదపడతాయని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మాధురి అన్నారు.నడుపూరు హైస్కూల్‌లో ఆమె మాట్లాడారు. 75వ వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మీబాయి మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అవసరమన్నారు. ఈ సందర్భంగా ఎల్అండ్‌టి డీజీఎం ఏవీ రాజేష్‌ను సత్కరించారు. ప్రధానోపాధ్యాయులు రాచకొండ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ చైర్‌పర్సన్ పుష్పాంజలి, సభ్యులు పాల్గొన్నారు. విద్యార్థుల ఉన్నతికి తల్లిదండ్రులు కీలకపాత్ర పోషించాలని 67వ వార్డు కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు అన్నారు. గాజువాక హైస్కూల్‌లో ఆయన మాట్లాడారు. పిల్లల చదువు విషయంలో ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులను తల్లిదండ్రులు అడిగి తెలుసుకోవాలన్నారు. పాఠశాల హెచ్ఎం విజయప్రశాంతి మాట్లాడారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించారు.

ఘనంగా సుబ్రహ్మణ్య షష్ఠి వేడుకలు

కూర్మన్నపాలెం/గాజువాక/అగనంపూడి/పెదగంట్యాడ/అక్కిరెడ్డిపాలెం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): సుబ్రహ్మణ్య షష్ఠి సందర్భంగా శనివారం పారిశ్రామిక ప్రాంతంలోని వివిధ ఆలయాల్లో వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరునికి పంచామృతాభిషేకాలు, అర్చనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం స్వామివారిని దివ్యంగా అలంకరించి భక్తులకు దర్శనావకాశం కల్పించారు. మధ్యాహ్నం అన్నసమారాధనలు ఏర్పాటు చేశారు. లలిత, విష్ణు సహస్ర నామ పారాయణం పఠించారు. శ్రీవల్లీ దేవసేన శ్రీసుబ్రహ్మణ్య స్వాముల కల్యాణ మహోత్సవం ఘనంగా జరిపించారు. అధికార, అనధికారులు, పెద్దసంఖ్యలో మహిళలు ఆయా ప్రాంతాల్లో ఆలయాలు సందర్శించి పూజలు చేశారు.జీవీఎంసీ 65వ వార్డు సంజీవకాలనీలోమాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, రాధ దంపతులు, ఆలయ ధర్మకర్త, జీవీఎంసీ మాజీ మేయర్ పులుసు జనార్ధనరావు, దేవి దంపతులు స్వామివారి కల్యాణం నిర్వహించారు. వడ్లపూడి, సిద్ధార్థ నగర్, కణితి, దుగ్గపువానిపాలెంలో గురుస్వామి డి.వి. అప్పారావు, బొండా జగన్‌ల ఆధ్వర్యంలో పాలకావడితో స్వామి వారిని ఊరేగించారు. స్వాములు ర్యాలీగా వడ్లపూడి కుంచుమాంబ ఆలయానికి దుగ్గపువానిపాలెంలో దానప్ప తల్లి ఆలయానికి వెళ్లి అమ్మవార్లను దర్శించుకొని అక్కడ నుంచి సుబ్రహ్మణ్య స్వామి ఆలయానికి చేరుకొని పాలాభిషేకాలు నిర్వహించారు.


పెదగంట్యాడ సంజీవకాలనీలో శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి పూజ


గాజువాకలో షష్ఠి పూజల్లో పాల్గొన్న భక్తులు


నాతయ్యపాలెంలో షష్ఠి వేడుకల్లో పాల్గొన్న భక్తులు


వడ్లపూడిలో పాల కావడితో భక్తుల ఊరేగింపు

ప్లాస్టిక్ రహిత నగరంగా విశాఖ

ప్రముఖ సంగీత దర్శకుడు, స్వచ్ఛ విశాఖ అంబాసిడర్ ఆర్పీ పట్నాయక్


ప్రతిజ్ఞ చేస్తున్న నగర వాసులు


మాట్లాడుతున్న ఆర్పీ పట్నాయక్

రామ్‌నగర్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) విశాఖను ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దాలని, 2025, జనవరి 1 నుంచి నగరంలో సింగిల్ యూజర్ ప్లాస్టిక్ వస్తువుల నిషేధానికి సహకరిస్తూ, ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగిస్తామంటూ స్వచ్ఛందంగా ప్రజలు ముందుకు రావాలని ప్రముఖ సినీ సంగీత దర్శకుడు, స్వచ్ఛ విశాఖ అంబాసిడర్ ఆర్పీ పట్నాయక్ ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం ఆయన జీవీఎంసీ ఆధ్వర్యంలో ఆర్కే బీచ్ వేదికగా మత్స్యదర్శిని సమీపంలో జీవీఎంసీ అదనపు కమిషనర్లు డీవీ రమణమూర్తి, ఆర్ సోమన్నారాయణ, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేశ్‌కుమార్‌లతో కలిసి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల నిషేధంపై అవగాహన కల్పించారు. ప్రతిజ్ఞ చేయించారు. ఆర్పీ పట్నాయక్ మాట్లాడుతూ విశాఖ ప్రకృతి ప్రసాదించిన పర్యావరణహిత పరిశుభ్రతతో కూడిన పచ్చని నగరమని, దీన్ని ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దుకునే బాధ్యత విశాఖ ప్రజలపై ఉందన్నారు. ఆర్కే బీచ్ సముద్ర తీర ప్రాంతంలో జీవీఎంసీ అధికారులు, ఉద్యోగులు, ప్రజలతో కలిసి వ్యర్థాలను ఏరి శుభ్రపరిచారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

గాజువాకను ఆదర్శంగా తీర్చిదిద్దుతా : పల్లా


శిలాఫలకాన్ని ఆవిష్కరించిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

కూర్మన్నపాలెం/గాజువాక, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): గాజువాక నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయటమే లక్ష్యంగా ఓ ప్రణాళిక ప్రకారం ముందుకు సాగుతున్నామన్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన ,శనివారం శంకుస్థాపన చేశారు. 86వ వార్డులోని పలు కాలనీల్లో వార్డు టీడీపీ ఇన్‌చార్జి నల్లూరు సూర్యనారాయణ, కూటమి నాయకులు,జీవీఎంసీ అధికారులతో కలిసి రూ.1.19 కోట్లతో అభివృద్ధి పనులకు పల్లా శంకుస్థాపన చేశారు. వైసీపీ పాలనలో కనీసం గుంతలు కూడా పూడ్చకపోవటంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నారు. ప్రతి ఆంధ్రుడు గర్వపడే విధంగా అమరావతి, పోలవరం పూర్తి చేయగల సత్తా ఒక్క చంద్రబాబు నాయుడుకే ఉందన్నారు. మాతృశ్రీ నగర్ కాలనీలో ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాననీ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కూటమి నాయకులు వేగుంట శ్రీనివాస్, కాదా శ్రీను, గంధం వెంకట్రావు, కనకరాజు,నాగార్జున, లోవరాజు, గోగినేని మల్లికార్జున్, కండిపల్లి అర్జున్, వెంకటేష్, భీమ ప్రసాద్, వెంకట అప్పారావు, రమణ పాల్గొన్నారు.

వైకల్యంతో ఉన్న చిన్నారులకు చేయూత

ఉక్కుటౌన్‌షిప్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): వైకల్యంతో బాధపడుతున్న చిన్నారులను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని స్టీల్‌ప్లాంట్ సీఐఎస్ఎఫ్ సీనియర్ కమాండెంట్ అత్తార్ మొహమ్మద్ హనీఫ్ పిలుపునిచ్చారు. స్టీల్‌ప్లాంట్ సీఐఎస్ఎఫ్ యూనిట్ సంరక్షణ వేల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాట్లాడలేని, వినికిడి లోపంతో బాధపడుతున్న చిన్నారికి కావాల్సిన వైద్య పరికరాన్ని శనివారం అందజేశారు. బాలల దినోత్సవం రోజున అచ్యుతాపురంలోని ఓ పాఠశాలను సందర్శించినప్పుడు ఈ చిన్నారులను చూసి చలించి సహాయం చేయాలని నిర్ణయించి వైద్యులను సంప్రదించామన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆపరేషన్ వంటివి మంచిది కాదని చెప్పటంతో వినటానికి, మాట్లాడటానికి కావాల్సిన యంత్రాలు వినియోగిస్తే మంచిదని సలహా ఇచ్చారన్నారు. అధ్యక్షురాలు తబస్సుం హనీఫ్ అత్తార్, డిప్యూటీ కమాండెంట్‌లు నవీన్, పటేల్, అసిస్టెంట్ కమాండెంట్ లక్ష్మి పాల్గొన్నారు.

క్రీడలతో యువతకు ఉజ్వల భవిష్యత్తు : సీఐ

శ్రీనగర్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : క్రీడల పై ఆసక్తి చూపితే ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని గాజువాక సీఐ పార్థసారథి అన్నారు. స్థానిక శ్రీనగర్ టీఎస్సార్ టీటీకే కళాశాల, యాపిల్ ఐ స్కూల్‌లో శనివారం స్పోర్ట్సు మీట్‌కు జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతి రోజు క్రమం తప్పకుండా ఆడినట్లయితే ఉల్లాసం, ఉత్సాహంగా ఉంటారన్నారు. విద్యార్థి దశ నుండే తల్లిదండ్రులు, పెద్దలు, దేశం పట్ల గౌరవం, ప్రేమ ఉండాలన్నారు. స్కూల్ చైర్మన్ తలశిల బలరామ కృష్ణ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా సూర్య నమస్కారాలు, యోగా, క్రీడలపై మక్కువ పెంచుకోవాలన్నారు. కరస్పాండెంట్ ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొనాలన్నారు.


విద్యార్థులతో కలిసి థింసా నృత్యం చేస్తున్న విప్ గణబాబు


తల్లిదండ్రులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎమ్మెల్యే పంచకర్ల

విద్యతోనే వికసిత్ ఆంధ్రప్రదేశ్ సాధ్యం

- రాష్ట్ర ప్రభుత్వ విప్ గణబాబు
- పాఠశాలల్లో ఘనంగా పెద్ద పండుగ

మల్కాపురం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : విద్యాభివృద్ధితోనే వికసిత్ ఆంధ్రప్రదేశ్ సాధ్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు అన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను ఒక వేదికపైకి తీసుకువచ్చి విద్యా రంగానికి మంచి పునాది వేయాలన్న ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం బడివైపు ఒక అడుగు పేరుతో పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందన్నారు. మల్కాపురం జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.హెచ్ఎం అరుణకుమారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ములగాడ తహసీల్దార్ భుజంగరావు, హార్బర్ సర్కిల్ ఏసీపీ కాళీదాసు, మల్కాపురం పోలీసు స్టేషన్ సీఐ ఎస్. విద్యాసాగర్, 61వ వార్డు టీడీపీ అధ్యక్షుడు మజ్జి సోమేశ్, జనసేన వార్డు అధ్యక్షుడు ముజ్జాడ చంద్రమౌళి, కోరమాండల్ ఎరువుల కర్మాగారం ఉన్నతాధికారి రెడ్డిపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రేపటి పౌరుల భవితను కాపాడుకుందాం

పెందుర్తి : విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు అన్నారు. పెందుర్తి ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పాఠశాలల అభివృద్ధిని గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, తమ పాలనలో విద్యార్థులకు పూర్తిస్థాయిలో సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు.పాఠశాలకు సంబంధించిన ఏవైనా సమస్యలుంటే నేరుగా తనకు కాల్ చేయాలన్నారు. కేజీ నుంచి పీజీ వరకు విద్యా వ్యవస్థలో సమూల మార్పుల కోసం టెక్నాలజీని జోడించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని తెలిపారు. ప్రతి విద్యార్థికి తల్లి మొదటి గురువు అని, వారి ప్రవర్తనను గమనించాలని సూచించారు. పాఠశాలలో ఫర్నీచర్ కొరత, కంప్యూటర్ ల్యాబ్ సౌకర్యం లేవని ఉపాధ్యాయులు ఆయన దృష్టికి తీసుకురాగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని చెప్పారు.


మాట్లాడుతున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్

ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, తహసీల్దార్ ఆనంద్‌కుమార్,సీఐ సతీశ్‌కుమార్, ఎంఈవో మూర్తి, ఎంపీడీవో కొల్లి వెంకట్రావ్, హెచ్ఎం చిన్మయి, పాల్గొన్నారు. కాగా పాత పెందుర్తిలో హెచ్ఎం కిరణ్మయి ఆధ్వర్యంలోనూ జరిగిన సమావేశానికి జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు హాజరయ్యారు.

గోపాలపట్నం : నరవ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా పీటీఎంకు కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న వసతుల్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కంచరపాలెం : విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని 56వ వార్డు కార్పొరేటర్ రాజశేఖర్ అన్నారు. ఆర్‌పీపేట ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

వేపగుంట : వేపగుంట ప్రాథమికోన్నత పాఠశాలలోనూ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శ్రీనివాసరావు, హెచ్ఎం మహేశ్వరరావు, స్కూల్ కమిటీ చైర్మన్ నాగమణి, సత్యానంద్ పాల్గొన్నారు.

ఎన్ఏడీ జంక్షన్ : లక్ష్మీనగర్ ఎఫ్ బ్లాక్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన పెద్ద పండుగ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది.కార్యక్రమంలో కార్పొరేటర్ బొమ్మిడి రమణ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

భక్తులతో ఆలయాలు కిటకిట

ఎన్ఏడీ జంక్షన్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : జీవీ ఎంసీ 52వ వార్డు ఎన్ఏడీ శాంతినగర్‌లో కొలువైన వల్లీ దేవసేన సహిత సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో స్వామి వారి షష్ఠి, కల్యాణం శనివారం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో శారదాపీఠం ఉత్తర పీఠాధిపతి స్వాత్మానందేంద్ర సరస్వతి, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు, తదితరులు పాల్గొన్నారు.

వేపగుంట : నాయుడుతోట సాయిమాధవ నగర్‌లో షిర్డీసాయి ఆలయ ఆవరణలో ఉన్న సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలోనూ షష్ఠి వేడుకలు, కల్యాణం వైభవంగా నిర్వహించారు. అలాగే రవినగర్ శేషాద్రి కొండపై కొలువైన సుబ్రహ్మణ్యస్వామివారికి కూడా పూజలు జరిపారు.

గోపాలపట్నం : ప్రశాంతినగర్‌లో కొలువైన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో సుబ్రహ్మణ్య షష్ఠి వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త గణబాబు, తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తి/పెందుర్తి రూరల్ : జీవీఎంసీ 95వ వార్డు చీమలాపల్లి సీతారామాలయ ఆలయంలో ఉన్న సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి షష్ఠి శనివారం ఘనంగా నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు అనంతరం కల్యాణం జరిపారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మధ్యాహ్నం అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముమ్మన దేముడు, నాయకులు ఎర్రయ్య, సంతోశ్, దువ్వి అప్పారావు, మింది నాగరాజు, శంకరరావు, నొడగల అప్పారావు పాల్గొన్నారు. అలాగే పెందుర్తి వెంకటాద్రి శిఖరం దిగువన ఉన్న సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త శరగడం [illegible] సుబ్రహ్మణ్య షష్ఠి ఘనంగా నిర్వహించారు. సాయంత్రం శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి కల్యాణం నేత్రపర్వంగా జరిపించారు.

పారిశ్రామిక ప్రాంతాన్ని కమ్మేసిన పొగమంచు


శ్రీహరిపురం మెయిన్ రోడ్డులో కమ్మేసిన పొగమంచు

మల్కాపురం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : పారిశ్రామిక ప్రాంతాన్ని శనివారం ఉదయం పొగమంచు కమ్మేసింది. తెల్లవారుజామున 5 నుంచి 7 వరకు ఈ ప్రాంతం అంతా పొగమంచుతో నిండిపోయింది. అడుగుల దూరంలో ఉన్న వాహనాలు కూడా కనిపించలేనంతగా పొగమంచు ఉంది. దీంతో రాకపోకలు సాగించేవారు ఇబ్బందులు పడ్డారు. ఈ ప్రాంతంలో ఏటా డిసెంబరులో పొగమంచు కురుస్తుంటుంది. అయితే కొందరు ఇది పొగమంచు కాదని, గాజువాక ప్రాంతంలో ఉన్న పరిశ్రమల నుంచి వచ్చిన కాలుష్యమని చెబుతున్నారు.

ముగిసిన గౌరీ పరమేశ్వర్ల ఉత్సవాలు

మల్కాపురం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : ప్రకాశనగర్, రామకృష్ణాపురం, జనతా కాలనీల్లో 41 రోజులుగా జరుగుతున్న గౌరీ పరమేశ్వర్ల ఉత్సవాలు శనివారంతో ముగిసాయి. చివరి రోజు అమ్మవారికి ప్రత్యేక పూజల అనంతరం నిర్వాహకుల అన్నసమారాధన ఏర్పాటు చేశారు. సాయంత్రం గౌరీ పరమేశ్వర్ల విగ్రహాలను ఊరేగించి, నిమజ్జనం చేశారు. హార్బర్ ఏసీపీ కాళీదాస్, మల్కాపురం సీఐ విద్యాసాగర్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

షిప్ యార్డు కొత్త డైరెక్టర్‌కు అభినందనలు

మల్కాపురం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : హిందుస్థాన్ షిప్‌యార్డు లిమిటెడ్ కార్పొరేట్ అండ్ ప్లానింగ్ పర్సనల్ నూతన డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన కమాడోర్ రాకేశ్ ప్రసాద్‌ను షిప్‌యార్డు గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి మూర్తి బృందం శనివారం కలిసి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు షిప్‌యార్డులో నెలకొన్న సమస్యలను ఆయనకు వివరించి, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

'డ్రగ్స్ వద్దు బ్రో' పోస్టర్ ఆవిష్కరణ

పెందుర్తి, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : పెందుర్తి సీఐ సతీశ్ కుమార్ ఆధ్వర్యంలో పెందుర్తి ఉన్నత పాఠశాలలో శనివారం డ్రగ్స్ వద్దు బ్రో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు ముఖ్య అతిథిగా హాజరై డ్రగ్స్ వద్దు బ్రో పోస్టర్‌ను ఆవిష్కరించారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు

సబ్‌మెరైన్ల కేంద్రంగా విశాఖ

ఇప్పటికే ఐఎన్ఎస్ అరిహంత్, ఐఎస్ఎస్ అరిఘాత్ వంటి రెండో రకం సబ్‌మెరైన్ల తయారీ

» త్వరలో న్యూక్లియర్ పవర్ సబ్‌మెరైన్లు తయారీ

» నేడు సబ్‌మెరైన్ దినం


ఐఎన్ఎస్ కల్వరి సబ్‌మెరైన్

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

విశాఖపట్నం దేశ రక్షణలో కీలక పాత్ర పోషిస్తోంది. సముద్రం వైపు నుంచి శత్రుమూకల దాడులను ఎదుర్కొనడంలో సబ్‌మెరైన్ల(జలాంతర్గాములు)ది ప్రత్యేక స్థానం. ఇవి పైకి కనిపించకుండా సముద్రం లోపల ప్రయాణిస్తూ శత్రువులపై దాడి చేస్తాయి. వీటి నిర్వహణ చాలా కష్టం.

భారత నౌకాదళం 1967 డిసెంబరు 8న మొదటి సబ్‌మెరైన్ 'ఐఎన్ఎస్ కల్వరిని' తన అమ్ములపొదిలో చేర్చుకుంది. అందుకని ఏటా డిసెంబరు 8న 'సబ్‌మెరైన్ దినం'గా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. సబ్‌మెరైన్ల నిర్మాణంలో సాధించిన ప్రగతిని గుర్తుచేసుకోవడం కూడా ఇందులో ఓ భాగం. రష్యా సహకారంతో న్యూక్లియర్ సబ్‌మెరైన్ల తయారీకి శ్రీకారం చుట్టిన భారతదేశం ఇప్పుడు సొంతంగానే నిర్మించుకోగలుగుతోంది. అవి కూడా ఇక్కడ షిప్ బిల్డింగ్ సెంటర్‌లో నిర్మితం కావడం మరో విశేషం. దేశ సరిహద్దుల పహారాలో ఇవి చాలా వ్యూహాత్మకంగా వ్యవహరిస్తాయి.

తూర్పు నౌకాదళంలో సబ్‌మెరైన్ల నిర్వహణకు ప్రత్యేకంగా ఓ విభాగం ఉంది. దానిని 'ఐఎన్ఎస్ వీరబాహు'గా వ్యవహరిస్తున్నారు. తొలుత ఇది సముద్రంలో విధులు నిర్వహించే సబ్‌మెరైన్లకు అవసరమైన శిక్షణ, నిర్వహణ, ఆపరేషన్, లాజిస్టిక్స్ వంటి కార్యకలాపాలకు ప్రధాన కేంద్రంగా ఉండేది. క్రమంగా సబ్‌మెరైన్ల సంఖ్య పెరగడంతో శిక్షణ బాధ్యతలను ఐఎన్ఎస్ శాతవాహనకు అప్పగించి, ఇతర వ్యవహారాలను మాత్రమే వీరబాహు చూస్తోంది. ఈ విభాగం తొలుత కెప్టెన్ స్థాయి ఆధ్వర్యంలో నడిచేది. సబ్‌మెరైన్ల సంఖ్యతో పాటు ప్రాధాన్యం కూడా పెరగడంతో కమొడోర్ స్థాయి అధికారి నిర్వహణలోకి మార్చారు. సబ్‌మెరైన్లు మూడు రకాలు. మొదటివి సంప్రదాయ సబ్‌మెరైన్లు. ఇవి డీజిల్, ఫ్యూయల్ సెల్స్‌తో నడుస్తాయి. తొలి తరంలో ఉపయోగించిన కల్వరి క్లాస్ సబ్‌మెరైన్లన్నీ ఆ కోవకు చెందినవే.


అరిహంత్ సబ్‌మెరైన్

సబ్‌మెరైన్ లాంచ్డ్ బాలిస్టిక్ మిస్సైల్ రెండో రకం. వీటిని ఎస్ఎస్‌బీఎన్ అంటారు. బాలిస్టిక్ మిస్సైళ్లు కే-5, కే-15లను వీటి నుంచి ప్రయోగిస్తారు. వీటిని విశాఖపట్నం కేంద్రంగా షిప్ బిల్డింగ్ సెంటర్‌లో తయారుచేస్తున్నారు. ఐఎన్ఎస్ అరిహంత్, ఐఎస్ఎస్ అరిఘాత్ ఈ విభాగంలోకి వస్తాయి. షిప్ సబ్‌మెరైన్ న్యూక్లియర్ పవర్ (ఎస్ఎస్ఎన్) సబ్‌మెరైన్లు మూడో రకం. వీటి తయారీకి కేంద్రం ఇటీవలె గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ ప్రాజెక్టుకు సుమారుగా రూ.40వేల కోట్లు కేటాయించారు. వీటిని కూడా విశాఖపట్నంలోనే తయారు చేయనున్నారు. విశాఖపట్నంలో వేలా, సింధుఘోష్ తరగతులకు చెందిన సబ్‌మెరైన్ స్క్వాడ్రన్లు ఉన్నాయి. వేలా తరగతిలో ఐదు, సింధుఘోష్‌లో ఎనిమిది వరకు సబ్‌మెరైన్లు ఉన్నాయి. ఇక అరిహంత్ తరగతిలో రెండు (అరిహంత్, అరిఘాత్) అందుబాటులో ఉన్నాయి. మరొకటి నిర్మాణంలో ఉంది.


సబ్‌మెరైన్ల నిర్వహణ కేంద్రం ఐఎన్ఎస్ వీరబాహు

ఏయూ పూర్వ విద్యార్థుల సమ్మేళనం చిత్రాలు


కట్టమంచి రామలింగారెడ్డికి నివాళులర్పిస్తున్న ఎల్ అండ్ టీ సీఎండీ సుబ్రహ్మణ్యన్, మంత్రి నారా లోకేశ్, గ్రంథి మల్లికార్జునరావు, ఎంపీ శ్రీభరత్ తదితరులు

ఆర్కే బీచ్‌రోడ్డులోని కన్వెన్షన్ హాలులో శనివారం నిర్వహించిన ఆంధ్ర విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో రాష్ట్ర ఐటీ మానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రి నారా లోకేష్, పద్మశ్రీ డాక్టర్ ఆదినారాయణరావు, జీఎంఆర్ గ్రూపు అధినేత గ్రంథి మల్లికార్జునరావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎంపీ ఎం.శ్రీభరత్, ఏయూ వీసీ శశిభూషణరావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పలువురు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.


సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి లోకేశ్


మంత్రి లోకేశ్‌కు చిత్రపటాన్ని అందజేస్తున్న గ్రంథి మల్లికార్జునరావు


విద్యార్థులతో మంత్రి నారా లోకేశ్


ఆంధ్ర విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎల్ అండ్ టీ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్. చిత్రంలో చిత్రంలో మంత్రి నారా లోకేశ్, పద్మశ్రీ డాక్టర్ ఆదినారాయణ, జీఎంఆర్ అధినేత గ్రంథి మల్లికార్జునరావు, ఎంపీ ఎం.శ్రీభరత్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, వర్సిటీ వీసీ ప్రొఫెసర్ శశిభూషణరావు ఉన్నారు

ఈత పోటీల కోసం మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి

» రాష్ట్ర స్థాయి వింటర్ స్విమ్మింగ్ టోర్నీ ప్రారంభోత్సవంలో ప్రభుత్వ విప్ గణబాబు

విశాఖపట్నం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): క్రీడా కేంద్రంగా రూపాంతరం చెందుతున్న విశాఖలో జాతీయ స్థాయి ఈత పోటీల నిర్వహణకు తగ్గట్టుగా మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజవర్గ శాసనసభ్యుడు గణబాబు పేర్కొన్నారు. బీచ్‌రోడ్డులోని జీవీఎంసీ ఆక్వా స్పోర్ట్సు కాంప్లెక్సులో జరుగుతున్న చిన్న జీయర్ స్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తులకు ఆయన అనుగ్రహ భాషణం చేశారు. మానవళి మనుగడకు మార్గదర్శకం శ్రీమత్ భగవద్గీతను సాక్షాత్తూ శ్రీకృష్ణ భగవానుడు అందించారన్నారు. భగవద్గీత వైశిష్ట్యం, ప్రాధాన్యతలను వివరించారు. విశాఖపట్నం ప్రాంతానికి ఆధ్యాత్మికంగా ఎంతో విశిష్ట ఉందని, సాక్షాత్తూ ద్వయ రూపంలో శ్రీ వరాహలక్ష్మీ నృసింహ స్వామి సింహాచల క్షేత్రంలో వెలసి భక్తులను అనుగ్రహిస్తున్నారన్నారు. శ్రీ భాష్యం అప్పలాచార్యులు, వాతలూరి గోపాల కృష్ణమాచార్యులు వంటి మహనీయులు ఆధ్మాత్మిక మార్గాన్ని అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్న జీయర్ స్వామి గోపూజ చేయించారు.



సమావేశంలో మాట్లాడుతున్న పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు, అధికారులు

ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి రాష్ట్ర అధ్యక్షుడు ఎంఎస్ఎస్ఆర్ వర్మ, వారిజ కమిటీ సభ్యులు ఎంఎస్ రాజు, సాతులూరి రామానుజం, కాశి రాజు, టి.నారాయణ రెడ్డి, నేత్ర విద్యాలయ నిర్వాహకులు పీఎస్ఎన్ రాజు, వేద పాఠశాల అధ్యాపకులు ఎం.శ్రీకాంత్, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దేశం గర్వపడేలా ఆదివాసీ యువత ఎదగాలి

» విశాఖ స్టీల్ డైరెక్టర్ అరుణ్‌కాంతి బాగ్చీ

ఎండాడ, డిసెంబరు (ఆంధ్రజ్యోతి) : ఆదివాసీ యువత దేశం గర్వపడేలా ఎదగాలని రాష్ట్రీయ ఇస్పాత్ నిగామ్ లిమిటెడ్ (ఆర్ఐఎన్ఎల్) డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ఆపరేషన్స్) అరుణ్ కాంతి బాగ్చి పిలుపునిచ్చారు. శనివారం ఆయన నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ (మై భారత్) ఆధ్వర్యంలో 16వ జాతీయ గిరిజన యువ సమ్మేళనాన్ని గీతం ఆనుపత్రిలోని ఆడిటోరియంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేసినప్పుడే దేశం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందన్నారు. సీఆర్‌పీఎఫ్ 198వ బెటాలియన్ కమాండెంట్ పాముల కిశోర్ మాట్లాడుతూ దేశ రక్షణలో ఆదివాసీ యువత భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. విభిన్న రంగాల్లో ఎన్నో అవకాశాలున్నాయని, వాటిని అందిపుచ్చుకోవాలని సూచించారు. అనంతరం ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాలకు చెందిన ఆదివాసీ యువత ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర ఏపీ సంచాలకుడు అన్సుమన్ ప్రసాద్ దాస్, ఎన్‌వైకే ఉమ్మడి విశాఖ జిల్లాకు చెందిన గొర్లె ఉమామహేశ్వరరావు, జిల్లా వినియోగదారుల న్యాయస్థానం సభ్యురాలు రహమున్నీషా బేగం, ఎస్‌యూజేఐ స్కూల్ ఆఫ్ జర్నలిజం వైస్ ఛైర్మన్ ఎస్. నాగేశ్వరరావు, కాండ్రేగుల వెంకటరమణ, ఆర్. లీలాప్రసాద్, అల్లం రామ్‌ప్రసాద్, జేమ్స్ వెంకట్ ఉజ్వల్ పాల్గొన్నారు.



గిరిజన యువ సమ్మేళనాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న అతిథులు

సైబర్ నేరగాళ్లకు ఫేక్ అకౌంట్లు ఇస్తున్న ముఠా అరెస్టు

ఎండాడ, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : సోషల్ మీడియా ద్వారా వ్యక్తిగత అవసరాల కోసం లోన్‌కు దరఖాస్తు చేసుకుంటున్న వారిని మోసం చేసి, డబ్బులు వసూలు చేస్తున్న ముఠాను సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. నగరానికి చెందిన శరగడం మోహనరావు తన వ్యక్తిగత అవసరాల నిమిత్తం లోన్ కోసం ఆన్‌లైన్లో పరిశీలించగా ఇండియన్ బుల్స్ అన్న అప్లికేషన్ కనిపించింది. అందులో తన వివరాలను, మొబైల్ నెంబర్ ఎంటర్ చేశాడు. వెంటనే ఇండియన్ బుల్స్ ప్రతినిధులు ఆయన్ను సంప్రతించి లోన్ ఇస్తాం కానీ డాక్యుమెంటేషన్ చార్జీలు, ఎన్‌వోసీ, జీఎస్టీ వంటి చార్జీలు ఉంటాయని చెప్పి, బాధితుడి నుంచి పలు దపాలుగా రూ 3,42,000 తీసుకున్నారు. బాధితుడు ఇచ్చిన మొత్తాన్ని వారు దుబాయ్‌కి చెందిన (భారత్‌లో నిషేధిత స్పింటర్) ఆన్‌లైన్ బెట్టింగ్ గేమ్ అప్లికేషన్ లోకి ట్రాన్స్‌ఫర్ చేయించారు. ఈ అమౌంట్‌ని వారు వినియోగించుకోవాలంటే బెట్టింగ్ యాప్ ఫ్రాంఛైజీ తీసుకోవల్సి ఉంది. విజయవాడకు చెందిన పొట్టి శివపాండురంగారావు బెట్టింగ్ యాప్ ఫ్రాంఛైజీ తీసుకుని మోసం చేసిన వారి నుంచి వచ్చే అమౌంట్‌ను ఫ్రాంఛైజీ అకౌంట్‌లోకి బదలాయించి విత్‌డ్రా రిక్వెస్ట్ పెట్టుకుని వారికి కావల్సిన అకౌంట్‌లోకి ట్రాన్స్‌ఫర్ చేసుకున్నాడు. ఈవిధంగా వారు పలువురి నుంచి సేకరించిన ఆరు మ్యూట్ అకౌంట్‌లను పరిశీలించగా సుమారు 20 కోట్ల లావాదేవీలు జరిగినట్టు పోలీసులు గుర్తించారు. అందులో కమిషన్ రూపంలో ముద్దాయిలకు రూ. 80 లక్షల ఏడాదిలో వచ్చింది. ఈమేరకు పోలీసులు విజయవాడకు చెందిన పొట్టి శివ పాండురంగారావుతో పాటు అతనికి సహాయకులుగా పని చేసిన కొయ్యూరు మండలానికి చెందిన ఈరే గోవిందకుమార్, బాపట్ల జిల్లా రేపల్లె మండలానికి చెందిన పట్టంశెట్టి వెంకట సాయి మణికంఠను రుషికొండ ప్రాంతంలోని ఓ హోటల్‌లో శనివారం అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి బెట్టింగ్ కార్యకలపాలకు వినియోగిస్తున్న తొమ్మిది సెల్ ఫోన్లు, రెండు ల్యాప్‌టాప్‌లతో పాటు రూ. లక్ష నగదు స్వాధీనం చేసుకున్నారు.

ఆధ్యాత్మిక వైభవానికే విశాఖలో వేదాధ్యయన కేంద్రం


చిన్న జీయర్ స్వామి గీతామృత ప్రవచనాలకు హాజరైన భక్తజనం


ప్రవచనమిస్తున్న త్రిదండి చిన్న జీయర్ స్వామి

త్రిదండి చిన్నజీయర్ స్వామి

సీతమ్మధార, డిసెంబరు7: (ఆంధ్రజ్యోతి): భగవద్గీత, విష్ణు సహస్రనామ స్తోత్రం తెలిస్తే వేదసారం అవగతమైనట్టేనని ఆధ్యాత్మిక ఆచార్యులు త్రిదండి చిన్న జీయర్ స్వామి పేర్కొన్నారు. సీతమ్మధారలోని రైతుబజార్ సమీపంలో వర్మకాంప్లెక్సులో వారిజ, వికాసతరంగిణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గీతామృత ప్రవచనాలు, గీతా జయంతి కార్యక్రమాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తులకు అనుగ్రహ భాషణం అందించారు. మానవాళి మనుగడకు మార్గదర్శనం చేసేందుకు శ్రీమద్భగవద్గీతను సాక్షాత్తూ శ్రీకృష్ణ భగవానుడు అందించారన్నారు. భగవద్గీత వైశిష్ట్యాన్ని వివరించారు. విశాఖపట్నం ప్రాంతానికి ఆధ్యాత్మికంగా ఎంతో విశిష్ట ఉందని చిన్న జీయర్ స్వామి పేర్కొన్నారు. శ్రీ వరాహలక్ష్మీ నృసింహ స్వామి సింహాచలం క్షేత్రంలో వెలసి భక్తులను అనుగ్రహిస్తున్నారని గుర్తుచేశారు. ఆధ్యాత్మిక వైభవాన్ని సమాజానికి అందించడానికి విశాఖ సాగర తీరంలో వేద అధ్యయన, పరిశోధనా కేంద్రం ఆశ్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గోపూజ చేయించారు. ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి రాష్ట్ర అధ్యక్షుడు ఎంఎస్ఎస్ఆర్ వర్మ, వారిజ కమిటీ సభ్యులు ఎంఎస్ రాజు, సాతులూరి రామానుజం, కాశి రాజు, టి.నారాయణ రెడ్డి, నేత్ర విద్యాలయ నిర్వాహకులు పీఎస్ఎన్ రాజు, వేద పాఠశాల అధ్యాపకులు ఎం.శ్రీకాంత్, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.